ninadam.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం

గురువారం
18.9.2025
సంపుటి : 21
సంచిక : 364
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

### 140 కోట్ల మందికి ప్రయోజనం...కలిగేలా

# జీఎస్టీ

- జిఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతికి ఊరట
- ముఖ్యంగా వ్యవసాయ రంగంపై భారీ ఓదార్పు
- ఉప్పులు, పప్పులు,సబ్బులవంటి నిత్యావసరాల ధరలు తగ్గుదల
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి

**జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు ఈనెల 22 నుంచి అమల్లోకి వస్తాయి**



మిగతా 2వ పేజిలో..

**విశాఖపట్నం, (నినాదం):**దేశంలోని 140 కోట్ల మందికి వర్తించే విధంగా జీఎస్టీపై పెద్ద నిర్ణయం తీసుకున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు ఈనెల 22 నుంచి అమల్లోకి వస్తాయని చెప్పారు. విశాఖపట్నంలోని మధురవాడలో జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన సమావేశంలో నిర్మలా సీతారామన్ మాట్లాడారు. ప్రధానంగా వ్యవసాయరంగానికి ఎంతో మేలు చేకూర నుందని అన్నారు. రైతులకు మేలు చేసే విషయంలో నష్టమైనా ఫర్వాలేదని ప్రధాని మోడీ పట్టుబట్టారని అన్నారు. ఇప్పటికే అనేక రంగాల్లో జీఎస్టీ ప్రయోజనాలు చేకూరాయి. నాలుగు శ్లాబ్‌ల నుంచి రెండు శ్లాబ్‌లకు తగ్గించాం. 12 శాతంలో ఉండే వస్తువులు దాదాపు 99 శాతం 5 శాతం శ్లాబ్ పరిధిలోకి తీసుకొచ్చాం. 28 శాతం శ్లాబ్‌లో ఉండే సిమెంట్ సహా 90 శాతం వస్తువులు 18 శాతం శ్లాబ్ పరిధిలోకి తెచ్చాం. 2017కు ముందు 17 రకాల పన్నులు ఉండేవి.. వాటిపై 8 సెస్సులు కూడా ఉండేవి. ఉదాహరణకు 2017కు ముందు సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేది. అన్నింటినీ కలిపి దేశవ్యాప్తంగా ఒకే పన్ను.. నాలుగు శ్లాబ్‌ల రూపంలో తీసుకొచ్చిందే జీఎస్టీ అని అన్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ద్వారా రూ.7.19లక్షల కోట్ల ఆదాయం వచ్చింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.22.08 లక్షల కోట్ల ఆదాయం లభించింది. ప్రజలపై భారం తగ్గించేందుకే జీఎస్టీ తీసుకొచ్చాం. పాలు, పెరుగు సహా పలు నిత్యావసరాలను 5 శాతం శ్లాబ్ నుంచి సున్నా శాతానికి తీసుకొచ్చాం. మధ్యతరగతికి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నాం. కారు, ఫ్రిజ్, ఏసీని 28 శాతం నుంచి 18 శాతానికి తీసుకొచ్చాం. ఆత్మనిర్భర్ భారత్‌కు జీఎస్టీ నూతన సంస్కరణలు పెద్ద ఊతం. మహిళల ఆరోగ్యం కోసం శానిటరీ న్యాప్‌కిన్స్‌పై పన్నును సున్నా చేశాం. యూపీఏ ప్రభుత్వంలో 30 శాతం ఉన్న వస్తువులను ఇప్పుడు 5 శాతానికి తెచ్చాం. సరళతరమైన పన్ను విధానాన్ని తీసుకురాలేని వాళ్లు ఇప్పుడు విమర్శలు చేస్తారా? గతంలో 65 లక్షల మంది పన్ను చెల్లింపుదారులు ఉండేవాళ్ల. ఈ 8 ఏళ్లలో ఆ సంఖ్య 1.51 కోట్లకు చేరిందని నిర్మలా సీతారామన్ వివరించారు. ఇప్పటికే అనేక రంగాల్లో జిఎస్టి ప్రయోజనాలు చేకూరాయని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. జిఎస్టి స్లాబులను నాలుగు నుంచి రెండుకు తగ్గించామని అన్నారు.అన్నింటినీ కలిపి ఒకే పన్ను, నాలుగు స్లాబ్ లుగా తీసుకొచ్చిందే జిఎస్టి అని తెలియజేశారు. 2017 కు ముందు సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేదని, 2017 కు ముందు 65 లక్షల మంది పన్ను చెల్లించే వారని అన్నారు.

### మహిళల భద్రతలో విశాఖ

# అగ్రస్థానం



- పివి ఆర్థిక సంస్కరణలతో ముందడుగు
- ఐటి రంగంలో భారత్ బలంగా ఉంది
- వికసిత్ భారత్ లక్ష్యంతో మోడీ కృషి
- సింఎం చంద్రబాబు నాయుడు

మహిళల భద్రతలో విశాఖ అగ్రస్థానంలో ఉన్నట్లు ఇటీవల సర్వేలో తేలిందని ఏపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. వివిధ వ్యాపార ఆలోచనలతో యువత ముందుకొచ్చిందని అన్నారు. విశాఖలో అద్భుత వాతావరణం ఉందని, సముద్రం, అందమైన కొండలు ఉన్నాయని, అరకు కాఫీ కూడా చాలా ప్రసిద్ధి చెందిందని కొనియాడారు. 1991 లో పివి నరసింహారావు ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చారని, రెండో తరం సంస్కరణలను తాను తీసుకు వచ్చానని చెప్పారు. ఏపికి చెందిన ఆర్థిక మంత్రి దేశ పురోగతిలో తన వంతు పాత్ర పోషిస్తున్నారని అన్నారు.

**విశాఖపట్నం, (నినాదం):**

సరైన సమయంలో సరైన నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అని ప్రధాని మోడీ 75 వ జన్మదిన శుభాకాంక్షలు చంద్రబాబు తెలియజేశారు. ప్రధాని మోడీ దేశానికి అతి పెద్ద ఆస్తి అని ప్రశంసించారు. గత నాయకులు టెలికామ్ రంగంలో సంస్కరణలు చేపట్టలేదని, వాజ్ పేయి హయాంలో టెలికామ్ రంగంలో సంస్కరణలు మొదలయ్యాయని పేర్కొన్నారు. మౌలిక సౌకర్యాల రంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని, ఐటి రంగంలో భారత్ చాలా బలంగా ఉందని అన్నారు. గణితం, ఆంగ్లంలో ముందుండడం కలిసి వస్తోందని చంద్రబాబు స్పష్టం చేశారు.2047 నాటికి వికసిత్ భారత్ సాధించడానికి, పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కంకణం కట్టుకుని పనిచేస్తున్నారని చంద్రబాబు నాయుడు అన్నారు. స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. ఆబిడ్డల ఆరోగ్యం ఏ విధంగా కాపాడాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రధాని మోదీ 11 ఏళ్ల పాలనలో భారత్ ను 11వ ఆర్థిక వ్యవస్థ నుంచి నాలుగో ఆర్థిక వ్యవస్థకు తీసుకువచ్చారని... 2047 నాటికి నెంబర్ వన్‌గా తయారవుతామని స్పష్టం చేశారు. ప్రతి ఇంటికీ ఫైనాన్స్ మినిస్టర్ మహిళలే అని అన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య సమస్యతో కుటుంబం మొత్తం మీద భారం పడుతుందని.. అందుకోసం ప్రతి కుటుంబానికీ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకు వస్తున్నామన్నారు.

2వ పేజిలో..

### స్టడీ సర్కిళ్ల ద్వారా బీసీ అభ్యర్థులకు

# డీఎస్సీ శిక్షణ

**భవిష్యత్తులో బీసీ స్టడీ సర్కిళ్లు బలోపేతం**

**బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



2

### నేటినుంచి ఏపి అసెంబ్లీ

# సమావేశాలు

అధికారులతో సమీక్షించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

వైకాపా ఎమ్మెల్యేలు సభకు రావాలని సూచన



2

### నెల్లూరు జిల్లాలో

# ఘోర రోడ్డు ప్రమాదం

- రాంగ్‌రూట్‌లో వచ్చి కారును ఢీకొన్న టిప్పర్
- ప్రమాదంలో ఏడుగురు అక్కడికక్కడే మృతి
- ఘటనపై సింఎం చంద్రబాబు, మంత్రులు దిగ్భ్రాంతి



**నెల్లూరు, (నినాదం):**శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సంగం మండలం పెరమన వద్ద జాతీయ రహదారిపై కారును టిప్పర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో చిన్నారి సహా ఏడుగురు మృతిచెందారు. రాంగ్ రూట్‌లో టిప్పర్ వేగంగా వచ్చి కారును

2వ పేజిలో..

### 15 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల

# పెట్టుబడులు



చంద్రబాబు కృషి వల్లనేపెట్టుబడుల రాక

యూకే బిజినెస్ ఫోరమ్ కార్యక్రమంలో లోకేశ్

**లండన్:** స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను చేతల్లో చూపిస్తున్నామని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. యూకేలో బిజినెస్

2వ పేజిలో..

### పాక్ అణుబెదరింపులకు

# లొంగేది లేదు



పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

ఆపరేషన్ సిందూర్‌తో మన సత్తా చాటాం

మధ్యప్రదేశ్ పర్యటనలో ప్రధాని మోడీ

**భోపాల్:** నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో అనేక దారుణాలు జరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ గుర్తుచేశారు. బుధవారం మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ రోజు సెప్టెంబర్ 17. ఇది మరో

2వ పేజిలో..

# మిథున్ రెడ్డిని కస్టడీకి అప్పగించండి



### పిటిషన్ దాఖలు చేసిన సిట్

**అమరావతి,(నినాదం):** ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో ఏ4, ఎంపీ మిథున్ రెడ్డిని తమ కస్టడీకి అప్పగించాలంటూ బుధవారం కోర్టు లో ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో విచా రించేందుకు ఎంపీ మిథున్ రెడ్డిని తమకు ఐదు రోజుల పాటు అప్పగించా లంటూ సిట్ పిటిషన్ దాఖలు చేసింది. అయితే మద్యం కుంభకో ణంలో అరెస్టయిన ఎంపీ మిథున్ రెడ్డి ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న సంగతి తెలిసిందే. మరోవైపు ఇదే కేసులో నింది తులుగా ఉన్న ఐఏఎస్ విశాంత్రి అధికారి ధనుంజయ్ రెడ్డి, వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డిలతో పాటు గోవిందప్ప బాలాజీలకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఇక ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి మాత్రం బెయిల్ మంజూరు కాలేదు. అలాగే ఎంపీగా ఉన్న తాను.. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో

2వ పేజిలో..

### యూరియా కొరత

# లేకుండా చర్యలు

ప్రజలుసంతోషంగా ఉన్నా... వైసిపికి కడుపుమంటే

మంత్రి కొల్లు రవీంద్ర ఘాటు విమర్శలు



2

# ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనది



- దాని స్ఫూర్తి ఆధారంగానే తెలంగాణ పోరాటం
- సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది
- సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం
- కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు
- తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి
- అమరుల స్థూపం వద్ద ఘనంగా నివాళి

**హైదరాబాద్, (నినాదం):**ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనది. సాయుధ పోరాటస్ఫూర్తితో నిన్నటి నియంత పాలనను పక్కనపెట్టాం అని అన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావులేదు. స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్‌మోడల్‌గా ఉన్నాం. ఉన్నత చదువుల ద్వారా మన యువత సత్తా చాటాలి. భవిష్యత్తులో పాఠశాలల రూపురేఖలు మారబోతున్నాయి. విద్యతో పాటు- క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. త్వరలో రాష్ట్ర విద్యా విధానం తెస్తున్నాం అని అన్నారు. సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి సత్తా చాటారు. డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు ఏర్పాటు చేస్తాం. రైతుల కోసం తెచ్చే పథకాలు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయని అన్నారు. ఏ రాష్ట్రం చేయని విధంగా వారికి మేలు చేస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల సంక్షేమం విషయంలో

2వ పేజిలో..

### దేశ చరిత్రలో ఆపరేషన్ పోలో

# అతి ప్రధాన ఘట్టం

- నిజాం మెడలు వంచిన సర్దార్ పటేల్
- భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోంది
- ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు బుద్ధి చెప్పాం
- తెలంగాణ విమోచన దినోత్సవంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్



2

### తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా...

# పోరాటాల గడ్డ

- అదే పోరాట స్ఫూర్తితో కాంగ్రెస్ నియంతృత్వంపై పోరు
- తెలంగాణ భవన్‌లో జాతీయ జెండా ఎగరేసిన కెటిఆర్



**హైదరాబాద్, (నినాదం) :**తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం అన్నారు.

2వ పేజిలో..

## మహిళల భద్రతలో విశాఖ అగ్రస్థానం

ఆడబిడ్డలు ఆరోగ్యం కోసం ఈ మెడికల్ క్యాంప్ ప్రారంభించామన్నారు. హెల్తీ వెల్తీ హ్యాపీ సొసైటీ– కోసం పని చేస్తున్నామన్నారు. విశాఖ ప్రజలు మంచి మనషులని చంద్రబాబు కితాబునిచ్చారు. వైజాగ్ సేఫెస్ట్ సిటీ– ఇన్ ఇండియా అని.. దేశంలో మంచి సిటీగా మారుతుందని పేర్కొ న్నారు. మహిళలు ప్రతి రోజు ఒక అర గంట .. మన కోసం కేటాయిస్తే ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఆయిల్, షుగర్, ఉప్పు తగ్గిస్తే ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. ఆరోగ్యం కోసం రూ.20వేల కోట్ల ఖర్చు పెడుతున్నామని.. అందరికీ ఇన్సూరెన్స్ ఇచ్చే కార్యక్రమం చేపడుతు న్నామని చెప్పుకొచ్చారు. బిల్‌గేట్ ఫౌండేషన్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకారంతో సంజీవని కార్యక్రమాన్ని ప్రవేశపెడుతున్నామని ముఖ్య మంత్రి చంద్రాబాబు నాయుడు వెల్లడించారు.

## యూరియా కొరత లేకుండా చర్యలు

**అమరావతి:**రైతులకు యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలు ఆదరిస్తున్నారని మీడియా సమావేశంలో వెల్లడించారు. రైతులకు ఎప్పుడు ఇబ్బంది వచ్చినా ఆదుకుంటున్నామన్నారు. ప్రజలంతా సంతోషంగా ఉన్నారని.. కానీ, వైకాపాకు మాత్రం కడుపుమంటగా ఉందని విమర్శించారు. అసత్యాలను ప్రచారం చేయడమే ఆ పార్టీ లక్ష్యంగా పెట్టుకుందని ఆరోపించారు. కులాలు, మతాల పేరుతో రాజకీయ లబ్ధి కోసం యత్నిస్తోందన్నారు. పేర్ని నాని దిగజారుడు రాజకీయాలను ప్రజలంతా గమనిస్తున్నారని చెప్పారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతుల పట్ల జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారని ధ్వజమెత్తారు. రైతాంగం అభివృద్ధిపై చిత్తశుద్ధిలేని జగన్ అబద్ధపు సానుభూతి నటన కనపరుస్తున్నారని మండిపడ్డారు. జగన్ పాలనలో రైతులు కంటతడి పెట్టారని విమర్శించారు. జగన్‌కు పంట మద్దతు ధర విధానం తెలుసా అని ప్రశ్నించారు. రైతులకు అండగా నిలబడటం అంటే డ్రామాలు కాదని, క్షేత్రస్థాయిలో ఫలితాలు చూపించాలని సవాల్ విసిరారు. ఉల్లి, టమాటా రైతుల దీనస్థితి అంటూ జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. రైతుల కష్టాలను నిజంగా పట్టించుకునే హృదయం జగన్‌కి ఉంటే.. తన పాలనలో రైతులను ఎందుకు దోపిడీకి గురి చేశారని మంత్రి ప్రశ్నించారు. రైతుల పట్ల కనీసం చిత్తశుద్ధి లేని జగన్ సానుభూతి నటన కనపరుస్తున్నారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉల్లి, టమాటా రైతుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు– చేసి, మద్దతు ధర చెల్లించిందని గుర్తు చేశారు. మద్దతు ధరలు, రైతుల గురించి మాట్లాడే కనీస అర్హత జగన్‌కు లేదని ఫైర్ అయ్యారు. రైతులకు అండగా నిలబడటం అంటే డ్రామాలు కాదని.. క్షేత్ర స్థాయిలో ఫలితాలు చూపించడమేనని మంత్రి స్పష్టం చేశారు.

## మిథున్ రెడ్డిని కస్టడీకి అప్పగించండి

తన ఓటు హక్కు వినియోగించుకోవాలంటూ బెయిల్ కోసం మిథున్ రెడ్డి కోర్టును ఆశ్రయించారు. దీంతో ఆయనకు సైతం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకుని.. సెప్టెంబర్ 11వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు రాజమండ్రి సెంట్రల్ జైలులో లొంగిపోవాలంటూ ఎంపీ మిథున్ రెడ్డికి కోర్టు స్పష్టం చేసింది. ఇంకో వైపు మద్యం కుంభకోణంలో భాగంగా భారీగా నగదుతోపాటు ఆస్తులను సైతం ప్రభుత్వ అధికారులు జప్తు చేసిన సంగతి తెలిసిందే.

## స్టడీ సర్కిళ్ల ద్వారా బీసీ అభ్యర్థులకు డీఎస్సీ శిక్షణ

**అమరావతి, (నినాదం) :** బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా బీసీ అభ్యర్థులకు డీఎస్సీ శిక్షణ ఇచ్చామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు. బుధవారం నాడు మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. 1674 మందికి బీసీ స్టడీ సర్కిళ్లలో ఆఫ్ లైన్‌లో, 4770 మందికి ఆన్ లైన్ ద్వారా శిక్షణ ఇచ్చామని తెలిపారు. మొత్తం 6470 మందికి బీసీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇచ్చామన్నారు. డీఎస్సీలో 246 మంది అభ్యర్థులు డీఎస్సీ ద్వారా టీ–చర్లుగా ఎంపికయ్యారన్నారు. బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా సివిల్ సర్వీసెస్, గ్రూప్స్, ఆర్‌ఆర్బీకి ఉచిత కోచింగ్ ఇచ్చామని చెప్పారు. భవిష్యత్తులో బీసీ స్టడీ సర్కిళ్లు బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. నిరుద్యోగులకు ఉచిత శిక్షణతో ఉద్యోగాలు వచ్చేలా చేసినందుకు బీసీ సంక్షేమ శాఖకు స్కోచ్ అవార్డు వచ్చిందన్నారు. ఈనెల 20న బీసీ వెల్ఫేర్ శాఖ అధికారులు అవార్డు తీసుకోబోతున్నారన్నారు. జాతీయ స్థాయిలో స్కోచ్ అవార్డు రావడం ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నారని మంత్రి వెల్లడించారు. నా పేరుతో మార్ఫింగ్ పెట్టి సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారు. వైసీపీ నేతల చీప్ ట్రిక్స్‌ను చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. నాపై సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులపై పోలీసులకు ఫిర్యాదు చేశా. వైసీపీ నేతలు చీప్‌గా వ్యవహరించడాన్ని ఆపాలన్నారు.. పీపీ విధానంలో ప్రభుత్వం నిర్మిస్తుంటే... ప్రైవేటు పరం అంటూ దుష్ప్రచారం చేస్తున్నారు. మెడికల్ కళాశాలలపై చర్చించేందుకు మేము సిద్దంగా ఉన్నాం. తిరుమలలో దర్శనాల పేరిట వైసీపీ నేత రోజా అక్రమంగా దందాలన్నీ చర్చించేందుకు సిద్దం. ఐదేళ్లపాటు– వైసీపీ నేత రోజా చేసిన అవినీతి అక్రమాలపై చర్చకు సిద్ధం. ఈ సారైనా పులివెందుల ఎమ్మెల్యే అసెంబ్లీకి రావాలి. వైసీపీ నేతలంతా కలసి పులివెందుల ఎమ్మెల్యేని అసెంబ్లీకి పంపాలి. పులివెందుల ఎమ్మెల్యే అసెంబ్లీకి వస్తే మాట్లాడేందుకు మైక్ ఇస్తాం. ఏ అంశంపైనా సరే అసెంబ్లీలో చర్చించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. యూరియా, మెడికల్ కళాశాలలు, వివేకా గొడ్డలి వేటుపై చర్చించేందుకు మేము సిద్ధం. సూపర్ సిక్స్ అమలు చేసి సూపర్ హిట్ చేశాం. మళ్లీ అమరావతి రాజధాని అంటూ మోసం చేసేందుకు వైసీపీ వారు డ్రామా ఆడుతున్నారు. తిరుపతిలో పదేళ్లుగా విగ్రహం అక్కడే ఉందని తెలిసినా వైసీపీ వాళ్లు దుష్ప్రచారం చేస్తున్నారని అంటూ మంత్రి సవిత ఫైర్ అయ్యారు.

### 15 నెలల్లో ఏపీకి రూ.10

## లక్షల కోట్ల పెట్టుబడులు

ఫోరమ్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం చంద్రబాబు వల్లే 15 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. క్వాంటమ్ వ్యాలీ, డేటా సిటీలతో ఏపీ రూపురేఖలు మారిపోతాయన్నారు. పరిశ్రమల స్థాపనకు ప్రతిబంధకంగా ఉన్న నిబంధనలను సవరిస్తున్నట్లు– వివరించారు. భారతదేశంలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను ఆర్సెలార్ మిత్తల్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు– చేయబోతోంది. నవంబర్‌లో దీని నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. దేశంలో అతిపెద్ద డేటా సెంటర్ త్వరలో విశాఖపట్నానికి రాబోతోంది. టీసీఎస్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలను రాష్ట్రానికి రప్పించేందుకు మేం ఎకరా 99 పైసలకే భూములు ఇచ్చాం. మా వద్ద కొత్తతరం యువ నాయకత్వం ఉంది. మొత్తం శాసనసభలో 50 శాతం తొలిసారి గెలిచినవారున్నారు. మంత్రివర్గంలోని 25 మందిలో 17 మంది కొత్తవారే. వారందరికీ స్టార్టప్ మైండ్‌సెట్ ఉంది. ఆంధ్రప్రదేశ్ ఒక స్టార్టప్ స్టేట్. మేమంతా రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలన్న తపన, పట్టుదలతో పనిచేస్తున్నాం అన్నారు. దక్షిణాసియాలో తొలి 158 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతికి రాబోతోంది. ప్రధాని మోదీ క్వాంటమ్ మిషన్‌ను ముందుండి నడిపించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. దీని ద్వారా అమరావతిలో అద్భుతమైన ఎకో సిస్టమ్ ఏర్పాటు– కాబోతోంది. విశాఖలో డేటా సిటీ– నిర్మాణం వల్ల అక్కడ కేబుల్స్ ల్యాండ్ అవుతాయి. ముంబయి కన్నా రెట్టింపు సామర్థ్యంతో 1.5 గిగావాట్ల డేటా సెంటర్స్ విశాఖకు రాబోతున్నాయి. రాబోయే మూడేళ్లలో అవి పూర్తవుతాయి. ఇది ఆరంభం మాత్రమే.. ఇంకా ఎన్నో ప్రతిష్ఠాత్మక సంస్థలతో చర్చలు జరుపుతున్నామని లోకేశ్ వివరించారు

# 140 కోట్ల మందికి ప్రయోజనం కలిగేలా జిఎస్టీ

ఈ 8 ఏళ్లలో పన్ను చెల్లింపు దారులు 1.51 కోట్లకు చేరారని, 2018 లో జిఎస్టి ద్వారా రూ. 7.19 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని కొనియాడారు. 2025 లో జిఎస్టి ద్వారా రూ. 22.08 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని, ప్రజలపై భారం తగ్గించేందుకే జిఎస్టి తీసుకొచ్చామని అన్నారు. వెన్న, నెయ్యి, వంటపాత్రలను 12 నుంచి 5 శాతానికి, పప్పులు, చింతపండు, ఉప్పును తెచ్చామని, హెయిర్ ఆయిల్, షాంపును 18 నుంచి 5 శాతానికి తీసుకొచ్చామని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. మధ్యతరగతి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నామని, కారు, ఫ్రిజ్, ఎసిని 28 శాతానికి తీసుకొచ్చామని చెప్పారు. మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మార్పులు చేశామని, పురుగులమందులు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను దృష్టిలో పెట్టు–కున్నామని అన్నారు. సులభమైన పన్ను విధానం తేలేని వారు ఇప్పుడు మమ్మల్ని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. యూపిఎ హయాంలో 30 శాతం పన్ను ఉన్న వాటిని 5 శాతానికి తెచ్చామని, మహిళల శానిటరీ న్యాప్ కిన్స్ పై పూర్తిగా పన్ను తొలగించామని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. నవరాత్రులు ప్రారంభం నుంచే కొత్త జీఎస్టీ విధానం పని చేస్తుంది అని తెలియజేసింది. విస్తృతమైన ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు అమలు చేయడం జరుగుతుంది అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించింది. గబ్బర్ సింగ్ ట్యాక్స్ అని అక్షేపించినా వినియోగదారులకు అంతిమంగా మేలు జరుగుతుంది.. వన్ నేషన్– వన్ ట్యాక్స్ విధానానికి జీఎస్టీ కౌన్సిల్ ఫెడరల్ వ్యవస్థగా మారింది.. న్యూజెన్ ట్యాక్స్ వల్ల రెండ లక్షల కోట్ల వరకు ప్రజల చేతుల్లో నగదు ఉంటుంది.. పప్పులు, ఉప్పులు సహా అన్నీ 5 శాతం పరిధిలోకి వచ్చేశాయ్ అని వెల్లడించింది. స్థూలంగా మధ్య తరగతికి మేలు చేసే విధంగా రూపొందించాం.. పేద, మధ్య తరగతి, రైతులు, దేశానికి ఉపయోగమైన సెక్టార్స్ ను పిల్లర్స్ గా పెట్టు–కుని జీఎస్టీ రూపకల్పన జరిగింది అని కేంద్ర ఆర్థిక మంత్రి సీతారామన్ పేర్కొనింది. ఇక, 144 వందే భారత్ రైళ్లు, 60 శాతం కంటే ఎక్కువ హైవేలు, విమానాశ్రయాలు రెట్టింపుతో పాటు– సంక్షేమ పథకాలు, రక్షణ వ్యవస్థ బలోపేతం ఇవన్నీ జీఎస్టీ సొమ్ముతోనే చేశామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. మన డబ్బుని సరిగ్గా వినియోగించే ప్రభుత్వం మనకి కావాలి.. డీబీటీల ద్వారా రూ.3 లక్షల కోట్లు– బోగస్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా ఆదా చేశాం.. జీఎస్టీ 2.0 తీసుకొస్తే ఎనిమిదేళ్లు ప్రజల నుంచి భారీగా పన్నులు వసూలు చేసినట్లు– ఒప్పుకుంటున్నారా అని ప్రతిపక్షాలు మాట్లాడుతుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. పదేళ్లు జీఎస్టీని తీసుకురాకుండా కాలయాపన చేసిన యూపీఏ ప్రభుత్వానికి జీఎస్టీపై మాట్లాడే అర్హత లేదు అన్నారు. వాళ్ల గురించి మాట్లాడాలంటే బూతులొస్తున్నాయి.. రాజకీయంగా బదులిచ్చేందుకు సమయం ఉంది.. ఫ్రిడ్జ్, వాషింగ్ మెషీన్లపై యూపీఏ ప్రభుత్వంలో 30 శాతం ఉంటే ఇప్పుడు 18 శాతానికి తగ్గిందని నిర్మలా సీతారామన్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పాక్ అణుబెదరింపులకు లొంగేది లేదు

చరిత్రాత్మకమైన రోజు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్ ను దేశంలో విలీనం చేశారు. దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది. దానికి గుర్తుగా హైదరాబాద్ విమోచన దినం నిర్వహిస్తున్నాం అని మోదీ అన్నారు. దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారని కొనియాడారు. అణు ముప్పులకు నవ భారతం భయపడదని మోదీ అన్నారు. ఇది నవభారతం. ఎవరికీ భయపడదు. శత్రువుల భూభాగంలోకి వెళ్లి వారిని మన బలగాలు మట్టుపెట్టాయి. అణుబెదిరింపులకు తలొగ్గదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ అణు బెదిరింపులపై మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ తో భారత్ గట్టి బదులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని పలువురు ప్రాణాలు కోల్పోయినట్లు కథనాలు వచ్చాయి. తాజాగా ఈ విషయాన్ని జైషే కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ అంగీకరించిన సంగతి తెలిసిందే. భారత్ ఆర్మీ తమ రహస్య స్థావరాల్లోకి ప్రవేశించి ఎలా దాడులు చేసిందనే విషయాలను వెల్లడించాడు. పాకిస్థాన్ బుద్ధిని వారు బయటపెట్టారంటూ దీనిని ఉద్దేశించి మోదీ వ్యాఖ్యలు చేశారు. పుట్టిన రోజున మధ్యప్రదేశ్‌లో పర్యటిస్తోన్న ప్రధాని మోదీ.. స్వస్థ్ నారీ – సశక్త్ పరివార్, రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను ప్రారంభించారు. మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మెరుగైన వైద్య సేవల ద్వారా కుటుంబాలను, దేశాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ఈ పథకాలను తీసుకొచ్చారు.

# 21 పితృ అమావాస్యరోజు సూర్య గ్రహణం

### భారత్‌లో కనిపించదని పండితుల వెల్లడి

**యాదగిరిగుట్ట:**ఒక సంవత్సరంలో సూర్యగ్రహణం, చంద్ర గ్రహణం రావడం అనేది సహజం. అయితే ఇప్పటికే రెండు చంద్రగ్రహణాలు ఏర్పడగా, ఒక సూర్యగ్రహణం ఏర్పడింది. అలాగే సెప్టెంబర్ 21న రెడో సూర్య గ్రహణం ఏర్పడనుంది. ఇక గ్రహణం ప్రతి దానిపై ప్రభావం చూపిస్తుంది. అందుకే ఈ సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలంటారు. అయితే ఈ నెల 21న ఏర్పడే సూర్య గ్రహణం 12 రాశుల పై తన ప్రభావం చూపుతుందని అంటున్నారు. జ్యోతిష్యశాస్త్రం ప్రకారం ఈ సంవత్సరం రెండవ, చివరి సూర్యగ్రహణం సెప్టెంబర్ 21 ఆదివారం రోజున ఏర్పడనుంది. అయితే ఈ గ్రహణం భారతదేశంలో కనిపించదు. కాబట్టి దీని ప్రభావం మన దేశంపై ఉండదు. కానీ ఇది 12 రాశులను మాత్రం తప్పకుండా ప్రభావితం చేస్తుందని చెబుతున్నారు పండితులు. ముఖ్యంగా కొన్ని రాశుల వారికి సూర్యగ్రహం అదృష్టాన్ని తీసుకొస్తుందంట.జ్యోతిష్యశాస్త్రం ప్రకారం ఈ సంవత్సరం రెండవ, చివరి సూర్యగ్రహణం సెప్టెంబర్ 21 ఆదివారం రోజున ఏర్పడనుంది. మహాలయ అమావాస్య, పితృ అమావాస్య రోజున రెండో సూర్య గ్రహణం ఏర్పడనుంది. ఇది రాత్రి 11గంటలకు ప్రారంభమైన, తెల్ల వారుజామున 3 : 24 గంటలకు ముగుస్తుంది. ఈ సూర్య గ్రహణం కన్యారాశిలో ఏర్పడగా, ఆ సమయంలో శని తిరోగమనంలో ఉంటాడు. దీని వలన మూడు రాశుల వారికి కోట్లలో సంపద రావడం ఖాయం అంటున్నారు పండితులు.

సింహరాశి వారికి సూర్యగ్రహణం వలన అదృష్టం కలిసి వస్తుంది. వీరి సంపద రెట్టింపు అయ్యే ఛాన్స్ ఎక్కు వగా ఉంది. ఊహించని స్థాయిలో డబ్బులు సంపాదిస్తారు. ఆర్థికంగా కలిసి రావడంతో వీరి ఆనందానికి అవధులు ఉండవు. ఏ పని చేసినా కలిసి వస్తుంది. ఈ రాశి వారికి ఈ సమయంలో పట్టిందల్లా బంగారమే కానున్న ది. కుంభ రాశి వారికి చాలా అద్భుతంగా ఉండబోతుంది. ఆర్థికంగా, ఆరోగ్యపరంగా బాగుంటు–ంది. ఉద్యోగంలో ఉన్న వారికి పేరు ప్రఖ్యాతలు లభిస్తాయి. ఇంటా బయట సానుకూల ప్రభావం ఉంటుంది. ఆకస్మిక ధనలాభం కలుగుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగం వస్తుంది. చాలా ఆనందంగా గడుపుతారు. తుల రాశి వారికి సూర్యగ్రహణం ప్రభావంతో చాలా బాగుటుంది.

# జిఎస్టీ రెండు శ్లాబులకు కుదింపు

### సాహసోపేత నిర్ణయమన్న కేశవ్

**విశాఖపట్నం:** జీఎస్టీ సంస్కరణల మీద ప్రధాని మోడీ ప్రకటన చేసిన నెల రోజుల వ్యవధిలోనే కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ దాన్ని సుసాధ్యం చేసిం దని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. సంస్కరణలను అన్ని పార్టీలు ముక్తకంఠంతో ఆమోదించడం సక్సెస్ కి ఉదాహరణ అన్నారు. రెండు స్లాబ్స్ విధానం అమలు చేయడం ఈజీ వ్యవహారం కాదు.. దాని వెనుక విస్తృతమైన కృషి దాగి ఉందన్నారు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ టిపికల్ ఇండియన్ మదర్ అని ప్రసంశించారు. ఎక్కడ ఖర్చు పెట్టాలో.. ఎక్కడ నియంత్రించాలో తెలిసిన సీతారామన్ అద్భుతమైన పద్ధతిని ప్రతిపాదించి అమలు చేస్తున్నారని ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల పేర్కొన్నారు. అయితే, విభిన్నపార్టీలు రాజకీయ వైరుధ్యాలతో పని చేస్తున్నప్పటికీ, జీఎస్టీ సంస్కరణల విషయంలో భిన్నాభిప్రాయాలు లేకుండా వ్యవహరించారు అని పయ్యావుల కేశవ్ చెప్పుకొచ్చారు. ఫైనాన్స్ మంత్రి దగ్గర అందరూ లాబీయింగ్ చేస్తే పేద వాళ్ల కోసం లాబీయింగ్ చేసిన ఆర్థిక మంత్రి నిర్మలమ్మ..

ఎన్నికల ముందు రేట్లు– తగ్గించడం చూస్తాం.. కానీ, దేశం కోసం పని చేస్తున్న ఎన్డీయే ప్రభుత్వం నిత్యం సంస్కరణ విధానంలో పని చేస్తుంది అన్నారు. ః౼ాఃఊ లకు క్రెడిట్ గ్యారెంటీస్ సహా కీలక విధానాలు అమలు చేస్తున్నారు అని ఆర్థిక మంత్రి కేశవ్ తెలిపారు.

# ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనది

రాజీ పడలేదు. సాగు మోటార్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహించి వేగంగా ఫలితాలు వెల్లడించాం. సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం. గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి' వల్ల రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తమైంది. మా ప్రభుత్వం వచ్చాక భూభారతి చట్టం తెచ్చి సమర్థంగా అమలు చేస్తున్నాం. పేదల ఆత్మగౌరవాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నాం. పేదలకు సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు. దీనిపై న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాం. 904 టీఎంసీల సాధనకుట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపిస్తాం. కృష్ణా జలాల హక్కుల కోసం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తాం. ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేసి ఫ్లోరైడ్ సమస్య పరిష్కరిస్తాం. ఎవరెన్ని అడ్డంకులు కల్పించినా వెనకడుగు వేసేది లేదన్నారు. హైదరాబాద్ అంటేనే ఒక బ్రాండ్. ఈ నగరాన్ని గేట్‌వే ఆఫ్ వరల్డ్‌గా తీర్చిదిద్దుతాం. 2047 నాటికి మన రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలి. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకొస్తున్నాం. కాలుష్యం లేని నగరంగా మారుస్తున్నాం. మూసీ నది పక్కన జీవించే పేదలకు మంచి జీవన ప్రమాణాలు కల్పిస్తాం. ఈ పరిధిలో ఉన్నవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. పర్యాటకులను ఆకర్షించేలా మూసీ నదిని మారుస్తాం. ఈ ఏడాది డిసెంబర్ 9 లోగా అనేక అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం అని అన్నారు. త్వరలోనే మెట్రో విస్తరణ పనులు ప్రారంభిస్తాం. తెలంగాణ అంటేనే పోరాటాలు, త్యాగాలకు వేదిక. యువత పాలిట శాపంగా మారిన డ్రగ్స్ సమస్యను అరికడతాం. మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనకు ప్రజలు సహకరించాలి. వీటిని అరికట్టడంలో మన పోలీసులు సత్తా చాటారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నాం. డిసెంబర్ 9న రాష్ట్ర ప్రజలకు దీన్ని అందిస్తాం. దేశానికి గొప్ప నగరం నిర్మించాలనే ఉద్దేశంతో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ తెస్తున్నాం. దీంతో రాష్ట్ర ఆదాయం బాగా పెరుగుతుంది. రీజినల్ రింగ్ రోడ్డు కూడా అభివృద్ధి సూచిక కానుంది. 12 రేడియల్ రోడ్లు వేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిది 1948, సెప్టెంబర్ 17... ఈ పోరాటంలో ప్రజలు విజయం సాధించి, స్వేచ్ఛాపతాకను ఎగుర వేసిన రోజు.. ఈ గడ్డపై రాచరికానికి గోరీ కట్టి... ప్రజా పాలనకు హారతి పట్టిన రోజు సెప్టెంబర్ 17.. అందుకే ఇది ప్రజా పాలన దినోత్సవం.. రాష్ట్ర ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వేచ్ఛ మన జీవన విధానం.. ఆ స్వేచ్ఛా సాధనకు ప్రాణ త్యాగాలకు సైతం వెనుకాడని జాతి మనది.. అణచివేత, పెత్తందారీతనం, నియంతృత్వం, బానిసత్వం సంకెళ్లను బద్దలు కొట్టి స్వేచ్ఛకు ఊపిరి పోయడానికి ఊపిరి వదిలిన వందలాది మంది అమరులకు ఈ సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను.. సెప్టెంబర్ 17, 1948 తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయి.. అదే విధంగా డిసెంబర్ 7, 2023 స్వరాష్ట్ర ప్రజాస్వామ్య ప్రస్థానంలో మరో మైలు రాయి.. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో మొదలైన స్వరాష్ట్ర ప్రస్థానం తిరిగి మళ్లీ నియంతృత్వ నిర్బంధంలోకి జారి పోయిన తీరు గడచిన పదేళ్లలో మనం చూశాం.. నాటి సాయుధ పోరాట స్ఫూర్తితో నిన్నటి నియంతృత్వ పాలనను ఓడించి, ప్రజా పాలనను తెచ్చుకున్నాం అని అన్నారు. 77 ఏళ్ల తెలంగాణ ప్రస్థానాన్ని, పోరాట చరిత్రను, ఇక్కడ ఉద్భవించిన ఉద్యమాల సరళిని సంపూర్ణంగా ఆకళింపు చేసుకుని, ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని మేం ఈ రోజు పరిపాలన చేస్తున్నాం.. అహంకారపు ఆలోచనలు, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావు లేదు.. కష్టమైనా, నష్టమైనా ప్రజలతో పంచుకుంటున్నాం. ప్రజల ఆకాంక్షలు, వారి ఆలోచననే ప్రమాణికంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం.. తీసుకున్న నిర్ణయాలలో మంచి చెడులను విశ్లేషించే అవకాశం ఇస్తున్నాం.. తప్పులుంటే దిద్దుకుంటున్నాం. మంచి చేయడమే బాధ్యతగా భావిస్తున్నాం అని సిఎం రేవంత్ వివరించారు. అలాగే అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ– పడాలన్న తపనతో పని చేస్తున్నాం.. ప్రతి పేదవాడి మొఖంలో ఆనందమే లక్ష్యంగా సంక్షేమ చరిత్రను తిరగ రాస్తున్నాం.. ఏడు దశాబ్దాలుగా తెలంగాణ ఆశిస్తోన్న స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వమే మా ప్రభుత్వ ప్రథామిక ఎజెండా.. అభివృద్ధిలోనే కాదు... స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం విషయంలో కూడా తెలంగాణ దేశానికి రోల్ మోడల్ గా ఉంటుంది.. విద్యనే మన విజయానికి వజ్రాయుధం అని మేం నమ్ముతున్నాం.. గొప్ప విజన్ తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల ఆలోచన చేశాం.. భవిష్యత్ లో తెలంగాణ విద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు ఈ స్కూళ్లు కేంద్రాలుగా మారబోతున్నాయి.. విద్యపై మేం చేస్తున్న వ్యయం ఖర్చు కాదు.. భవిష్యత్ తెలంగాణకు పెట్టుబడిగా మేం భావిస్తున్నామని అన్నారు. విద్యతో పాటు– క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇన్నోవేషన్ కు పెద్దపీట వేస్తున్నాం.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ–, తెలంగాణ రైజింగ్ 2047 రాష్ట్రాన్ని సగర్వంగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అంతకుముందు అమరుల స్థూపం వద్ద నివాళి అర్పించారు.

### తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా...

# పోరాటాల గడ్డ

మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కొందరు విమోచనం అని, మరికొంత మంది విలీనం అని, ఇంకొంత మంది విద్రోహమని రకరకాలుగా అనవచ్చు గాక, కానీ తెలంగాణ సాయుధ పోరాటంలో ఆనాడు లక్షలాది మంది పాల్గొని వేలాది మంది అసువులు భాసారు. ఆనాటి రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి మనకు స్వేచ్ఛా వాయువులు వచ్చాయంటే ఆనాటి అమరవీరుల త్యాగాలు మనందరికి ఆదర్శం. వారందరికి బీఆర్ఎస్ తరపున, కేసీఆర్, ప్రతి గులాబీ సైనికుడి తరపున వారి అమరత్వానికి శిరసు వంచి వినమ్రంగా నివాళులర్పిస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. సాయుధ పోరాటం నుంచి మొదలుపెడితే తొలి దశ తెలంగాణ ఉద్యమమైనా, ఆ తర్వాత కేసీఆర్ నాయకత్వంలో జరిగిన మలిదశ పోరాటమైనా, ఇవాల్టికి కూడా ఈ నియంతృత్వ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటమైనా.. వీటన్నింటికి బీజం పడ్డది తెలంగాణ సాయుధ పోరాటంతోనే. ఒక షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, ఆరుట్ల కమలమ్మ, ఆరుట్ల రామచంద్రారెడ్డి, రావి నారాయణరెడ్డి లాంటి ఎంతో మంది పెద్దలు ఆనాడు పోరాట స్ఫూర్తితో బండెనక బండికట్టి అని అద్భుతమైన కవితలు రాశారు. ఆ పెద్దల స్ఫూర్తితో, మరి భవిష్యత్‌లో కూడా ప్రజాస్వామిక ఉద్యమాలు నిర్మిస్తూ తెలంగాణలో తిరిగి సంక్షేమ రాజ్యం రావాలని, రైతు రాజ్యం రావాలని, తెలంగాణ ప్రజలు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకునే, నియంతృత్వ పోకడలు లేని ప్రజాస్వామ్య వాతావరణం రావాలని ఆశయంతో కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా మా విద్యార్థి తమ్ముళ్లు, చెల్లెళ్లు పోరాడుతున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్–1 పోస్టుల భర్తీలో విఫలమైంది. ఈ క్రమంలో దిక్కుతోచక రౌండ్ టేబుల్ సమావేశం పెట్టు–కుంటే నియంతృత్వ పోకడలతో విద్యార్థులతో అరెస్టు చేస్తున్న దుర్మార్గమైన వ్యవస్థ మన కళ్ల ముందున్నది. రైతులు ఇవాళ అల్లాడిపోతుంటే వారిని పట్టించుకోకుండా ఒలింపిక్స్ గురించి మాట్లాడుకుంటున్న ఒక నీతిమాలిన ప్రభుత్వం మన రాష్ట్రంలో ఉన్నది. ఇలాంటి నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం.

### దేశ చరిత్రలో ఆపరేషన్

# పోలో అతి ప్రధాన ఘట్టం

**హైదరాబాద్:** నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారు. వారి ఆగడాలు తట్టుకోలేక ప్రజలు తిరగబడ్డారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సమర్థత వల్ల హైదరాబాద్ సంస్థానం భారత్‌లో కలిసింది. ఆపరేషన్ పోలో దేశ చరిత్రలో గొప్ప ఘట్టం. పటేల్ ముందు నిజాం తన ఓటమిని ఒప్పుకొన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ధర్మ మార్గంలోనే నడుస్తాం. జాతీయ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. పటేల్ కలలు గన్న దేశాన్ని నిర్మించేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటు–న్నారు. ఆర్టికల్ 370ని తొలగించి జమ్మూకశ్మీర్‌ను అభివృద్ధి చేస్తున్నాం. మనలో ఎన్ని విభేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాట. దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలమంతా ఏకతాటిపైకి వస్తాం. ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదు. ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో మన సైనికులు సత్తా చాటారు. ఉగ్రవాది మసూద్ అజార్ కుటుంబ సభ్యులను హతమార్చాం. పహల్గాంలో మతం పేరు అడిగి మరీ చంపిన వారికి బుద్ధి చెప్పాం. ఆపరేషన్ సిందూర్‌లో భారత శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసింది. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చాం. ఆపరేషన్ సింధూర్ ముగియలేదు. ఇప్పుడు చిన్న పాజ్ మాత్రమే. ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని రాజ్‌నాథ్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి రాజ్‌నాథ్ సింగ్ నివాళులర్పించారు. పటేల్ కలలు కన్న దేశాన్ని నిర్మించేందుకు భారత్ ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని, ఆర్టికల్ 370 తొలగించి జమ్ముకశ్మీర్‌ను అభివృద్ధి చేస్తున్నామని తెలియజేశారు. మనలో ఎన్ని భేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాటని, దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలంతా ఒక్కతాటికిపైకి వస్తామని పేర్కొన్నారు.

### నెల్లూరు జిల్లాలో

# ఘోర రోడ్డు ప్రమాదం

ఢీకొట్టి కొద్దిదూరం లాక్కెళ్లింది. టిప్పర్ కిందకు కారు వెళ్లడంతో అందులోని మృతదేహాలు నుజ్జునుజ్జయ్యాయి. కారు నెల్లూరు నుంచి కడప వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు, స్థానికులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతుల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. నెల్లూరు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. సంగం మండలం పెరమన వద్ద ముంబై జాతీయ రహదారిపై ఈఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా దూసుకొచ్చిన ఇసుక టిప్పర్ రాంగ్ రూట్‌లో వెళ్లి కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు అక్కడికక్కడే మృత్యువాతప డ్డారు. కారును ఢీకొట్టి ఆపై కొంత దూరం వరకు టిప్పర్ లాక్కెళ్లింది. దీంతో కారు పూర్తిగా నుజ్జునుజ్జు అయ్యింది. మృతుల్లో నలుగురు పురుషులు, ఇద్దరు మహిళలు, ఒక పాప ఉన్నట్లు తెలుస్తోంది.సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కారు తాళ్లూరు రాధా పేరుపై రిజిస్ట్రేషన్ అయినట్లు పోలీసులు గుర్తించారు. మృతులు నెల్లూరు జిల్లా కేంద్రంలోని ముత్తుకూరు గేటు సమీపంలో గుర్రంవారివీధికి చెందినవారిగా తెలుస్తోంది. మృతుల్లో శేషం శేర(42), శేషం బాలవెంగ(40), తాళ్లూరి రాధా(38), తాళ్లూరి శ్రీనివాసులు (42), తెల్లగుండ్ల లక్ష్మి(40), తెల్లగుండ్ల శ్రీనివాసులు ఉన్నారు. కాగా.. డ్రైవర్ పేరు తెలియాల్సి ఉంది. ఆత్మకూరులో ఒకరిని పరామర్శించేందుకు ప్రభుత్వ వైద్యశాల వద్దకు వెళుతూ ఉండగా ఈ ప్రమాదం జరిగినట్టు సమాచారం. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.రోడ్డు ప్రమాదంపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆరా తీశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. క్షతగాత్రులకు అత్యవసర వైద్యం అందించాలంటూ మంత్రి ఆదేశాలు జారీ చేశారు. భద్రత చర్యలు చేపట్టాలని రవాణా అధికారులకు మంత్రి సూచనలు చేశారు. నిర్లక్ష్యంగా ఉంటే సహించమని హెచ్చరిస్తూ.. సహాయక చర్యలు తీసుకోవాలని ఫోన్లో అధికారులకు మంత్రి రాంప్రసాద్ ఆదేశించారు. జాతీయ రహదారిపై టిప్పర్ లారీ ఢీకొని పలువురు మరణించిన వార్త తీవ్రంగా కలచివేసిందని మంత్రి మండిపల్లి ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు రోడ్డు ప్రమాద ఘటనపై రాష్ట్ర రోడ్లు– భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. టిప్పర్ కారు ఢీకొని పలువురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి భరోసా ఇచ్చారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం



# దసరా నవరాత్రుల సందర్భంగా స్పాట్ గిఫ్ట్‌తో స్వాగతం పలుకుతున్న ఆర్.ఎస్. బ్రదర్స్

R.S. Brothers
ANDHRA PRADESH | TELANGANA

హైదరాబాద్, సెప్టెంబర్ 17(నినాదం) : రిటైల్ షాపింగ్‌లో ప్రత్యేక బ్రాండ్ సృష్టించుకున్న ఆర్.ఎస్. బ్రదర్స్, 'దసరా బ్లాక్‌బస్టర్ స్పాట్ గిఫ్ట్' పేరుతో కొనుగోలుదారులకు బహుమతులు అందిస్తున్నట్టు ఒక ప్రకటనలో తెలిపింది. రూ.2,000 విలువ చేసే ప్రతి కొనుగోలుపై విశిష్టమైన కానుకలను అందిస్తున్నామని, కొద్దిరోజులకు మాత్రమే పరిమితమైన ఆఫర్లు ఉంటాయని తెలిపింది. ఇందులో భాగంగా రూ.4495 ఖరీదైన సన్న పట్టుచీరను కొన్నవారికి కేవలం రూ.45 లకే మరో చీరను కానుకగా అందజేస్తున్నట్టు పేర్కొంది. అదేవిధంగా రూ.4995 ఖరీదు చేసే పట్టు చీరను కొన్నవారికి విక్టోరియాబ్రైన్లు కానుకగాను, ఇదే కోవలో లేడీస్ వెస్టర్న్, మెన్స్‌వేర్, కిడ్స్ వేర్‌పై అనేక రకాల ఆకర్షణీయమైన కానుకలు కొనుగోలుదారులకు తక్షణ కానుకలుగా అందిస్తున్నట్టు వివరించింది. ఆకర్షణీయమైన డిజైన్లు సరికొత్త వెరైటీలతో పండుగ కలెక్షన్, సరసమైన ధరలతో అద్భుతమైన ఆఫర్లు మరియు స్పాట్ గిఫ్టులు దసరా వేడుకల కోసం పెద్ద ఎత్తున షాపింగ్ చేస్తున్న వారికి అందిస్తున్నట్టుగా తెలిపింది.

# మండలంలో పర్యటించిన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే జారె

### విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు మంత్రి తుమ్మల






దమ్మపేట, సెప్టెంబర్ 17(నినాదం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి బుధవారం జెండా వందన కార్యక్రమం నిర్వహించి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం అశ్వారావుపేట నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ తో కలిసి ములకలపల్లి మండలం మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నిర్మించిన నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం దమ్మపేట మండలం గండుగులపల్లి లో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు మంత్రి తుమ్మల...

గండుగులపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాఠశాలలో విద్యార్థులకు కంపెనీ ద్వారా సమకూర్చిన ఫర్నిచర్, బ్యాగ్స్ వంటి సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా కంపెనీ యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యనే సమస్యలకు పరిష్కారం చూపుతుందని ప్రతి ఒక్కరూ విద్య అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆయన అన్నారు. విద్యార్థులు తమ సమయాన్ని వృధా చేయకుండా ఉపాధ్యాయులు బోధించే పాఠాలను శ్రద్ధగా విని పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు ను తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు కంపెనీ ద్వారా సమకూర్చిన వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, భద్రాచలం ఐటీడీఏ పీవో బి రాహుల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, జిల్లా వైద్యాధికారి జయలక్ష్మి, జిల్లా వరి పాలన అధికారి విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ రఘురాం, డీపీఓ బాబురావు, దమ్మపేట మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ వాసం రాణి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# కాగజ్ నగర్‌లో కొత్త రైళ్లకు హాల్టింగ్.. ప్రయాణికుల్లో ఆనందం




కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 17(నినాదం) : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కాగజ్నగర్ మినీ ఇండియా గా పేరుగాంచింది. ఈ పట్టణంలో ఉత్తర, దక్షిణ భారతదేశ ప్రాంతాల వారు నివాసం ఉంటున్నారు. వ్యాపార, వాణిజ్య పరంగా తెలంగాణ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తర భారత రాష్ట్రాల ప్రాంతాల ప్రజలకు కేంద్రంగా ఉంటోంది. దీంతో ఇక్కడ రైల్వే స్టేషన్లో పలు రైళ్లకు హాల్టింగ్ లేక ఇబ్బందులు పడ్డారు. స్థానిక ఎమ్మెల్యే హరీశ్ బాబు రైల్వే ఉన్నతాధికారులకు సమస్యను దృష్టికి తీసుకెళ్లారు. దీంతో పలు కొత్త రైళ్లకు కాగజ్నగర్ రైల్వే స్టేషన్ లో హాల్టింగ్ ఇచ్చారు.

**నేటి నుంచి వందేభారత్ రైలు హాల్టింగ్..**

నాగ్‌పూర్-సికింద్రాబాద్ మధ్య నడిచే వందే భారత్ రైలు ఈ నెల 18వ తేదీ నుంచి కాగజ్నగర్ లో ఆగనుంది. ఎంపి నగేష్, ఎమ్మెల్యే హరీశ్ బాబు, రైల్వే ఉన్నతాధికారులు హాజరై జెండా ఊపి రైలును ప్రారంభించనున్నట్టు రైల్వేశాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కరోనా సమయంలో నిలిపివేసిన బెంగళూరు-దానాపూర్ (12295), దానాపూర్ బెంగళూరు (12296) మధ్య నడిచే సంఘమిత్ర ఎక్స్ ప్రెస్ ను సైతం నిలుపుతున్నారు. గత శుక్రవారం అర్ధ రాత్రి సంఘమిత్ర ఎక్స్ ప్రెస్ కాగజ్నగర్లో ఆగగా... ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. గోరఖ్‌పూర్-యశ్వంతపూర్(12591), యశ్వంత్ పూర్‌గోరఖ్ పూర్(12592) మధ్య నడిచే గోరఖ్ పూర్ ఎక్స్ ప్రెస్ ను గత ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు జెండా ఊపి ప్రారంభించారు. బెంగళూరు-పాటలీపుత్ర (22352) మధ్య నడిచే పాటలీపుత్ర ఎక్స్ ప్రెస్ తో పాటు సామాన్య, మధ్య తరగతి ప్రజల కోసం సికింద్రాబాద్-ముజఫర్ నగర్ మధ్య మరో అమృత్ భారత్ రైలుకు సైతం త్వరలోనే హాల్టింగ్ ఇవ్వనున్నారు.

**రైల్వే జీఎం పర్యటన..**

దక్షిణమధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, డీఆర్ఎం గోపాల కృష్ణ తోపాటు పలువురు ఉన్నతాధికారులు గత వారంలో రెండుసార్లు పర్యటించారు. వందే భారత్ రైలుతోపాటు పలు ఎక్స్‌ప్రెస్ లో నిలుపడం, కాగజ్ నగర్ రైల్వే స్టేషన్ లో కలిసి సదుపాయ లా లు కరువయ్యాయని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు వారి దృష్టికి తెచ్చారు. రైల్వే స్టేషన్ లో మూడో ప్లాట్ ఫామ్ లో ప్రయాణికులకు సౌకర్యార్థం లిఫ్టుల ఏర్పాటు చేయాలని, విల్లై నంత త్వరగా రెండు మూడు ప్లాట్‌ఫామ్‌ల మీదుగా పెద్ద వంతెన నిర్మించాలని ఎమ్మెల్యే అధికారుల దృష్టి కి తెచ్చారు. రైల్వే స్టేషన్ అభివృద్ధికి అధికారులు సానుకూలంగా స్పందించారు. రూ.20 కోట్లతో రైల్వే స్టేషన్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించనున్నట్లు అధికారులు ఎమ్మెల్యే కు హామీ ఇచ్చారు.

**రైల్వే స్టేషన్ లో నెలకొన్న సమస్యలు..**




స్టేషన్ లోకి వచ్చేందుకు ముందు, వెనుక రెండు మార్గాలున్నాయి. కాపువాడ మీదుగా వెనుక వైపు నుంచి వచ్చే ప్రయాణికులు నేరుగా మూడో నెంబర్ ప్లాట్ ఫామ్ చేరుకుంటారు. ఇక్కడ టికెట్ కౌంటర్ లేక ముందున్న ప్లాట్ ఫామ్ వరకు వెళ్లి కొనుగోలు చేసి తిరిగి రావాల్సిన పరిస్థితి ఉంది. మూడో ప్లాట్ ఫామ్ లో పెద్ద, మురుగుదొడ్డి లేక ప్రయాణికులు నానా అంతులు పడుతు న్నారు. రైలు కోసం ఎదురు చూసే సమ యంలో అక్కడక్కడ ఏర్పాటు చేసిన తాత్కాలిక పెద్ద సరిపోకపోవడంతో... ఎండ, వానల్లోనే నిలబడాల్సిన దుస్థితి నెలకొంది. రైల్వే స్టేషన్ లో నీటి సరఫరా సమస్యలున్నాయి. స్టేషన్ లో నల్లాలు పేరుకు మాత్రమే ఉన్నాయి. కొన్ని నల్లాలు పని చేస్తుండగా, మూడో ప్లాట్ ఫామ్ లో ఉన్న నల్లాలు ఒకటి కూడా పనిచేయడం లేదు. రెండు, మూడో ప్లాట్ ఫామ్ లలోమరుగుదొడ్లు లేక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ప్లాట్ ఫామ్ వద్దని అన్నప్పటికీ దూరం నుండి వెళ్లాల్సి రావడంతో, పార్కింగ్ లో సరిపోకపోవడంతో వాహనాలను రాకపోకలతో స్టేషన్ బయట ప్రైవేట్ వ్యక్తులవద్ద పార్కింగ్ చేయాల్సి వస్తుండటంతో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత రైల్వే అధికారులు స్పందించి కాగజ్నగర్ రైల్వే స్టేషన్లో మౌలిక సదుపాయాలపై దృష్టి సారించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 17 (నినాదం) : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.వారు మాట్లాడుతూ .. వెట్టి నుంచి తెలంగాణ మట్టికి, ఈ ప్రాంతానికి విముక్తి కలిగిన సెప్టెంబర్ 17 ను పురస్కరించుకొని తెలంగాణ ప్రజాప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం శుభ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాధనకు అనేక మంది అమరులయ్యారని, తెలంగాణ ఉద్యమంలో నల్గొండ జిల్లా కీలక పాత్ర పోషించిందని, అంతేకాక నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి సెప్టెంబర్ 17న విముక్తి కల్పించడం జరిగిందని తెలిపారు. అమరులైన తెలంగాణ బిడ్డలందరికి ఆయన నివాళులు అర్పించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత కోఠి మహిళా విశ్వ విద్యాలయానికి "చాకలి ఐల మ్మ మహిళా విశ్వ విద్యాలయం" గా నామకరణం చేశామని,అలాగే హ్యాండ్ లూమ్ టెక్నాలజీ సంస్థకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నామన్నారు. ప్రజా గాయకుడు గద్దర్ గారి పేరిట సినీ అవార్డులు ఏర్పాటు చేసి అవార్డులు ఇచ్చామని,అందెశ్రీ రాసిన "జయ జయ హే తెలంగాణ" ను రాష్ట్ర గీతంగా ప్రకటించుకున్నామని, తెలంగాణ తల్లి రూపానికి రాజ ముద్ర వేసుకున్నామన్నారు.రాష్ట్ర సచివాలయం నుంచి కలెక్టరేట్ల దాకా తెలంగాణ తల్లి విగ్రహాల ఏర్పాటు చేస్తున్నామన్నారు.బహుజన ప్రజా రాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని అధికారికంగా నిర్వహించుకున్నామని,మహిళలకే పూర్తి అధికారం ఇస్తూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేశాం. దూరదృష్టావశాత్తు జరిగిన ప్రమాదం వల్ల పనులు మళ్లీ ఆగిపోవడం జరిగిందని,ఆగిన లైనింగ్ పనులు తిరిగి ప్రారంభించి 2027 డిసెంబర్ వరకు పూర్తి చేస్తామని హామీ ఇస్తున్నామని తెలిపారు. బ్రాహ్మణ వెల్లంల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పంప్‌హౌస్, రిజర్వాయర్ పనులు భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో పూర్తి చేసి ముఖ్యమంత్రి శ్రీ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా, ప్రారంభించుకున్నామన్నారు. మహాత్మాగాంధీ విశ్వ విద్యాలయం అన్నేపర్తి వద్ద 5 కోట్ల రూపాయలతో న్యాయవిద్యా కళాశాల , 6 కోట్ల రూపాయలతో బి. ఫార్మసీ కళాశాల ఏర్పాటు చేసి 2026-2027 నుండి కొత్త కోర్సులు అందుబాటులోకి వచ్చేలా కృషి చేశామన్నారు. రెండు అకడమిక బిల్డింగ్స్ కోసం 60 కోట్లతో నిర్మించేందుకు ఆర్ అండ్ బి శాఖ తరుపున టెండర్లు పిలిచామన్నారు. ప్రమాదాల పరిష్కారంగా, రూ.596 కోట్ల వ్యయంతో నల్గొండ బైపాస్ రోడ్‌ను నిర్మించేందుకు పనులు ప్రారంభించామన్నారు. రు.6000 మంది విద్యార్థులతో ఉన్న సెయింట్ అల్ఫోన్స్ పాఠశాలల్లో, విద్యార్థుల భద్రత కోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులను ఇటీవలే ప్రారంభించుకున్నామని, ఎల్‌బీ నగర్ నుండి హయత్‌నగర్ వరకు 5.5 కిలోమీటర్ల పొడవుతో డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, ఇందులో ఒకటి రహదారి, మరొకటి మెట్రో రైలు వెళ్ళే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి పలు రోడ్లు, బ్రిడ్జిలు కావాలని ప్రభుత్వం తరుపున కేంద్రమంత్రి నితిన్ గడ్కరికి వినతులు ఇచ్చామన్నారు.రెండు రోజుల క్రితమే రాష్ట్ర రహదారులు, పలు కారిడార్ల నిర్మాణం కోసం కేంద్రం %జ=ఐఖీ% కింద 868 కోట్లు మంజూరు చేయడం పట్ల రోడ్లు భవనాల శాఖ మంత్రిగా సంతోషిస్తున్నానన్నారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని 8 లేన్ల నిర్మాణం, వరంగల్ మామునూర్ ఎయిర్ పోర్టుకు అనుమతులు రావడం నాకు మిక్కిలి సంతోషమన్నారు.తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, ఎం ఎల్ సి శంకర్ నాయక, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్, లైబ్రరీ చైర్మన్ హాఫీజ్ ఖాన్,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యత

**కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది**
**ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తున్నాం**
**ప్రపంచంలో నే పోటీ పడేలా తెలంగాణ రాష్ట్రం అవతరించనుంది :**
**రాష్ట్ర ఐటీ ఎలక్ట్రానిక్స్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**



సూర్యాపేట ప్రతినిధి, సెప్టెంబర్ 17 (నినాదం) : ప్రపంచంలోనే తెలంగాణ రాష్ట్రం పోటీపడేలా ప్రణాళిక మద్దతుతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్తున్నామని రాష్ట్ర ఐటీ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ వాణిజ్యం, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎన్నికల హామీలో భాగంగా ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. గడిచిన 20 నెలలు సంక్షేమ పాలన అందించామని యువతకు ప్రభుత్వ ఉద్యోగాలను కల్పించామని తెలిపారు . తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చిత్తశుద్ధితో పనిచేస్తుందని మెరిట్ ప్రకారమే గ్రూప్ వన్ జాబితాను విడుదల చేశామని కష్టపడి చదివిన ఉద్యోగులను కించపరుస్తూ మానసికంగా దెబ్బతీయటానికి ప్రయత్నిస్తున్నారని న్యాయవ్యవస్థపై తమకు అపారమైన నమ్మకం ఉన్నదని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులకు ఎంత యూరియా అవసరమో అంతే యూరియా వ్యవసాయ శాఖ ద్వారా సరఫరా చేస్తున్నామని రైతులు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని తెలిపారు. యూరియా పై ప్రతి పక్ష పార్టీలు అనవసరమైన రాద్ధాంతం చేస్తూ అయోమయానికి గురి చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రతి రైతును రాజుగా చూడడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటంలో రాష్ట్ర సాధనలో అమరులైన కుటుంబాలకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అదనపు కలెక్టర్ సీతారామారావు అదనపు ఎస్పీ జనార్దన్ నరసింహ చారి, ఆర్డీవో వేణుమాధవ్ జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
HAL క్యాంపస్ బ్రాంచి : జి-22, బాలానగర్, హైదరాబాద్-500 042. ఫోన్ : 23875991, 23874059

## బంగారు నగల వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ కనబరచిన వ్యక్తి మా బ్యాంకు నందు బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణము గడువు తీరిన తర్వాత కూడా పలు నోటీసులు పంపినా అప్పు చెల్లించియుండలేదు. సదరు అప్పు వసూలు కొరకు బ్యాంకు నిబంధనలను అనుసరించి **తేది.22-09-2025 (సోమవారం) సా॥ 4.30 గం॥లకు** బ్యాంకు ఆవరణలో బహిరంగంగా వేలము ద్వారా సదరు నగలు విక్రయించి అప్పుకు జమ చేయబడును.
**షరతులు :** 1) ఇది వరకు నోటీసు చేరని వారు ఇదే ఆఖరు నోటీసుగా భావించవలెను. **2)** ఈ ప్రకటన ఖర్చు, లీగల్ ఖర్చులు మరియు బ్యాంకు నియమ నిబంధనల ప్రకారం ఏవైనా ఉన్న ఖర్చులు అప్పుదారే భరించవలెను. **3)** వేలములో పాల్గొనదలచినవారు **రూ.10,000/-** ధరావత్తు చెల్లించి పాల్గొనవలెను. **4)** వేలము పొందిన వారు మిగిలిన సొమ్ము వెంటనే చెల్లించి నగలు స్వాధీనం చేసుకొనవలెను. లేనిచో ధరావత్తు సొమ్ము కోల్పోవుదురు. **5)** ఎటువంటి కారణములు తెలుపకనే వేలము వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు బ్యాంకు వారికి అధికారము కలదు.

| ఖాతా నెం. | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | స్థూల బరువు గ్రాములు | నికర బరువు గ్రాములు | బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 42898234659 | రాఘవరావు దాసరి, క్వాటర్ నెం. 83, IDPL కాలనీ, బాలానగర్, హైదరాబాద్ - 500 037. సెల్ : 9908164567 | 47 | 37.3 | 1,24,226 |

సం/- బ్రాంచ్ మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, HAL క్యాంపస్ బ్రాంచ్, హైదరాబాద్.



**SHRIRAM Finance**
**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవెల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్ జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

## లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్డ్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, అరమ్ క్యూ పార్క్ జెన్ 4/1, టిటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారు దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన ఋణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసు జారీ చేసినారు. కానీ సదరు ఋణగ్రహీతలు ఋణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని **15 సెప్టెంబర్, 2025న లాంఛనముగా స్వాధీనము** చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| ఋణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| **1) వరికుప్పల వెంకటేష్ తండ్రి బుచ్చయ్య వరికుప్పల,** వయస్సు: 42 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 6-139/ఎ/65/ఎ/1, డా॥ ప్రకాష్ రావు నగర్, మిత్రా కాలనీ, బస్ స్టాప్ దగ్గర, అన్నోజిగూడ, ఘట్‌కేసర్-501301, చిరునామా-2: నెం. పి నెం. 65, డబ్ల్యుపిఎస్ నెం. 15, పార్థమోడి రోడ్, అన్నోజిగూడ, హైదరాబాద్-501301, బి/ఓ: "ఎ వి గోల్డ్ ఎంటర్‌ప్రైజెస్" యొక్క యజమాని, నెం. పైన తెలిపిన నివాస చిరునామా-1 వలె, 9492591961. **2) అనిత వరికుప్పల, భర్త వరికుప్పల వెంకటేష్,** వయస్సు: 40 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: చిరునామా-1: ఇంటి నెం. 6-139/ఎ/65/ఎ/1, డా॥ ప్రకాష్ రావ్ నగర్, మిత్రా కాలనీ, బస్ స్టాప్ దగ్గర, అన్నోజిగూడ, ఘట్‌కేసర్-501301, చిరునామా-2: నెం. బ్లాక్ 63/17, రాజీవ్ గురుకల్ప, ఎన్ఎఫ్‌సి నగర్, గ్రామపంచాయతీ, ఘట్‌కేసర్-501301, 9989329821. **3) కొడుతుల యుగేందర్ @అలియాస్ కొడుతుల యుగేందర్, తండ్రి కొడుతుల కిష్టయ్య @అలియాస్ కొడుతుల కిష్టయ్య,** వయస్సు: 40 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: పి నెం. 93, డా॥ ప్రకాష్‌రావ్ నగర్, మిత్ర కాలనీ, అన్నోజిగూడ, ఘట్‌కేసర్, కెవి రంగారెడ్డి-501301, 9502992698. ....ఋణగ్రహీతలు/సహ-ఋణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | రూ. 35,00,708/- (రూపాయలు ముప్పై ఐదు లక్షల ఏడు వందల ఎనిమిది మాత్రమే) |

**SANNGTF2403280002 - స్థిరాస్తి యొక్క వివరణ:** ఆస్తి హోల్డర్ పేరు **శ్రీమతి వరికుప్పల అనిత,** తనఖా పెట్టబడిన దస్తావేజు తేది: **27.03.2023,** తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. **831/2024, మోత్కూర్** సబ్ రిజిస్ట్రార్ వద్ద రిజిస్టర్ చేయబడింది. యాదాద్రి భువనగిరి జిల్లా, ఆత్మకూర్ (మం॥), రహీంఖాన్‌పేట గ్రా॥ వద్ద సర్వే నెం. 118/2/2 లో 1210 చ॥గ॥లు లేదా 1011.71 చ॥మీ॥ల విస్తీర్ణములో ఉన్న ఖాళీ స్థలం యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** వరికుప్పల వెంకటేష్ భూమి, **పడమర వైపు:** రహీంఖాన్‌పేట గ్రామ రోడ్డు, **ఉత్తరం వైపు:** వరికుప్పల అనిత భూమి, **దక్షిణం వైపు:** వరికుప్పల బుచ్చయ్య భూమి.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి ఋణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: యాదాద్రి భువనగిరి
తేది: 17.09.2025
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



HINDUJA HOUSING FINANCE
**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.
www.hindujahousingfinanace.com, CIN U65922TN2015PLC10093,

## అనుబంధము-IV స్వాధీనత ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్ఎఫ్ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు ఋణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలిజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా ఋణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్ఎఫ్ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/హామీదారు పేరు/ఋణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ ఇంగె మాధవరావు .....ఋణగ్రహీత, 2. శ్రీమతి ఇంగె మౌనిక .....సహ-ఋణగ్రహీత, ఇంటి నెం. 2-1, చౌళ్ళపల్లి, ఆత్మకూర్, వరంగల్, రూరల్, వరంగల్, తెలంగాణ, ఇండియా - 506342. ఋణ ఖాతా నెంలు. AP-WGL-WRNG-A000000539. | 17.06.2025 రూ. 9,81,555/- | 15.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఎస్.ఆర్.ఓ. పర్కాల్ పరిధిలోని ఆధార్ నెం. 8419 0285 5334, తెలంగాణ-506342, వరంగల్, ఆత్మకూర్ మం॥, చౌళ్ళపల్లి గ్రా॥, 252.88 చ॥గ॥లు లేదా 211.44 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములోని భూమి మరియు ఆర్.సి.సి. భవనము ప్లింత్ ఏరియా 608 చ॥గ॥ల నివాస డోర్ నెం. 2-1 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 30'-0" వెడల్పు బిటి రోడ్డు, పడమర: కె. నాగేశ్వర రావ్ ప్లాటు, ఉత్తరం: కె. నాగేశ్వర్ రావ్ ప్లాటు, దక్షిణం: ఎ. నరేందర్ ఇల్లు. | | |
| 2 | 1. శ్రీ రాజు జక్కుల .....ఋణగ్రహీత, 2. శ్రీమతి సరోజన జక్కుల .....సహ-ఋణగ్రహీత, 3-90, ములుగు, ములుగు, ములుగు, సెమీఅర్బన్, వరంగల్, తెలంగాణ, ఇండియా - 506343. ఋణ ఖాతా నెంలు. AP-WGL-WRNGA000000165. | 17.06.2025 రూ. 6,25,656/- | 15.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): సబ్ రిజిస్ట్రార్ ములుగు మరియు రిజిస్ట్రేషన్ జిల్లా ములుగు పరిధి, వరంగల్ జిల్లా, ములుగు మం॥, ములుగు గ్రామ పంచాయతీ & గ్రా॥ వద్ద 290.00 చ॥గ॥లు లేదా 242.44 చ॥మీ॥ల విస్తీర్ణములో ఉన్న ఖాళీ స్థలంతో పాటు కొత్తగా నిర్మిస్తున్న ఆర్‌సిసి గృహము ఇంటి నెం. 3-90 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: జిపి రోడ్డు, పడమర: జిపి రోడ్డు, ఉత్తరం: బైకాని బాల్‌రాజు భూమి మరియు బ్రదర్స్, దక్షిణం: జక్కుల లింగయ్య భూమి. | | |
| 3 | 1. శ్రీ రేవంత్ జక్కుల .....ఋణగ్రహీత, 2. శ్రీ కోమల జక్కుల .....సహ-ఋణగ్రహీత, 3. శ్రీమతి సునీత ముక్కాల .....2వ సహ-ఋణగ్రహీత, 4-211/1, గొల్లవాడ, ములుగు, ములుగు, వరంగల్, ములుగు, శివాలయం దగ్గర, రూరల్, వరంగల్, తెలంగాణ, ఇండియా - 506343. ఇంకా ఇక్కడ కూడా: 5-83, ఆత్మకూర్, దామెర, వరంగల్, ఆత్మకూర్, శివాలయం దగ్గర, రూరల్, వరంగల్, తెలంగాణ, ఇండియా - 506343. ఋణ ఖాతా నెంలు. AP-WGL-WRNG-A000000033. | 17.06.2025 రూ. 8,52,951/- | 15.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): వరంగల్ జిల్లా, ములుగు మం॥ మరియు గ్రా॥, జయశంకర్ భూపాలపల్లి వద్ద వార్డు నెం. 4లో 220 చ॥గ॥ల విస్తీర్ణములో ఉన్న పాత ఇంటి నెం. 4-104, ఇంటి నెం. 4-211/1 (కొత్తది) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గ్రామ పంచాయతీ రోడ్డు, దక్షిణం: ఇ రవి ఇల్లు, పడమర: ఇ చిన్న సామయ్య భూమి, ఉత్తరం: తనుగుల నవీన్, విజయ్ ప్రకాష్ ల యొక్క ఇల్లు. | | |
| 4 | 1. శ్రీ పెదమల్లి స్వామి .....ఋణగ్రహీత, 2. శ్రీమతి గద్దం గీత .....సహ-ఋణగ్రహీత, ఇంటి నెం. 1-25, ఎల్లిగడ్డ కిస్టాపూర్, సిద్ధిపేట, తెలంగాణ, అర్బన్, సిద్ధిపేట, తెలంగాణ, ఇండియా - 502301. ఇంకా ఇక్కడ కూడా: ప్లాట్ నెం: 311, సర్వే నెంలు. 68, 78, 79, 80, 84, 88, ఆర్ & ఆర్ కాలనీ, సంగాపూర్, గజ్వేల్, సిద్ధిపేట, సిద్ధిపేట, తెలంగాణ, అర్బన్, సిద్ధిపేట, తెలంగాణ, ఇండియా - 502102. ఋణ ఖాతా నెంలు. AP-WGL-SDPH-A000000192. | 17.06.2025 రూ. 15,51,971/- | 16.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): సిద్ధిపేట జిల్లా, గజ్వేల్ మం॥, ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ, గజ్వేల్ టౌన్ లోని గజ్వేల్ (సంగాపూర్), సబ్ బ్లాక్-4తో ఆర్ & ఆర్ కాలనీ వద్ద సర్వే నెం. 68, 78, 79, 80, 84, 88 లలోని భూమి విస్తీర్ణము 250.00 చ॥గ॥లు కలిగిన ప్లాట్ నెం. 311లోని ఖాళీ ప్లాట్ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 314, ఉత్తరం: ప్లాట్ నెం. 312, దక్షిణం: ప్లాట్ నెం. 310. | | |
| 5 | 1. శ్రీ గొల్లెన సంపత్ .....ఋణగ్రహీత, 2. శ్రీమతి గొల్లెన రజిత .....సహ-ఋణగ్రహీత, ఇంటి నెం. 1-55-35, చిన్నకోడూర్, సిద్ధిపేట, హనుమాన్ దేవాలయం దగ్గర, అర్బన్, సిద్ధిపేట, తెలంగాణ, ఇండియా - 502103 ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 2-83-1, మేడిపల్లి, చిన్నకోడూర్, సిద్ధిపేట, 502267, సిద్ధిపేట, రూరల్, సిద్ధిపేట, తెలంగాణ, ఇండియా - 502103. ఋణ ఖాతా నెంలు. AP-WGL-SDPH-A000000150. | 17.06.2025 రూ. 9,66,935/- | 16.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): రిజిస్ట్రార్ సబ్ జిల్లా సిద్ధిపేట (రూరల్) అధికార పరిధి క్రింద, తెలంగాణ రాష్ట్రం, సిద్ధిపేట జిల్లా, చిన్నకోడూర్ మం॥, మేడిపల్లి (జి.పి. & ఆర్/వి) వద్ద 243.00 చ॥గ॥లు లేదా 203.17 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో ఉన్న ఆర్.సి.సి. గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 804.00 చ॥అ॥ల ఆర్.సి.సి. ఇంటి నెం. 2-83/1 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గొల్లెన చంద్రయ్య ఇల్లు, పడమర: నూనె పోచయ్య ఇల్లు, ఉత్తరం: 15 అడుగుల రోడ్డు, దక్షిణం: అల్లెపు మల్లయ్య ఇల్లు. | | |
| 6 | 1. శ్రీ రాజేందర్ గౌడ్ పొన్నం .....ఋణగ్రహీత, 2. శ్రీమతి సుమలత పొన్నం .....సహ-ఋణగ్రహీత, 2-142, నర్సాపూర్, దండేపల్లి, 0, నర్సాపూర్, దండేపల్లి, అర్బన్, దండేపల్లి, తెలంగాణ, ఇండియా - 504206. ఋణ ఖాతా నెంలు. AP-WGL-MHIL-A000000183. | 17.06.2025 రూ. 8,08,380/- | 16.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): మంచిర్యాల జిల్లా, దండేపల్లి మం॥, నర్సాపూర్ గ్రామపంచాయతీ, నర్సాపూర్ గ్రా॥ (కోడ్ నెం. 1931018) వద్ద 242.00 చ॥గ॥లు లేదా 203.68 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో ఉన్న గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 381.37 చ॥అ॥లు & మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా 381.37 చ॥అ॥లు గల ఆర్.సి.సి. గృహము ఇంటి నెం. 2-142 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గాజుల శేకర్ భూమి, పడమర: గాజుల మల్లా గౌడ్ భూమి, ఉత్తరం: గ్రామపంచాయతీ రోడ్డు, దక్షిణం: లక్కం కిష్టయ్య భూమి. | | |
| 7 | 1. శ్రీ ప్రశాంత్ మెసు .....ఋణగ్రహీత, 2. శ్రీమతి పద్మ మేసు .....సహ-ఋణగ్రహీత, 3-16, రాపల్లి, హాజీపూర్, 0, రాపల్లి, హాజీపూర్, అర్బన్, మంచిర్యాల, తెలంగాణ, ఇండియా - 504207 మరియు ఇంకా ఇక్కడ కూడా: 2-47, రాపల్లె, హాజీపూర్, రాపల్లి, హాజీపూర్, మంచిర్యాల్, అర్బన్, మంచిర్యాల్, తెలంగాణ, ఇండియా - 504207. ఋణ ఖాతా నెంలు. AP-WGL-MHIL-A000000110. | 17.06.2025 రూ. 12,51,236/- | 15.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): మంచిర్యాల జిల్లా, హాజీపూర్ మం॥, రాపల్లి గ్రామ పంచాయతీ, రాపల్లి గ్రా॥ వద్ద 244.44 చ॥గ॥లు లేదా 204.37 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో ఉన్న 410.26 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన ఆర్.సి.సి. గృహము ఇంటి నెం. 2-47 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: దాత ప్లాటు, పడమర: మేకల ప్రకాష్ ఇల్లు, ఉత్తరం: సి.సి. రోడ్డు, దక్షిణం: సుంకరి మలియత్ ప్లాటు. | | |
| 8 | 1. శ్రీ మనోహర్ పెద్ది ...ఋణగ్రహీత, 2. శ్రీ పెద్ది శంకర్ శంకర్ ...సహ-ఋణగ్రహీత, ఇంటి నెం. 4-79, హన్మాన్ నగర్, సిద్ధిపేట, అర్బన్, సిద్ధిపేట, తెలంగాణ, ఇండియా - 502103 మరియు ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 4-79/ఎ, సిద్ధిపేట, సిద్ధిపేట, అర్బన్, సిద్ధిపేట, తెలంగాణ, ఇండియా - 502103. ఋణ ఖాతా నెంలు. AP/WGL/KRNR/A000000203. | 17.06.2025 రూ. 12,04,989/- | 15.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): సంగారెడ్డి వద్ద రిజిస్ట్రేషన్ జిల్లా సిద్ధిపేట మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా సిద్ధిపేట (అర్బన్) అధికార పరిధి క్రింద, సిద్ధిపేట జిల్లా, సిద్ధిపేట మం॥ (అర్బన్), సిద్ధిపేట మున్సిపాలిటీ, పాత హనుమాన్ నగర్ జి.పి., నర్సాపురం గ్రా॥ వద్ద సర్వే నెం. 84/1లో 200.00 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 167.22 చ॥మీ॥ల విస్తీర్ణములో ఉన్న ఖాళీ స్థలంలో గల ప్లాట్ నెం. 1లోని 1314 చ॥అ॥ల ఆర్.సి.సి. తో నిర్మించబడిన ఇంటి నెం. 4-87/ఎ (పాతది) మరియు 4-79/ఎ యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సరత జాలం ఖాళీ స్థలం, దక్షిణం: బొడిగె నర్సయ్య ఖాళీ స్థలం, తూర్పు: పి.డబ్ల్యు.డి. రోడ్డు, సిద్ధిపేట నుండి కరీంనగర్ రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 15. లొకేషన్: బ్లాక్ నెం. 4, పి.డబ్ల్యు.డి. రోడ్డు సిద్ధిపేట నుండి కరీంనగర్ రోడ్డు వరకు. | | |
| 9 | 1. శ్రీ దేశపాండి ఆంజనేయులు ...ఋణగ్రహీత, 2. శ్రీమతి దేశపాండి లావణ్య ...సహ-ఋణగ్రహీత, 10-149ఇ, ఎల్లారెడ్డిపేట, 0, ఎల్లారెడ్డిపేట, సెమిఅర్బన్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా - 505303 మరియు ఇంకా ఇక్కడ కూడా: 10-88/ఎ, ఎల్లారెడ్డిపేట, కరీంనగర్, సెమిఅర్బన్, ఎల్లారెడ్డిపేట్, తెలంగాణ, ఇండియా - 505303. ఋణ ఖాతా నెంలు. AP/WGL/KRNR/A000001023. | 10.06.2025 రూ. 18,22,216/- | 15.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయము కరీంనగర్ & సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము సిరిసిల్ల, ఎల్లారెడ్డిపేట గ్రామ పంచాయతీ పరిధి మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా, ఎల్లారెడ్డిపేట గ్రా॥ & మం॥లోని వాటర్ ట్యాంక్ దగ్గర, సర్వే నెం. 51డి లో మొత్తం ఏరియా 111.11 చ॥గ॥లు దానికి సమానమైన 92.90 చ॥మీ॥ల విస్తీర్ణములో ఉన్న 589.57 చ॥అ॥ల ప్లింత్ ఏరియా & ప్రహరి గోడ: 74 అడుగులు గల ఖాళీ స్థలంతో పాటు ఆర్.సి.సి. భవనము గ్రామ పంచాయతీ నెం. 10-149ఇ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గోలిపెల్లి చంద్రా రెడ్డి ఖాళీ స్థలం, పడమర: 12' వెడల్పు ప్రతిపాదిత రోడ్డు, ఉత్తరం: గుర్రం శ్రీకాంత్ భవనము, దక్షిణం: 33' వెడల్పు జి.పి. రోడ్డు. | | |
| 10 | 1. కుమారి బోయిని కనకతార .....ఋణగ్రహీత, 2. శ్రీ బోయిని ఎల్లయ్య .....సహ-ఋణగ్రహీత, ఇంటి నెం. 5-98-3, పోతారం, పోతారం, హుస్నాబాద్, అర్బన్, హుస్నాబాద్, తెలంగాణ, ఇండియా - 505467 మరియు ఇంకా ఇక్కడ కూడా: సర్వే నెం. 7-పి, ప్లాట్ నెం 40, హుస్నాబాద్, కరీంనగర్, అర్బన్, హుస్నాబాద్, తెలంగాణ, ఇండియా - 505467. ఋణ ఖాతా నెంలు. AP-WGL-KRNR-A000000966. | 17.06.2025 రూ. 30,18,557/- | 15.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): సిద్ధిపేట జిల్లా మరియు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము హుస్నాబాద్ అధికార పరిధి, సిద్ధిపేట జిల్లా, హుస్నాబాద్ టౌన్ & మం॥ వద్ద సర్వే నెం. 7/ఎ (ప్లాట్ నెం. 40 భాగము)లో 100 చ॥గ॥లు లేదా 83.16 చ॥మీ॥ల ఏరియా విస్తీర్ణములో ఉన్న గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 500 చ॥అ॥లు, మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా 500 చ॥అ॥లు గల ఆర్.సి.సి. రూఫ్ గృహము డోర్ నెం. 16-16-ఎన్ఎ0002 (ఇంటి నెం. 16-101/2 దగ్గర) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 20 అడుగుల రోడ్డు, పడమర: దున్నపోతుల రాజయ్య ప్లాట్ నెం. 40లోని భాగము, ఉత్తరం: 30 అడుగుల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 39. | | |
| 11 | 1. శ్రీ పిన్నింటి కమలాకర్ రావు .....ఋణగ్రహీత, 2. శ్రీమతి పొత్తునూరి కీర్తన .....సహ-ఋణగ్రహీత, 16-6-51, రామగుండం, తిరుమలనగర్, రామగుండం, గోదావరిఖని, అర్బన్, రామగుండం, తెలంగాణ, ఇండియా - 505208 మరియు ఇంకా ఇక్కడ కూడా: సర్వే నెం. 566/ఎ, ఇంటి నెం.4-2-277/6/ఎ, మెడిపల్లి రెవెన్యూ గ్రా॥, ఎన్‌టిపిసి కాలనీ, రామగుండం, గోదావరిఖని, అర్బన్, రామగుండం, తెలంగాణ, ఇండియా - 505208. ఋణ ఖాతా నెంలు. AP/WGL/KRNR/A000000924. | 10.06.2025 రూ. 15,26,911/- | 15.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): జిల్లా రిజిస్ట్రార్ కరీంనగర్ మరియు సబ్ జిల్లా రిజిస్ట్రేషన్ రామగుండం అధికార పరిధి క్రింద మరియు రామగుండం మున్సిపల్ పరిధిలోని మేడిపల్లి (పిఎం) శివారు, భీమునిపట్నం హిల్ ఏరియా ఎన్‌పిటిసి, బ్లాక్ నెం. 02, వార్డు నెం. 4 వద్ద సర్వే నెం. 566/ఎలో 181.50 చ॥గ॥లు లేదా 151.91 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో ఉన్న 488.12 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన ఆర్‌సిసి రూఫ్ గృమము ఇంటి నెం. 4-2-277/6/ఎ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మల్లయ్య ఖాళీ ప్లాటు, పడమర: గౌలివాడ మల్లయ్య ఇంటి నెం. 5-2-277/6, ఉత్తరం: 18-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: బద్రి భూమయ్య ఖాళీ ప్లాటు. | | |
| 12 | 1. శ్రీ లింగాల లక్ష్మయ్య .....ఋణగ్రహీత, 2. శ్రీమతి లింగాల రామ .....సహ-ఋణగ్రహీత, ఇంటి నెం. 1-71, పోతారం, రేగులపల్లి, పోతారం, కరీంనగర్, రూరల్, బెజ్జంకి, తెలంగాణ, ఇండియా - 505473 మరియు ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 1-78, పోతారం, ఇంటి నెం. 1-77, పోతారం, పోతారం, రూరల్, సిద్ధిపేట, తెలంగాణ, ఇండియా - 505473. ఋణ ఖాతా నెంలు. AP-WGL-KRNR-A000000762. | 17.06.2025 రూ. 14,61,198/- | 15.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి వద్ద రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మెదక్ రూరల్, పోతారం జిపి పరిధి మరియు తెలంగాణ రాష్ట్రం, సిద్ధిపేట జిల్లా, బెజ్జంకి మం॥, పోతారం గ్రా॥ మరియు గ్రామపంచాయతీ వద్ద 277.5 చ॥గ॥లు లేదా 232.01 చ॥మీ॥ల ఏరియా విస్తీర్ణములో ఉన్న ఆర్.సి.సి. & బెంగుళూరు టైల్డ్ ఇంటి నెం. 1-77 & ఇంటి నెం. 1-78 దీనితో జతచేయబడిన స్కెచ్ మ్యాప్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించబడిన మరిన్ని వివరాలు. సరిహద్దులు: తూర్పు: 33-00" వెడల్పు రోడ్డు, పడమర: బోయిని శంకరయ్య ఇంటి నెం. 1-75, ఉత్తరం: లింగాల సాయిలు ఖాళీ స్థలం, దక్షిణం: 12-00" వెడల్పు రోడ్డు. | | |
| 13 | 1. శ్రీ సింగోజి భాస్కర్ ....ఋణగ్రహీత, 2. శ్రీమతి రాదారపు మౌనిక ....సహ-ఋణగ్రహీత, ఇంటి నెం. 6-27, రుద్రారాం, సిరిసిల్ల, రూరల్, సిరిసిల్ల, తెలంగాణ, ఇండియా - 505402 మరియు ఇంకా ఇక్కడ కూడా: సర్వే నెం. 391, ప్లాట్ నెం. 834, ఇంటి నెం. 6-35, రుద్రారాం, ఆర్ & ఆర్ కాలనీ, సిరిసిల్ల, రూరల్, సిరిసిల్ల, తెలంగాణ, ఇండియా - 505402. ఋణ ఖాతా నెంలు. AP/WGL/KRNR/A000000613. | 10.06.2025 రూ. 10,42,499/- | 15.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): జిల్లా రిజిస్ట్రేషన్ కరీంనగర్, సబ్ జిల్లా రిజిస్ట్రేషన్ వేములవాడ అధికార పరిధి క్రింద, ఆర్ & ఆర్ కాలనీ, రుద్రారం జి.పి. పరిధి మరియు తెలంగాణ రాష్ట్రం, రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మం॥, ఆర్ & ఆర్ కాలనీ, రుద్రారం జి.పి. సంకెపల్లి రెవెన్యూ గ్రా॥, ఆర్ & ఆర్ కాలనీ గ్రా॥ & జి.పి., రుద్రారం వద్ద సర్వే నెం. 391లో 242.00 చ॥గ॥లు దానికి సమానమైన (202.00) చ॥అ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 834 లో ఉన్న మొత్తం స్థలంలోని ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా 459.27 చ॥అ॥లు గల ఖాళీ స్థలంలోని ఆర్.సి.సి. రూఫ్ ఇంటి నెం. 6-35 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 833 లోని రాదారపు వెంకటేష్ ఇల్లు, దక్షిణం: ప్లాట్ నెం. 835లోని వంకాయల మల్లయ్య ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: ప్లాట్ నెం.752లోని ఎం. నవీన్ కుమార్ ఇంటి నెం. 5-98. | | |
| 14 | 1. శ్రీ జక్కుల అనిల్ కుమార్ జక్కుల ...ఋణగ్రహీత, 2. కుమారి జక్కుల లక్ష్మి ....సహ-ఋణగ్రహీత, కొండపాక, దుద్దాడ, కొండపాక, సిద్ధిపేట, సిద్ధిపేట, హనుమాన్ దేవాలయం, రూరల్, సిద్ధిపేట, తెలంగాణ, ఇండియా - 502103 మరియు ఇంకా ఇక్కడ కూడా: సర్వే నెం: 774-^1, ప్లాట్ నెం: 52, బిసి కాలనీ, దుద్దెడ గ్రా॥, కొండపాక మం॥, సిద్ధిపేట. తెలంగాణ, పిన్ కోడ్: 502277. దుద్దెడ, బస్టాండ్ దగ్గర, రూరల్, సిద్ధిపేట, తెలంగాణ, ఇండియా - 502277. ఋణ ఖాతా నెంలు. AP-WGL-KRNR-A000000320. | 17.06.2025 రూ. 11,48,032/- | 13.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): సిద్ధిపేట జిల్లా, కొండపాక మం॥, దుద్దేడ గ్రా॥లోని గ్రామపంచాయతీ వద్ద సర్వే నెం. 774/జి1లో 120.00 చ॥గ॥లు లేదా 100.33 చ॥మీ॥ల విస్తీర్ణములో కొత్తగా నిర్మిస్తున్న ఆర్.సి.సి. గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 53, పడమర: ప్లాట్ నెం. 51, ఉత్తరం: ప్లాట్ నెం. 49, దక్షిణం: 18.0 అడుగుల వెడల్పు రోడ్డు. | | |
| 15 | 1. శ్రీ సైదయ్య బందారు ....ఋణగ్రహీత, 2. శ్రీమతి వీర కుమారి బందారు ....సహ-ఋణగ్రహీత, 20-1-167, ధాంసలపురం, ఖమ్మం, మెయిన్ రోడ్, అర్బన్, ఖమ్మం (అర్బన్), తెలంగాణ, ఇండియా - 507003. ఋణ ఖాతా నెంలు. AP-WGL-KMAM-A000000252. | 17.06.2025 రూ. 16,72,549/- | 17.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఖమ్మం జిల్లా మరియు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మం॥, సీతారాంపూర్, అగ్రహారం వద్ద దంసాలపురం రెవెన్యూ సర్వే నెం. 17/సితో 518.76 చ॥గ॥ల స్థలం విస్తీర్ణములో ఉన్న నివాస ఇంటి నెం. 20-1-167 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఎన్. పద్మ ఇల్లు (ఇంటి నెం. 20-1-161) & జె. కిరణ్ దేవ్, పడమర: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్, ఉత్తరం: బి. రామకృష్ణ "సి" షెడ్యూల్ ఆస్తి (ఇంటి నెం. 20-1-168), దక్షిణం: బి. నర్సయ్య "ఎ" షెడ్యూల్ ఆస్తి (ఇంటి నెం. 20-1-165) | | |
| 16 | 1. శ్రీ రాజేష్ కుమార్ అగ్రమల్ల ....ఋణగ్రహీత, 2. శ్రీమతి మణియమ్మ అగ్రమల్ల ....సహ-ఋణగ్రహీత, 6-3-14-ఎ, ఖమ్మం అర్బన్, జెడ్‌పి సెంటర్, మెయిన్ రోడ్, అర్బన్, ఖమ్మం (అర్బన్), తెలంగాణ, ఇండియా - 507001 మరియు ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 6-3-14/1, జెడ్‌పి సెంటర్, అర్బన్, ఖమ్మం (అర్బన్), తెలంగాణ, ఇండియా - 507001. ఋణ ఖాతా నెంలు. AP-WGL-KMAM-A000000239. | 17.06.2025 రూ. 15,76,770/- | 17.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఖమ్మం జిల్లా మరియు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, జమ్మిబండ వద్ద 73.88 చ॥గ॥ల స్థలం విస్తీర్ణములో ఉన్న ఇంటి డోర్ నెం. 6-3-14/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 24"-0" అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: సాహెబ్ స్థలం, తూర్పు: టి. రామా రావ్ ఇల్లు, పడమర: 30"-0" అడుగుల వెడల్పు రోడ్డు. | | |
| 17 | 1. శ్రీ బానోత్ కిరణ్ కుమార్ .....ఋణగ్రహీత, 2. శ్రీమతి కాంతి బానోత్ .....సహ-ఋణగ్రహీత, 3. శ్రీమతి బానోత్ పుష్పలత .....సహ-ఋణగ్రహీత, 2-85-1, రఘునాధపాలెం మం॥, ఖమ్మం రూరల్, మెయిన్ రోడ్, రూరల్, ఖమ్మం, తెలంగాణ, ఇండియా - 507318. ఋణ ఖాతా నెంలు. AP-WGL-KMAM-A000000192. | 17.06.2025 రూ. 9,62,042/- | 17.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఖమ్మం జిల్లా, రఘునంధపాలెం మం॥, వి. వెంకటాయపాలెం గ్రా॥ వద్ద 143.00 చ॥గ॥ల విస్తీర్ణములో ఉన్న ఇంటి నెం. 2-130 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: బి. నవీన్ ఇల్లు, దక్షిణం: బి. కిరణ్ కుమార్ 5 అడుగుల దారి, తూర్పు: జిపి రోడ్డు, పడమర: బి. కుమార్ ఇల్లు. | | |
| 18 | 1. శ్రీ చిలుక రంజిత్ కుమార్ .....ఋణగ్రహీత, 2. శ్రీమతి చిలుకా రూప .....సహ-ఋణగ్రహీత, 8-6-73, 0, నెహ్రూ నగర్, సెమిఅర్బన్, సిరిసిల్ల, తెలంగాణ, ఇండియా - 505301 మరియు ఇంకా ఇక్కడ కూడా: సర్వే నెం. 581, ఇంటి నెం. 7-7-45 & 7-7-46, గాంధీ నగర్, సిరిసిల్ల, గాంధీ నగర్, సిరిసిల్ల, అర్బన్, సిరిసిల్ల, తెలంగాణ, ఇండియా - 505301. ఋణ ఖాతా నెంలు. AP-KRM-VMLD-A000000236. | 17.06.2025 రూ. 23,18,957/- | 15.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయము కరీంనగర్ & సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము సిరిసిల్ల & మున్సిపల్ కౌన్సిల్ పరిధి మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా, సిరిసిల్ల టౌన్ & మం॥లోని గాంధీ నగర్ వద్ద సర్వే నెం. 581లో 49 చ॥గ॥లు దానికి సమానమైన 40.97 చ॥మీ॥లు (ప్లింత్: గ్రౌండ్ ఫ్లోర్ 441 చ॥అ॥లు, మొదటి అంతస్తు 441 చ॥అ॥లు & రెండవ అంతస్తు 441 చ॥అ॥లు) ఏరియా గల జి+2 ఆర్.సి.సి. భవనము మున్సిపల్ నెంలు. 7-7-45 & 7-7-46 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: దొంతుల లక్ష్మి ఇంటి నెం. 7-7-47, దక్షిణం: రోడ్డు, తూర్పు: 45' వెడల్పు రోడ్డు, పడమర: బూర్ల విమల ఇంటి నెం. 7-7-44. | | |
| 19 | 1. శ్రీ మంతెన సందీప్ ....ఋణగ్రహీత, 2. శ్రీమతి కుప్పపల్లి శ్రీవాణి ....సహ-ఋణగ్రహీత, 3. శ్రీ మంతెన మల్లయ్య ....సహ-ఋణగ్రహీత, ఇంటి నెం. 12-67-3, శ్యామ్‌నగర్, మంచిర్యాల, అర్బన్, మంచిర్యాల, తెలంగాణ, ఇండియా - 504303. ఋణ ఖాతా నెంలు. AP-KRM-PDPL-A000000195. | 17.06.2025 రూ. 14,98,575/- | 16.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): తెలంగాణ రాష్ట్రం, రిజిస్ట్రేషన్ జిల్లా ఆదిలాబాద్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మంచిర్యాల, మంచిర్యాల మున్సిపాలిటీ పరిధి, మంచిర్యాల జిల్లా, మంచిర్యాల మం॥, మంచిర్యాల మున్సిపాలిటీ, మంచిర్యాల టౌన్, గర్మిల్ల గ్రా॥, సాయికుంట, బ్లాక్ 22, వార్డు నెం. 22 వద్ద సర్వే నెం. 484/15లో భూమి విస్తీర్ణము: 242.00 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 202.33 చ॥మీ॥లలో ఉన్న ఆర్.సి.సి. రూఫ్ గృహము ఇంటి నెం. 22-67/3 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఆకుల దిలీప్ ప్లాటు, పడమర: 20'-0" వెడల్పు రోడ్డు, ఉత్తరం: తాంద్ర రాయలింగం ప్లాటు, దక్షిణం: సాగె లక్ష్మి మరియు సాగె ఓంకార్ భూమి. | | |
| 20 | 1. శ్రీ బొమ్మక శ్రీనివాస్ .....ఋణగ్రహీత, 2. శ్రీ బొమ్మక సుమలత .....సహ-ఋణగ్రహీత, ఇంటి నెం. 21-4-44/1, శాంతి నగర్, గోదావరికని, అర్బన్, కరీంనగర్ టిడబ్ల్యు, తెలంగాణ, ఇండియా - 505209. ఋణ ఖాతా నెంలు. AP/KRM/PDPL/A000000107. | 10.06.2025 రూ. 9,75,524/- | 16.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా పెద్దపల్లి అధికార పరిధి క్రింద, తెలంగాణ రాష్ట్రం, పెద్దపల్లి జిల్లా, రామగుండం మం॥ మరియు మున్సిపల్ కార్పొరేషన్, జనగాం శివారు, ఎఫ్.సి.ఐ. రోడ్డు, శాంతినగర్ వద్ద సర్వే నెం. 584లో 363 చ॥గ॥లు దానికి సమానమైన 303.51 చ॥మీ॥ల ఏరియా విస్తీర్ణము మరియు ప్లింత్ ఏరియా ఆర్‌సిసి 1135.12 చ॥అ॥లు, ఆర్‌సిసి 44.28 చ॥అ॥లలో టాయిలెట్లు మరియు పోర్టికో రూఫ్ 119.25 చ॥అ॥లు గల ఇంటి నెం. 21-4-44/1 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: సుధ ఖాళీ ప్లాటు, పడమర: రోడ్డు, ఉత్తరం: బి.ఎస్. శర్మ ఇంటి నెం. 21-4-44, దక్షిణం: చెల్పూరి రాయమల్లు ఖాళీ భూమి. | | |

ప్రదేశం: తెలంగాణ, తేది: 18.09.2025, సం/- (అధీకృత అధికారి) - హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# జర్నలిస్టుల పక్షానే ప్రభుత్వం

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**కేసులు ఎత్తివేయాలని ఉపముఖ్యమంత్రికి వినతి**



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 17 (నినాదం):** మా ప్రభుత్వం ఎల్లప్పుడూ జర్నలిస్టుల పక్షానే ఉంటుందని, ఎవరి పైన తప్పుడు కేసులు పెట్ట బోదని జర్నలిస్టులు కూడా తమ విధులను బాధ్యతతో వ్యవహరించాలని ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క అన్నారు. బుధవారం ఖమ్మంలోని ఉపముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో టీయుడబ్ల్యూజే టీజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టి న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ సాంబశివరావు, మరో ఇద్దరు రిపోర్టర్లపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరుతూ వినతి పత్రం అందచేశారు. మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈసందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం పనిచేస్తోందని పేర్కొన్నారు. జర్నలిస్టులపై నమోదు చేయబడిన కేసులపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి న్యాయం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, టీయుడబ్ల్యూజే (ఐజేయు) ఎలక్ట్రాన్ మీడియా జిల్లా అధ్యక్షులు మామిడాల భూపాల్ రావు, ఐజేయు జిల్లా మాజీ అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, టీజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కలవకొలను హరీష్ రాజు, మందుల ఉపేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, పొన్నెబోయిన పానకాలరావు, కిరణ్, నరేష్, బండారు శేఖర్, వెంకటేశ్వర్ రెడ్డి, జీవన్ రెడ్డి, ఉల్లోజు రమేష్, పాషా, జోషేప్ తదితరులు పాల్గొన్నారు.

## దొండపాటి కుటుంబ సభ్యులను ఓదార్చిన బిఆర్ఎస్ నాయకులు



**ఖమ్మం, సెప్టెంబర్ 17(నినాదం):** బిఆర్ఎస్ నాయకుడు దొండపాటి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ నాయకులు ఓదార్చారు. ఖమ్మం గోపాలపురం దొండపాటి సత్యనారాయణఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం వారి దశదిన ఖర్మకు హాజరై నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయ కులు రవికిరణ్, కార్పొరేటర్ కూరాకుల వలరాజు,యూత్ అధ్యక్షులు దేవభక్తిని కిషోర్, గొల్లపూడి హరికృష్ణ, ఎస్టి సెల్ అధ్యక్షులు సురేష్,తాత వెంకటేశ్వర్లు, మోరంపూడి సాయి తదితరులు పాల్గొన్నారు.

## అంధుల పాఠశాల నిర్మాణానికి పక్కా ప్రణాళిక తయారు చేయాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం ప్రతినిధి,సెప్టెంబర్ 17(నినాదం):** అంధుల పాఠశాల నిర్మాణానికి పక్కా ప్రణాళిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అంధులకు స్కూల్ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి జెడ్పీ సీఈఓ.,విద్యా శాఖ అధికా రులతో సమీక్షించారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో అంధులకు పాఠశాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు. అంధులపాఠశాలలో అవసరమైన అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని అన్నారు.టాయిలెట్స్ సమీపంలో ఉండేలా చూడాలని,అంధుల భద్రత దృష్టిలోఉంచుకొని పాఠశాల నిర్మాణం జరగాలని, పాఠశాల్లో అంధులకు విద్యతోపాటు కంప్యూటర్ స్కిల్స్ అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.పాఠశాలల్లో అంధ విద్యార్థులకు అవసరమైన లిపి పాఠ్యాంశ పుస్తకాలు అందుబాటులో పెట్టాలని, పాఠశాలల్లో సెన్సరీ రూమ్, సెన్సరీ గార్డెన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్ నుంచి అంధుల పాఠశాలకు త్రాగునీటికనెక్షన్ అందించాలని, పాఠశాలలో సంప్ నిర్మాణం చేపట్టాలని, మోటార్ ఏర్పాటు చేయాలని అన్నారు. అంధుల పాఠశాలకు విద్యుత్ సరఫరా పనులు పకడ్బందీగా ఎటువంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ఉండాలని అన్నారు. పాఠశాలల్లో వినియోగించే ఫర్నీచర్ అంధులకు ఉపయోగపడేలా ఏర్పాటు చేయాలని,పాఠశాలలో పూర్తి నాణ్యమైన వస్తువులు మాత్రమే వినియోగించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో అంధులు నడిచేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. మలక్ పేట లోని అంధుల పాఠశాలను, దేవనార్ పాఠశాలను అధికారులు సందర్శించి ఖమ్మం జిల్లాలో చిన్న స్థాయిలో అంధుల పాఠశాల నిర్మాణానికి ప్రతిపా దనలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, సి.ఎం.ఓ. ప్రవీణ్ , స్పెషల్ ఎడ్యుకేటర్ రాకేష్, పంచాయతీరాజ్ ఏఈ చిరంజీవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వేం నరేందర్‌రెడ్డిని సత్కరించిన టిఎన్జీవో నాయకులు



**నిజామాబాద్ ప్రతినిధి,సెప్టెంబర్ 17(నినాదం):** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐడిసిఓ కార్యాలయంలో ఏర్పాటుచేసిన అధికారిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేమునరేందర్ రెడ్డిని టీఎన్జీవోస్ పక్షాన సాదరంగా ఆహ్వానించి బొకే అందజేసి,శాలువాతో ఘనంగా సన్మానించారు. బుధవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐడిసిఓ కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో హాజరైన టిఎన్జీఓస్ నేతలు సంస్కృతిక కార్యక్రమాలు తిలకించి, ముఖ్య అతిథులుగా విచ్చేసిన వేము నరేందర్ రెడ్డి, టీఎన్జీవోస్ పక్షాన బొకే అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఉద్యోగుల సమస్యలపై చర్చించిన ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జిఓస్ జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, టిఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ టీఎన్జీవో కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు జాఫర్ హుస్సేన్, జాకిర్ హుస్సేన్, శశికాంత్ రెడ్డి, విశాల్, మారుతి, సునీల్ తదితరులు హాజరయ్యారు.

## ఘనంగా జాతీయ సమీకృత దినోత్సవ వేడుకలు



**ఖమ్మం, సెప్టెంబర్ 17(నినాదం):** దేశ సమైక్యతా దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం జాతీయ జెండా ఎగురవేసిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సెప్టెంబర్ 17 న జాతీయ సమైక్యతా దినోత్సవం వేడుకలు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, నేలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య, పెనుబల్లి మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, జిల్లా నాయకులు గుండాల కృష్ణ, మాజీ గ్రంథాలయ చైర్మన్‌ఖమర్, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, లీగల్ సెల్ బిచ్చాల తిరుమలరావు, గుండ్లపల్లి శేషగిరి రావు, నాయకులు మహమ్మద్ రఫీ, తాజుద్దీన్, బంక మల్లయ్య, కార్పొరేటర్లు షేక్ మక్బూల్, దండ జ్యోతిరెడ్డి, ఉద్యమకారులు పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, దరిపల్లి వీరబాబు, బురాన్, ఆసిఫ్, రాజేష్, గద్దల మరియ కుమారీ, నాయకులు కొల్లు పద్మ, భారతీ, సద్దాం షేక్, ఆరెంపుల వీరభద్రం, చీకటి రాంబాబు, దొండేటి అశ్వినీ కుమార్, వెంకట, వీరేందర్ గౌడ్, షేక్ షకీన, మాధవి, ఉదయ్, కిషన్ నాయక్, నెమలి కిషోర్, మచ్చా నరేందర్ మరియు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్‌డిసిసి బ్యాంకు వైస్ చైర్మన్‌ని పరామర్శించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 17 (నినాదం):** ఎన్ డిసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ నల్ల చంద్రశేఖర్ రెడ్డి మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో మోపాల్ మండలం బోర్గం(పి) గ్రామంలోని చంద్రశేఖర్ రెడ్డి నివాసనికి వెళ్లి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి పరామర్శించి, వారి కుటుంబనికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఎఎంసి చైర్మన్ ముప్పా గంగారెడ్డి, ఫిషరీ చైర్మన్ శ్రీనివాస్, పీసీసీ డెలికేట్ శేఖర్ గౌడ్, బార్సి చైర్మన్ మోహన్ రెడ్డి, మునిపల్లి సాయరెడ్డి, మోపాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిరెడ్డి, అశోక్ తదితరులున్నారు.

# మహిళ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం సంపూర్ణ ఆరోగ్యం

**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లె చిన్నారెడ్డి**





**నాగర్ కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 17( నినాదం):** మహిళల ఆరోగ్య పరిరక్షణకు స్వస్థనారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం, మహిళల సంపూర్ణఆరోగ్యానికి ఎంతో దోహదపడుతుందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు.బుధవారం నాగర్ కర్నూలు జిల్లా ప్రభుత్వ జర్నల్ ఆస్పత్రిలో స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నాగర్ కర్నూలు కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ లతో కలిసి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి జ్యోతిప్రజ్వలనతో మెగా హెల్త్ క్యాంపు ప్రచురణతో లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, గ్రామాల్లో నేటి నుంచి ఈ పథకం ప్రారంభమవుతుందని, అక్టోబరు 2 వరకు ఆరోగ్య శిబిరాలను ఈ కార్యక్రమాలు నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తారని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామ స్వరాజ్యం సాధించే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ, ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తున్నారని, ప్రతిఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రిలోని చికిత్సలు చేయించుకోవాలని, ప్రైవేట్ ఆసుపత్రులకుపోయి అప్పులపాలు కావద్దని ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంతంలో మహిళల ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారపు అలవాట్లను తప్పనిసరిగా మార్చుకోవాలని పూర్వపు రోజుల్లో జొన్న, సజ్జ రాగుల వంటి ఆహార పదార్థాలను ఎక్కువ తీసుకోవడం వల్ల మన పూర్వీకులు ఎంతో ఆరోగ్యంగా ఉండేవారిని, నేటి యువతరం నూడిల్స్ బర్గర్ల వంటి ఆహార అలవాట్లకు బానిసై కుటుంబాలను దెబ్బతీసే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరూ మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. కలెక్టర్ బాధావత్ సంతోష్ మాట్లాడుతూ కుటుంబాన్ని తీర్చిదిద్దడంలో మహిళల పాత్ర కీలకమని, ఆ మహిళ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం ఉన్నత లక్ష్యాలకు చేరుకుం టుందనిపేర్కొన్నారు. మహిళలు, ఆరోగ్యంగా, శారీరకంగా, మానసికంగా స్థిరంగా ఉన్నప్పుడే ఆ కుటుంబం స్థిరంగా బలంగా ఉంటుందని అందుకు అనుకున్నాంగానే మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్‌సూచించారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాయని, ఈ అవకాశాలను మహిళలందరూ సద్వినియోగం చేసుకొని జిల్లాలో ఆరోగ్యవంతమైన మహిళల జీవన స్థితిగతులు కొనసాగించుకునేలా కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా జిల్లాలో నిర్వహించే వైద్య శిబిరాల్లో మహిళలకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో ఈఎన్‌టీ, నేత్ర, రక్తపోటు, మధుమేహం, దంత పరీక్షలతో పాటు నోటి, రొమ్ము ఇతర క్యాన్సర్,రక్తహీనత, టెలిమానస్ సేవలు, గర్భిణులకు ఆరోగ్యం, సికిల్ సెల్ ఎనిమియా తదితర వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే వైద్యులు నిబద్ధతతో పనిచేసే పేద ప్రజలకు సేవలు అందించేందుకు కృషిచేయాలని ఆయన సూచిం చారు. కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే ఇలాంటి కార్యక్ర మాల ద్వారా మహిళల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఉంటుందని, మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ మధ్యప్రదేశ్ ఇండోర్ నుండి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి, డీఎంహెచ్ఓ డాక్టర్ రవి కుమార్, వైద్య సిబ్బంది రోగులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో తెలంగాణ విమోచన దినోత్సవ సంబరాలు








**మణుగూరు సెప్టెంబర్ 17 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో తెలంగాణ విమోచన దినోత్సవ సంబరాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తన క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ విమోచన సందర్భంగా జాతీయ గీతాన్ని ఆలపించారు. మణుగూరు మున్సిపాలిటీ కమిషనర్ ప్రసాదరావు అధ్యక్షతన మున్సిపాలిటీ ఆఫీస్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పర్యావరణ పరిశుభ్రత స్వచ్ఛభారత్ పై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే పట్టణమైన గ్రామమైన దేశమైన స్వచ్ఛభారత్ గా వర్ధిల్లుతుందని ఆయన అన్నారు. ఈ ర్యాలీలో స్థానిక తహసిలార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎం ఓ ఓ వెంకటేశ్వరావు ఆర్ఐ గోపి తదితరులు పాల్గొన్నారు. స్థానిక సింగరేణి కాలరీస్ సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని జి ఎం దుర్గం రామచందర్ తమ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. నిజాం పరిపాలకులకు వ్యతిరేకంగా పోరాడి అనేకమంది ప్రాణాల అర్పించారని వారి ప్రాణ త్యాగానికి ఫలితంగానే విమోచన దినోత్సవం నిర్వహించడం చాలా సంతోషకర విషయమని ఆయన అన్నారు. నిజాం పాలకుల అరాచక పాలనపై పోరాటం చేసిన వీరుల పోరాట స్ఫూర్తి కి గుర్తుగా విమోచన దినోత్సవం నిర్మించడం ప్రజలకు స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం సంబరాలు

**త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి**

**ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు**



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 17 (నినాదం) :** నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ఆయన, జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు. ప్రజాపాలన దినోత్సవం వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. సిద్ధార్థ కళాక్షేత్ర, నవీపేట, కంజర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల బాలికలు, బోర్గాం (పి) ఉన్నత పాఠశాల, డిచ్పల్లి మానవతా సదన్ చిన్నారులు చూడ చక్కని నృత్యాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు చూరగొన్నారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, ఆర్.భూపతి రెడ్డి, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశ వేణు, కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీఎన్జీవో ఆధ్వర్యంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**ప్రజాసేవే నిజమైన బాధ్యత గుంటుపల్లి శ్రీనివాస్**



**ఖమ్మం ప్రతినిధి,సెప్టెంబర్ 17:(నినాదం)** తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్‌ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈరోజు వీడియోస్ కాలనీలోని టీఎన్జీవో భవన్‌లో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావుజాతీయ జెండాను ఆవిష్కరించి, మాట్లాడుతూ1948 సెప్టెంబర్ 17న తెలంగాణ భారత యూనియన్‌లో కలిసిన చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించడం గర్వకారణం అన్నారు. ప్రతి ఉద్యోగి తమ బాధ్యతలను గుర్తెరిగి ప్రజలకు మంచి సేవలు అందించాలని,అందరూ ఐక్యంగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమా లను అట్టడుగువర్గాలకు చేరవేయడంలో కృషి చేయాలిఅనిపేర్కొన్నారు.కార్యక్రమంలో టీఎన్జీవోలు సెంట్రల్ ఫోరం కార్యదర్శి జెడ్.ఎస్. జైపాల్,కోశాధికారి వల్లపు వెంకన్న, ఉపాధ్యక్షులుయర్ర రమేష్, శ్రీధర్‌సింగ్,జాయింట్ సెక్రటరీ తాళ్లూరి శ్రీకాంత్, భూస చంద్ర శేఖర్, నగర శాఖ అధ్యక్షులు ప్రభాకర్ చారి, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, మున్సిపల్ ఫోరం సెక్రటరీ శ్రీనివాసరావు, టీఎన్జీవోలు కార్యవర్గ సభ్యులు అస్లాం, విజయ, నాయకులు శంకర్, అబ్దుల్ ముఖీత్, బుర్రి నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలి

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రవికుమార్ నాయక్**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 17 (నినాదం):**స్వస్తనారి సశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ సహకారంతో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లోని బ్లడ్ బ్యాంక్ నందు నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నాగర్‌కర్నూల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రవికుమార్ నాయక్ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఉషారాణి ప్రారంభించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖఅధికారి డా. రవికుమార్ నాయక్ మాట్లాడుతూ రక్తదానం అనేది అత్యంత పవిత్రమైన సేవ అని మనిషి చేసే దానాల్లో రక్తదానం గొప్పదనం అన్నారు. ఒక్క యూనిట్ రక్తం మూడు ప్రాణాలను కాపాడుతుందని రక్తానికి ప్రత్యామ్నాయం లేదన్నారు రక్తం మనిషి శరీరంలో మాత్రమే ఉత్పత్తి అవుతుందని ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ఒక సామాజిక బాధ్యతగా తీసుకొని ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ప్రమాదాలు, ప్రసవాలు, పెద్ద శస్త్రచికిత్సల సమయంలో రక్తం అత్యవసరం అవుతుందని ఆయా సందర్భాల్లో రక్తదాతల సహాయం అనేక కుటుంబాలను ప్రాణాపాయ స్థితి నుండి కాపాడుతుందన్నారు రక్తదానం చేయడంవల్లరక్తం తీసుకున్నవారికే కాకుండా, ఇచ్చిన వారికి కూడా ఆరోగ్య పరమైన ప్రయోజనాలు కలుగుతాయి అన్నారు రక్తప్రసరణ మెరుగుపడుతుంది,శరీరంలో కొత్త రక్తకణాలు ఉత్పత్తి అవుతాయి రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. యువత రక్తదాన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం వల్ల రక్తం కొరత సమస్య శాశ్వ తంగా దూరమవుతుందన్నారు. ఒక ఆరోగ్య వంతుడైన వ్యక్తి కనీసం సంవత్సరానికి రెండుసార్లు రక్తదానం చేస్తే వేలాది ప్రాణాలను రక్షించవచ్చని రక్తదానం అనేది మనిషి నుంచి మనిషికి ఇచ్చే ఆజీవన బహుమతి.అందుకే రక్తదానం మానవతా ధర్మం అని అన్నారు.స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్‌లో రక్తదాన కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా తీసుకొని, సమాజంలో రక్తదానం అవసరాన్ని విస్తృతంగా తెలియజేస్తూ ప్రతి ఇంటి నుంచి ఒక రక్తదాత ముందుకు వస్తే, మన జిల్లా మాత్రమే కాదు, రాష్ట్రం మొత్తంలో రక్త సమస్య ఉండదని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎమ్.హెచ్.ఓ డా. వెంకట్ దాస్ ఎన్.హెచ్.ఎమ్ డీపీఓ రేనయ్య డిప్యూటీ డెమో గోపాలచారి రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ రమేష్ రెడ్డి, యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్ ఆసుపత్రి పర్యవేక్షణాధి కారులు డా. ప్రశాంత్, డా. శ్రీకాంత్ బ్లడ్ బ్యాంక్ వైద్య అధికారి రెడ్ క్రాస్ సభ్యులు కృష్ణ రావు, శ్రీనివాసులు రాజేశ్వర్ పాల్గొన్నారు.

## అభివృద్ధికి దూరంగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి

**నగరంలోని 1వ డివిజన్‌లో సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**



**ఖమ్మం, సెప్టెంబర్17(నినాదం):** అభివృద్ధికి దూరంగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం నగరపాలక సంస్థ పరిధిలోని 1వ డివిజన్ ఖైకొండాయగూడెంలో సిసి రోడ్ల నిర్మాణ పనులకు, మంత్రి, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి శంఖుస్థాపన చేశారు. మునిసిపల్ సాధారణ నిధులు రూ.133.4 లక్షలతో 6 సిసి రోడ్లు, రూ. 176.1 లక్షలతో 9 సిసి రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు.మంత్రి మాట్లాడుతూ, 1వ డివిజన్‌లోని మారుతి నగర్, బాలాజినగర్‌లలోని 8కాలనీలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ కాలనీల అభివృద్ధి కి పనులు చేపట్టినట్లు తెలిపారు. మళ్లీ వర్షాకాలం వచ్చేలోగా డివిజన్ లో అన్ని సిసి రోడ్లు పూర్తి చేస్తామన్నారు. సిసిరోడ్ల పూర్తి పిదప డ్రెయిన్ల నిర్మాణాలు చేస్తామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగులేకున్నా, ఇచ్చిన ఒక్కొక్క మాటను ప్రజా ప్రభుత్వం అమలుచేస్తుందని, భవిష్యత్తులో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని మంత్రి అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, నగరపాలక సంస్థ డిఇ ధరణి కుమార్, ఏఇ నరేంద్ర తేజ, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 1 టౌన్‌లో జెండా ఆవిష్కరణ



**ఖమ్మం, సెప్టెంబర్ 17(నినాదం):** తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఒకటో పట్టణ అధ్యక్షులు గడిల నరేష్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పాల్గొని ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం నిరంకుశత్వానికి తెరదించి, నిజాం నవాబుల రజాకార్ల పాలనను మెడలు వంచి తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛను అందించిన మహనీయుడు సర్దార్ వల్లభభాయ్ పటేల్ దూరదృష్టి, ధైర్యమే తెలంగాణను భారతమాకౌగిలిలో కలిపింది. సర్దార్ వల్లభభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మంద సరస్వతి, వీరవెల్లి రాజేష్ గుప్తా, బండ్ల రిగాన్ ప్రతాప్, పసుమర్తి సతీష్, పొట్టిమూతి జనార్దన్, సుదర్శన్ మిశ్రా, డీకొండ శ్యామ్, పాలేపు రాము, పొట్టిమూతి వాణి, వెగ్గలం జగదీష్, కడదుల ప్రభాకర్, బాలి బిందు, మామేళ్ల రామకృష్ణ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో మంత్రి తుమ్మల పర్యటన




**దమ్మపేట, సెప్టెంబర్ 16 (నినాదం):** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్థానిక శాసన సభ్యులు జారె ఆదినారాయణతో కలిసి నేడు మండలంలో పర్యటించనున్నారు. ఈ క్రమంలో గండుగులపల్లి గ్రామంలోని ఏకలవ్య పాఠశాలను సందర్శించి అనంతరం బాయ్స్ హాస్టల్ , స్టాఫ్ క్వార్టర్స్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొననున్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు**

**అమరవీరులకు నివాళులర్పించిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి**







**నాగర్ కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 17( నినాదం)** నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలో బుధవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు.పతాకావిష్కరణకు ముందు తెలంగాణ తల్లి, మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ అమర వీరుల స్తూపానికి కూడా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, అదనపు కలెక్టర్లు, అమరేందర్ దేవ సహాయం, కలెక్టరేట్ ఏవో చంద్ర శేఖర్, పత్రికా విలేఖరులు, ఎలక్ట్రానిక్ మీడియా సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతలో విశాఖ అగ్రస్థానం

**పివి ఆర్థిక సంస్కరణలతో ముందడుగు**

**ఐటి రంగంలో భారత్ బలంగా ఉంది**

**వికసిత్ భారత్ లక్ష్యంతో మోడీ కృషి**

**సిఎం చంద్రబాబునాయుడు**





**విశాఖపట్నం, సెప్టెంబర్17(నినాదం):** మహిళల భద్రతలో విశాఖ అగ్రస్థానంలో ఉన్నట్లు ఇటీవల సర్వేలో తేలిందని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. వివిధ వ్యాపార ఆలోచనలతో యువత ముందుకొచ్చిందని అన్నారు. విశాఖలో అద్భుత వాతావరణం ఉందని, సముద్రం, అందమైన కొండలు ఉన్నాయని, అరకు కాఫీ కూడా చాలా ప్రసిద్ధి చెందిందని కొనియాడారు. 1991 లో పివి నరసింహారావు ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చారని, రెండో తరం సంస్కరణలను తాను తీసుకువచ్చానని చెప్పారు. ఎపికి చెందిన ఆర్థిక మంత్రి దేశ పురోగతిలో తన వంతు పాత్ర పోషిస్తున్నారని అన్నారు. సరైన సమయంలో సరైన నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అని ప్రధాని మోడీ 75 వ జన్మదిన శుభాకాంక్షలు చంద్రబాబు తెలియజేశారు. ప్రధాని మోడీ దేశానికి అతి పెద్ద ఆస్తి అని ప్రశంసించారు. గత నాయుకులు టెలికామ్ రంగంలో సంస్కరణలు చేపట్టలేదని, వాజ్ పేయీ హయాంలో టెలికామ్ రంగంలో సంస్కరణలు మొదలయ్యాయని పేర్కొన్నారు. మౌలిక సౌకర్యాల రంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని, ఐటి రంగంలో భారత్ చాలా బలంగా ఉందని అన్నారు. గణితం, ఆంగ్లంలో ముందుండడం కలిసి వస్తోందని చంద్రబాబు స్పష్టం చేశారు. 2047 నాటికి వికసిత్ భారత్ సాధించడానికి, పేదరి కాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కంకణం కట్టుకుని పనిచేస్తున్నారని చంద్రబాబు నాయుడు అన్నారు. స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. ఆబిడ్డల ఆరోగ్యం ఏ విధంగా కాపాడాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. మోదీ 11 ఏళ్ల పాలనలో భారత్‌ను 11వ ఆర్థిక వ్యవస్థ నుంచి నాలుగో ఆర్థిక వ్యవస్థకు తీసుకువచ్చారని... 2047 నాటికి నెంబర్ వన్ గా తయారవుతామని స్పష్టం చేశారు. దేశం అభివృద్ధి చెందాలంటే స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య సమస్యతో కుటుంబం మొత్తం మీద భారం పడుతుందని.. అందుకోసం ప్రతి కుటుంబానికీ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకు వస్తున్నామన్నారు. ఆడబిడ్డలు ఆరోగ్యం కోసం ఈ మెడికల్ క్యాంప్ ప్రారంభించామన్నారు. హెల్తీ వెల్తీ హ్యాపీ సొసైటీ- కోసం పని చేస్తున్నామన్నారు. విశాఖ ప్రజలు మంచి మనషులని చంద్రబాబు కితాబునిచ్చారు. వైజాగ్ సేఫెస్ట్ సిటీ- ఇన్ ఇండియా అని.. దేశంలో మంచి సిటీగా మారుతుందని పేర్కొన్నారు. మహిళలు ప్రతి రోజు ఒక అర గంట .. మన కోసం కేటాయిస్తే ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఆయిల్, షుగర్, ఉప్పు తగ్గిస్తే ఆరోగ్యం బాగుంటుందని తెలి పారు. ఆరోగ్యం కోసం రూ.20వేల కోట్ల ఖర్చు పెడుతున్నా మని.. అందరికీ ఇన్సూరెన్స్ ఇచ్చే కార్యక్రమం చేపడుతున్నామని చెప్పుకొచ్చారు. బిల్‌గేట్ ఫౌండేషన్, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సహకారంతో సంజీవని కార్యక్రమాన్ని ప్రవేశపెడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రాబాబు నాయుడు వెల్లడించారు.

## 15 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు

**చంద్రబాబు కృషి వల్లనే పెట్టుబడుల రాక**

**యూకే బిజినెస్ ఫోరమ్ కార్యక్రమంలో లోకేశ్**



**లండన్, సెప్టెంబర్17 (నినాదం):** స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను చేతల్లో చూపిస్తున్నా మని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. యూకేలో బిజినెస్ ఫోరమ్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం చంద్రబాబు వల్లే 15 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. క్వాంటమ్ వ్యాలీ, డేటా సిటీలతో ఏపీ రూపురేఖలు మారిపోతా యన్నారు. పరిశ్రమల స్థాపనకు ప్రతిబంధకంగా ఉన్న నిబంధనలను సవరిస్తున్నట్లు- వివరించారు. భారతదేశంలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను ఆర్సెలార్ మిత్తల్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు- చేయబోతోంది. నవంబర్‌లో దీని నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. దేశంలో అతిపెద్ద డేటా సెంటర్ త్వరలో విశాఖపట్నానికి రాబోతోంది. టీసీఎస్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలను రాష్ట్రానికి రప్పించేందుకు మేం ఎకరా 99 పైసలకే భూములు ఇచ్చాం. మా వద్ద కొత్తతరం యువ నాయకత్వం ఉంది. మొత్తం శాసనసభలో 50 శాతం తొలిసారి గెలిచినవారున్నారు. మంత్రివర్గంలోని 25 మందిలో 17 మంది కొత్తవారే. వారందరికీ స్టార్టప్ మైండ్‌సెట్ ఉంది. ఆంధ్రప్రదేశ్ ఒక స్టార్టప్ స్టేట్. మేమంతా రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలన్న తపన, పట్టుదలతో పనిచేస్తున్నాం అన్నారు. దక్షిణాసియాలో తొలి 158 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతికి రాబోతోంది. ప్రధాని మోదీ క్వాంటమ్ మిషన్‌ను ముందుండి నడిపించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. దీని ద్వారా అమరావతిలో అద్భుతమైన ఎకో సిస్టమ్ ఏర్పాటు కాబోతోంది. విశాఖలో డేటా సిటీ- నిర్మాణం వల్ల అక్కడ కేబుల్స్ ల్యాండ్ అవుతాయి. ముంబయి కన్నా రెట్టింపు సామర్థంతో 1.5 గిగావాట్ల డేటా సెంటర్స్ విశాఖకు రాబోతున్నాయి. రాబోయే మూడేళ్లలో అవి పూర్తవుతాయి. ఇది ఆరంభం మాత్రమే.. ఇంకా ఎన్నో ప్రతిష్ఠాత్మక సంస్థలతో చర్చలు జరుపుతున్నామని లోకేశ్ వివరించారు.

## నేటినుంచి ఎపి అసెంబ్లీ సమావేశాలు

**అధికారులతో సమీక్షించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు**

**వైకాపా ఎమ్మెల్యేలు సభకు రావాలని సూచన**



**అమరావతి, సెప్టెంబర్17(నినాదం):** రాష్ట్ర నుంచి అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 9:00 గంటలకు శాసనసభ, 10:00 గంటలకు శాసన మండలి సమావేశాలు మొదలవుతాయి. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి చీఫ్ సెక్రటరీ , డీజీపీతో పాటు- ఇతర కీలక అధికారులు హాజరయ్యారు. అసెంబ్లీ సమావేశాలకు పటిష్ట భద్రతపై చర్చించారు. ఉభయ సభలు ప్రశ్నోత్తరాలతో ప్రారంభం కానున్నాయి. ప్రజలకు సంబంధించిన కీలక అంశాలపై సభ్యులు ప్రశ్నలు వేస్తారు. ప్రశ్నోత్తరాల అనంతరం శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ సమావేశమవుతుంది. సీఎస్, డీజీపీ, ఉన్నతాధికారులతో సమీక్ష ముగిసిన అనంతరం సభ్యులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు- చేయాలని అయ్యన్నపాత్రుడు ఆదేశించారు. ఇదిలావుంటే ఎమ్మెల్యేలంతా అసెంబ్లీకి రావాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కోరారు. తమ తమ ప్రాంత సమస్యల పరిష్కారానికి ఇదో సదావకాశంగా ఎమ్మెల్యేలు తీసుకోవాలని సూచించారు. అయ్యన్నపాత్రుడుగా నాకు గౌరవం ఇమ్మనట్లేదు, కానీ సభాపతి స్థానానికి గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత వైసీపీ ఎమ్మెల్యేలకు ఉందని గుర్తుచేశారు. సభకు వస్తే ప్రజా సమస్యలు చర్చించేందుకు అందరికీ అవకాశం కల్పిస్తానన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకుండా తిరగటం మంచిది కాదని హెచ్చరించారు. ఉదయం బీఏసీ సమావేశంలో సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై నిర్ణయిస్తామని పేర్కొన్నారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో సభ్యులకు సమాధానాలు సకాలంలో చేరాలని అధికారుల్ని ఆదేశించి నట్లు అయ్యన్నపాత్రుడు చెప్పారు. అసెంబ్లీ సమావేశాల్లో సభ్యులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు- చేయాలని సూచించారు. ప్రశ్నోత్తరాల్లో సభ్యులకు సమాధానాలు సకాలంలో చేరాలని ఆదేశించారు. వైకాపా ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకుండా తిరగటం మంచిది కాదని స్పీకర్ అన్నారు.

## నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**రాంగ్‌రూట్‌లో వచ్చి కారును ఢీకొన్న టిప్పర్**

**ప్రమాదంలో ఏడుగురు అక్కడికక్కడే మృతి**

**ఘటనపై సిఎం చంద్రబాబు, మంత్రులు దిగ్భ్రాంతి**



**నెల్లూరు, సెప్టెంబర్17(నినాదం):** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సంగం మండలం పెరమన వద్ద జాతీయ రహదారిపై కారును టిప్పర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో చిన్నారి సహా ఏడుగురు మృతిచెందారు. రాంగ్ రూట్‌లో టిప్పర్ వేగంగా వచ్చి కారును ఢీకొట్టి కొద్దిదూరం లాక్కెళ్లింది. టిప్పర్ కిందకు కారు వెళ్లడంతో అందులోని మృతదేహాలు నుజ్జునుజ్జయ్యాయి. కారు నెల్లూరు నుంచి కడప వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు, స్థానికులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతుల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. నెల్లూరు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. సంగం మండలం పెరమన వద్ద ముంబై జాతీయ రహదారిపై ఈఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా దూసుకొచ్చిన ఇసుక టిప్పర్ రాంగ్ రూట్‌లో వెళ్లి కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు అక్కడికక్కడే మృత్యువాతపడ్డారు. కారును ఢీకొట్టి ఆపై కొంత దూరం వరకు టిప్పర్ లాక్కెళ్లింది. దీంతో కారు పూర్తిగా నుజ్జునుజ్జు అయ్యింది. మృతుల్లో నలుగురు పురుషులు, ఇద్దరు మహిళలు, ఒక పాప ఉన్నట్లు- తెలుస్తోంది.సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కారు తాళ్లూరు రాధా పేరుపై రిజిస్ట్రేషన్ అయినట్లు- పోలీసులు గుర్తించారు. మృతులు నెల్లూరు జిల్లా కేంద్రంలోని ముత్తుకూరు గేటు- సమీపంలో గుర్రంవారివీధికి చెందినవారిగా తెలుస్తోంది. మృతుల్లో శేషం శేర(42), శేషం బాలవెంగ(40), తాళ్లూరి రాధా(38), తాళ్లూరి శ్రీనివాసులు (42), తెల్లగుండ్ల లక్ష్మి(40), తెల్లగుండ్ల శ్రీనివాసులు ఉన్నారు. కాగా.. డ్రైవర్ పేరు తెలియాల్సి ఉంది. ఆత్మకూరులో ఒకరిని పరామర్శించేందుకు ప్రభుత్వ వైద్యశాల వద్దకు వెళుతూ ఉండగా ఈ ప్రమాదం జరిగినట్లు- సమాచారం. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.రోడ్డు ప్రమాదంపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆరా తీశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. క్షతగాత్రులకు అత్యవసర వైద్యం అందించాలంటూ మంత్రి ఆదేశాలు జారీ చేశారు. భద్రత చర్యలు చేపట్టాలని రవాణా అధికారులకు మంత్రి సూచనలు చేశారు. నిర్లక్ష్యంగా ఉంటే సహించమని హెచ్చరిస్తూ.. సహాయక చర్యలు తీసుకోవాలని ఫోన్లో అధికారులకు మంత్రి రాంప్రసాద్ ఆదేశించారు. జాతీయ రహదారిపై టిప్పర్ లారీ ఢీకొని పలువురు మరణించిన వార్త తీవ్రంగా కలచివేసిందని మంత్రి మండిపల్లి ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు రోడ్డు ప్రమాద ఘటనపై రాష్ట్ర రోడ్లు- భవనాలు, పెట్టు-బడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. టిప్పర్ - కారు ఢీకొని పలువురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. మృతుల కుటు-ంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటు-ందని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి భరోసా ఇచ్చారు.

## స్టడీ సర్కిళ్ల ద్వారా.. బీసీ అభ్యర్థులకు డీఎస్సీ శిక్షణ

**భవిష్యత్‌లో బీసీ స్టడీ సర్కిళ్లు బలోపేతం**

**బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



**అమరావతి, సెప్టెంబర్17(నినాదం):** బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా బీసీ అభ్యర్థులకు డీఎస్సీ శిక్షణ ఇచ్చామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు. బుధవారం నాడు మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. 1674 మందికి బీసీ స్టడీ సర్కిళ్లలో ఆఫ్ లైన్‌లో, 4770 మందికి ఆన్ లైన్ ద్వారా శిక్షణ ఇచ్చామని తెలిపారు. మొత్తం 6470 మందికి బీసీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇచ్చామన్నారు. డీఎస్సీలో 246 మంది అభ్యర్థులు డీఎస్సీ ద్వారా టీ-చర్లుగా ఎంపికయ్యారన్నారు. బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా సివిల్ సర్వీసెస్, గ్రూప్స్, ఆర్ఆర్బీకి ఉచిత కోచింగ్ ఇచ్చామని చెప్పారు. భవిష్యత్తులో బీసీ స్టడీ సర్కిళ్లు బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. నిరుద్యోగులకు ఉచిత శిక్షణతో ఉద్యోగాలు వచ్చేలా చేసినందుకు బీసీ సంక్షేమ శాఖకు స్కోచ్ అవార్డు వచ్చిందన్నారు. ఈనెల 20న బీసీ వెల్ఫేర్ శాఖ అధికారులు అవార్డు తీసుకోబోతున్నారన్నారు. జాతీయ స్థాయిలో స్కోచ్ అవార్డు రావడం ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నారని మంత్రి వెల్లడించారు.నా పేరుతో మార్ఫింగ్ పెట్టి సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారు. వైసీపీ నేతల చీప్ ట్రిక్స్‌ను చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. నాపై సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులపై పోలీసులకు ఫిర్యాదు చేశా. వైసీపీ నేతలు చీప్‌గా వ్యవహరించడాన్ని ఆపాలన్నారు.. పీపీ విధానంలో ప్రభుత్వం నిర్మిస్తుంటే... ప్రైవేటు-పరం అంటూ దుష్ప్రచారం చేస్తున్నారు. మెడికల్ కళాశాలలపై చర్చించేందుకు మేము సిద్దంగా ఉన్నాం. తిరుమలలో దర్శనాల పేరిట వైసీపీ నేత రోజా అక్రమంగా దందాలన్నీ చర్చించేందుకు సిద్ధం. ఐదేళ్లపాటు- వైసీపీ నేత రోజా చేసిన అవినీతి అక్రమాలపై చర్చకు సిద్ధం. ఈ సారైనా పులివెందుల ఎమ్మెల్యే అసెంబ్లీకి రావాలి. వైసీపీ నేతలంతా కలసి పులివెందుల ఎమ్మెల్యేని అసెంబ్లీకి పంపాలి. పులివెందుల ఎమ్మెల్యే అసెంబ్లీకి వస్తే మాట్లాడేందుకు మైక్ ఇస్తాం. ఏ అంశంపైనా సరే అసెంబ్లీలో చర్చించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. యూరియా, మెడికల్ కళాశాలలు, వివేకా గొడ్డలి వేటు-పై చర్చించేందుకు మేము సిద్ధం. సూపర్ సిక్స్ అమలు చేసి సూపర్ హిట్ చేశాం. మళ్లీ అమరావతి రాజధాని అంటూ మోసం చేసేందుకు వైసీపీ వారు డ్రామా ఆడుతున్నారు. తిరుపతిలో పదేళ్లుగా విగ్రహం అక్కడే ఉందని తెలిసినా వైసీపీ వాళ్లు దుష్ప్రచారం చేస్తున్నారని అంటూ మంత్రి సవిత ఫైర్ అయ్యారు.

## యూరియా కొరత లేకుండా చర్యలు

**ప్రజలు సంతోషంగా ఉన్నా..**

**వైసిపికి కడుపుమంటే**

**మంత్రి కొల్లు రవీంద్ర ఘాటు విమర్శలు**



**అమరావతి, సెప్టెంబర్17(నినాదం):** రైతులకు యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలు ఆదరిస్తున్నారని మీడియా సమావేశంలో వెల్లడించారు. రైతులకు ఎప్పుడు ఇబ్బంది వచ్చినా ఆదుకుంటున్నామన్నారు. ప్రజలంతా సంతోషంగా ఉన్నారని.. కానీ, వైకాపాకు మాత్రం కడుపుమంటగా ఉందని విమర్శించారు. అసత్యాలను ప్రచారం చేయడమే ఆ పార్టీ లక్ష్యంగా పెట్టుకుందని ఆరోపించారు. కులాలు, మతాల పేరుతో రాజకీయ లబ్ధి కోసం యత్నిస్తోందన్నారు. పేర్ని నాని దిగజారుడు రాజకీయాలను ప్రజలంతా గమనిస్తున్నారని చెప్పారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతుల పట్ల జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారని ధ్వజమెత్తారు. రైతాంగం అభివృద్ధిపై చిత్తశుద్ధిలేని జగన్ అబద్ధపు సానుభూతి నటన కనపరుస్తున్నారని మండిపడ్డారు. జగన్ పాలనలో రైతులు కంటతడి పెట్టారని విమర్శించారు.జగన్‌కు పంట మద్దతు ధర విధానం తెలుసా అని ప్రశ్నించారు. రైతులకు అండగా నిలబడటం అంటే డ్రామాలు కాదని, క్షేత్రస్థాయిలో ఫలితాలు చూపించాలని సవాల్ విసిరారు. ఉల్లి, టమాటా రైతుల దీనస్థితి అంటూ జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. రైతుల కష్టాలను నిజంగా పట్టించుకునే హృదయం జగన్‌కి ఉంటే.. తన పాలనలో రైతులను ఎందుకు దోపిడీకి గురి చేశారని మంత్రి ప్రశ్నించారు. రైతుల పట్ల కనీసం చిత్తశుద్ధి లేని జగన్ సానుభూతి నటన కనపరుస్తున్నారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉల్లి, టమాటా రైతుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు- చేసి, మద్దతు ధర చెల్లించిందని గుర్తు చేశారు. మద్దతు ధరలు, రైతుల గురించి మాట్లాడే కనీస అర్హత జగన్‌కు లేదని ఫైర్ అయ్యారు. రైతులకు అండగా నిలబడటం అంటే డ్రామాలు కాదని.. క్షేత్ర స్థాయిలో ఫలితాలు చూపించడమేనని మంత్రి స్పష్టం చేశారు.

## ఏ ముఖం పెట్టుకుని ఈ సంబరాలు బాబూ..

**వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ కుమార్‌రెడ్డి**



**తాడేపల్లి, సెప్టెంబర్17(నినాదం):** ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో ఏ ఒక్కదాన్ని పూర్తిగా అమలు చేయలేని కూటమి ప్రభుత్వం సూపర్ హిట్ పేరుతో విజయోత్సవాలు చేసుకోవడం సిగ్గుచేటని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ కుమార్‌రెడ్డి మండిపడ్డారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. తన అనుభవంతో సంపద సృష్టించి, ప్రజలకు పంచుతానంటూ గొప్పలు చెప్పుకున్న చంద్రబాబు చివరికి ప్రభుత్వ ఆస్తులను అమ్ముకునే దుస్థితికి తన పాలనను తీసుకెళ్లారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రంలో విద్య, వైద్యరంగాల్లో అత్యంత కీలకమైన మార్పులు తీసుకువచ్చేందుకు గత ప్రభుత్వంలో వైఎస్ జగన్ తీసుకువచ్చిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కూడా ప్రైవేటు వ్యక్తులకు ధరాదత్తం చేసేందుకు చంద్రబాబు తెగబడ్డారని, ఇటువంటి సీఎం ఉండటం ప్రజల దురదృష్టమని అన్నారు. ఇంకా ఆయనేమన్నారంటే..

**సూపర్ సిక్స్ అట్టర్ ఫ్లాప్**

అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావొస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా తప్పుడు ప్రకటనలతో కూటమి నాయకులు ప్రజల్ని ఇప్పటికీ తప్పుదోవ పట్టిస్తున్నారు. గత ఐదేళ్ల పాలనలో వైఎస్ జగన్ ఇచ్చిన సంక్షేమ పథకాలను మాత్రమే కాకుండా ఇంకా రెట్టింపు ఇస్తామని 143 హామీలతో నమ్మబలికి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం, ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయకుండానే దాదాపు రూ.2 లక్షల కోట్ల అప్పులు చేశారు. సంక్షేమ పథకాల అమలు విషయంలో ప్రజలు తనని తిట్టుకుంటున్నారని తెలిసి కూడా ఏదో బ్రహ్మాండం బద్దలు కొట్టేసినట్టు చంద్రబాబు 'సూపర్ సిక్స్ సూపర్ హిట్' పేరుతో అనంతపురంలో హడావుడి చేశాడు. సూపర్ సిక్స్‌లో సుఖీభవ పేరుతో రైతులకు పెట్టుబడి సాయం కింద కేంద్రంతో సంబంధం లేకుండా ఏడాదికి రూ.20 వేలు ఇస్తానని హామీఇచ్చాడు. ఈ పథకానికి రూ.10,800 కోట్లు అవసరం అనుకుంటే, గతేడాది ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఈ ఏడాది కేవలం రూ.5 వేలిచ్చి చేతులు దులిపేసుకున్నాడు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3 వేలు ఇస్తామని చెప్పి రెండేళ్లలో ఒక్క రూపాయి కూడా ఇచ్చిన పాపానపోలేదు. ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 చొప్పున ఇస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా 1.80 కోట్ల మంది మహిళలను వంచించాడు. ఆ లెక్కన ఈ పథకం అమలు చేయడానికి ఏడాదికి రూ.32,400 కోట్లు చొప్పున అవసరం అవుతాయి. అమ్మ ఒడి పథకానికి పేరు మార్చి తల్లికి వందనం పేరుతో ఎలాంటి ఆంక్షలు లేకుండా అమలు చేస్తామని చెప్పి, గతేడాది ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఈ ఏడాది మాత్రం అరకొరగా అమలు చేశాడు. ఆఖరుకి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహిళలకు ఫ్రీ బస్సు పథకాన్ని మొదలుపెట్టి కేవలం 5 రకాల బస్సులకే పరిమితం చేసి ఆంక్షలు విధించాడు. దీపం-2 పథకం కింద మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని చెప్పి గతేడాది ఒక్క సిలిండర్ ఇచ్చాడు. ఈ ఏడాది ఒక్క సిలిండర్ కూడా ఇచ్చింది లేదు. ఆ ఆరు సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ కావాలంటే ఏడాదికి రూ.70 వేల కోట్లు కావాలి. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి నేటికి 15 నెలలు గడిచిపోయాయి. వారిచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ అమలు చేయాలంటే దాదాపు రూ. 90 వేల కోట్లు కావాలి. కానీ రూ. 12 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదు. గత వైఎస్సార్‌సీపీ హయాంలో పథకాల లబ్ధిదారుల వివరాలను గ్రామ సచివాలయాల్లోనే ప్రదర్శించేవాళ్లం. ఆ విధంగానే ఆయా గ్రామాల్లో ఏ పథకానికి ఎంతెంత ఖర్చు చేశారో ఆ వివరాలు గ్రామ సచివాలయాల్లో ప్రదర్శించే దమ్ము చంద్రబాబుకి ఉందా?

50 ఏళ్లు దాటిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీలకు పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చాడు. ఆ ఊసే ఎత్తడం లేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఒక్క కొత్త పింఛన్ ఇవ్వకపోగా 15 నెలల్లో దాదాపు 5 లక్షల పింఛన్లు పీకేశాడు. ఇది కాకుండా మరో 7 నుంచి 10 లక్షల మంది పింఛన్లకు అర్హులై ఉండి దరఖాస్తు చేసుకున్నా వారికి పింఛన్లు మంజూరు చేయడం లేదు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద దాదాపు రూ.6400 కోట్లు చెల్లించాల్సి ఉంది. పీజుల కోసం కాలేజీలు విద్యార్థులను వేధిస్తున్నా పట్టించుకున్న పాపానపోవడం లేదు.

**ప్రభుత్వం దగ్గర రూ. 4500 కోట్లు లేవా?**

నాలుగోసారి ముఖ్యమంత్రిగా పనిచేస్తున్న చంద్రబాబు రాష్ట్రానికి ఒక్క మెడికల్ కాలేజి కూడా తీసుకురాలేదు. వైయస్ జగన్ తీసుకొచ్చిన 17 మెడికల్ కాలేజీలను మాత్రం కుట్ర పూరితంగా ప్రైవేటుపరం చేసి పేదలకు దూరం చేస్తున్నాడు. పేదలకు ఉచితంగా సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలందించాలని వైఎస్ జగన్ కోరుకుంటే చంద్రబాబు మాత్రం పప్పుబెల్లాలకు తన వారికి ధారాదత్తం చేసేస్తున్నాడు. వైఎస్ జగన్ ప్రణాళిక ప్రకారం 17 మెడికల్ కాలేజీలు పూర్తయితే 2550 మెడికల్ సీట్లు వచ్చేవి. కానీ మెడికల్ కాలేజీల నిర్మాణ పనులను ఏడాది కాలంగా ఆపేసి, సేఫ్ క్లోజ్ పేరుతో వాటిని మూసేశాడు. డాక్టర్లు కావాలనుకునే పేద విద్యార్థుల కలను చిదిమేశాడు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికే 5 మెడికల్ కాలేజీలు నంద్యాల, ఏలూరు, మచిలీపట్నం, విజయనగరం, రాజమండ్రిలో పూర్తయి క్లాసులు జరుగుతున్నాయి. రెండో విడతలో పాడేరులో 50 సీట్లతో క్లాసులు జరుగుతున్నాయి. వైయస్ జగన్ మీద కోపంతో పులివెందుల మెడికల్ కాలేజీకి సీట్లు వద్దంటూ నేషనల్ మెడికల్ కౌన్సిల్ కి లేఖ రాసిన దుర్మార్గుడు చంద్రబాబు. వాస్తవ పరిస్థితులు ఇలా ఉంటే అసలు పనులే జరగలేదంటూ పిల్లర్ల దశలో ఉన్న భవనాల వద్దకు పోయి వీడియోలు తీసి దుష్ప్రచారం చేస్తున్నారు.

## భార్యపై భర్త దాడి : మహిళా కమిషన్ సీరియస్

**అమరావతి, సెప్టెంబర్17(నినాదం):** ప్రకాశం జిల్లాలో భార్యపై భర్త పైశాచిక దాడిని రాష్ట్ర మహిళా కమిషన్ ఖండించింది. తర్లుపాడు మండలం కలుజువ్వలపాడు ఎస్టీ కాలనీలో జరిగిన ఘటనను తీవ్రంగా పరిగణించింది. ఇలాంటి దురాగతాలను సమూలంగా నిర్మూలించాలని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. ఈ ఘటనను సుమోటోగా తీసుకోవాలని అధికారులను ఆమె ఆదేశించారు. మహిళలపై దౌర్జన్యాలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలన్నారు.

## మిథున్ రెడ్డిని కస్టడీకి అప్పగించండి

**పిటిషన్ దాఖలు చేసిన సిట్**



**అమరావతి, సెప్టెంబర్17(నినాదం):** ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో ఏ4, ఎంపి మిథున్ రెడ్డిని తమ కస్టడీకి అప్పగించాలంటూ బుధవారం కోర్టులో ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో విచారించేందుకు ఎంపీ మిథున్ రెడ్డిని తమకు ఐదు రోజుల పాటు- అప్పగించాలంటూ సిట్ పిటిషన్ దాఖలు చేసింది. అయితే మద్యం కుంభకోణంలో అరెస్టయిన ఎంపీ మిథున్ రెడ్డి ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న సంగతి తెలిసిందే. మరోవైపు ఇదే కేసులో నిందితులుగా ఉన్న ఐఏఎస్ విశాంత్రి అధికారి ధనుంజయ్ రెడ్డి, వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డిలతోపాటు- గోవిందప్ప బాలాజీలకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఇక ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి మాత్రం బెయిల్ మంజూరు కాలేదు. అలాగే ఎంపీగా ఉన్న తాను.. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తన ఓటు- హక్కు వినియోగించుకోవాలంటూ బెయిల్ కోసం మిథున్ రెడ్డి కోర్టును ఆశ్రయించారు. దీంతో ఆయనకు సైతం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు- హక్కు వినియోగించుకుని.. సెప్టెంబర్ 11వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు రాజమండ్రి సెంట్రల్ జైలులో లొంగిపోవాలంటూ ఎంపీ మిథున్ రెడ్డికి కోర్టు స్పష్టం చేసింది. ఇంకో వైపు మద్యం కుంభకోణంలో భాగంగా భారీగా నగదుతోపాటు- ఆస్తులను సైతం ప్రభుత్వ అధికారులు జప్తు చేసిన సంగతి తెలిసిందే.

## తెలంగాణ పోరాటానికి చరిత్రలో ప్రత్యేకస్థానం

**విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పవన్‌కళ్యాణ్**

**అమరావతి, సెప్టెంబర్17(నినాదం):** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నారు జనసేన అధినేత, ఆంధప్రదేశ్ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.. తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. భారత దేశం 1947 ఆగస్టు 15న స్వాతంత్య్ర పొందినా.. ఆ ఫలాలు పొందటానికి తెలంగాణ ప్రజలకు మరో 13 నెలలు సమయంపట్టిందని గుర్తుచేశారు.. నిజాం నిరంకుశ పాలనపై భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో సాగిన పోలీస్ యాక్షన్ మూలంగా తెలంగాణకు స్వేచ్ఛ దక్కి విమోచన కలిగిందని చెప్పుకొచ్చారు.. ఈ రోజు తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు పవన్ కల్యాణ్... ఇక, నిజాం ఏలుబడిలో రజాకార్లు ఊళ్ల వీరీదపడి సాగించిన అకృత్యాల వల్ల ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండాపోయింది.. దానికి వ్యతిరేకంగా.. రజాకార్లపై రైతాంగం చేసిన సాయుధ పోరాటానికి చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నారు పవన్ కల్యాణ్.. రజాకార్లు చెలరేగిన తీరు, వారికి నాయకత్వం వహించిన కాసీమ్ రజ్వీ.. ఢిల్లీ ఎర్రకోటపై అసఫ్ జాహీ పతాకాన్ని ఎగురవేస్తానని విర్రవీగిన విధానం... వల్లభాయ్ పటేల్ ఏ విధంగా కట్టడి చేసింది.. ఈ తరానికి తెలియచేయాల్సిన అవసరం ఉందన్నారు.. నిజాం పాలనపై రైతులు, సామాన్య ప్రజలు చేసిన పోరాటం తాలూకు స్ఫూర్తి నేటి తరంలోనూ ఉందన్నారు.. తెలంగాణ ప్రాంతం అభివృద్ధిలో మరింత ముందుకు వెళ్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను అని పేర్కొన్నారు జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్..

## అసైన్డ్ భూములు ఇచ్చిన రైతులకు ఊరట

**పట్టా పేరుతో ప్లాట్లు**

**కేటాయిస్తూ జివో జారీ**

**అమరావతి, సెప్టెంబర్17(నినాదం):** ఏపీ రాజధాని నగర నిర్మాణం కోసం అసైన్డ్ భూములు ఇచ్చిన రైతులకు ఊరట కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ల్యాండ్ పూలింగ్‌లో అసైన్డ్ భూములు అప్పగించిన రైతులకు ఇచ్చే రిటర్నబుల్ ప్లాట్లను అసైన్డ్ కాకుండా పట్టా పేరుతో జారీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. రిటర్నబుల్ ప్లాట్లలో అసైన్డ్ అని ఉండటంతో అవి అమ్ముడుపోవడం లేదని రైతులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఇటీవల జరిగిన మంత్రివర్గం సమావేశంలో ఈ అంశంపై చర్చించిన సీఎం చంద్రబాబు.. రైతులందరికీ పట్టా పేరిట ప్లాట్లు- ఇవ్వాలని నిర్ణయించారు. దీంతో అవసరమైన మార్పులు చేస్తూ పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ జీవో జారీ చేశారు.

# గవర్నర్ వ్యవస్థ రద్దు చేయడం మేలు !

సంపాదకీయం

ఇటీవల సుప్రీంకోర్టు పలు సందర్భాల్లో గవర్నర్ల తీరుపై అసహనం వ్యక్తం చేసింది. వారు రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారని పలు రాష్ట్రాల సిఎంలు కూడా అభ్యంతరాలు తెలిపారు. అలాంటి ఉదాహరణలు మన కళ్లముందు అనేకం ఉన్నాయి. ఇవన్నీకూడా కాంగ్రెస్ హయాంలోనే ఎక్కువగా జరిగాయి. కేరళలో నంబూద్రిపాద్ ప్రభుత్వం రద్దుతో మొదలైన రగడ వివిధ రూపాల్లో సాగుతోంది. మొన్నటికి మొన్న తమిళనాడు గవర్నర్ రవి వ్యవహారంతో పరాకాష్టకు చేరి సుప్రీం మందలించే వరకు వెళ్లింది. ఈ క్రమంలో దేశానికి భారంగా మారిన ఈ వ్యవస్థనురద్దు చేసుకోవడం మంచిదే. మారుతున్న కాలం, అవసరాలకు అనుగుణంగా రాజ్యాంగ సవరణలు చేసుకుంటున్న మనం ఇప్పుడు గవర్నర్ వ్యవస్థను రద్దు చేసుకోవడం ఉత్తమం. దీంతో ఖజానాలపై భారం కూడా తగ్గుతుంది. అనేక రాష్ట్రాల్లో గవర్నర్లు కేంద్రంలోని అధికార పార్టీకి అనుకూలంగా రాజకీయాలు చేస్తున్న తీరు వ్యవస్థను నిర్వీర్య పరిచేలా ఉన్నాయి. బెంగాల్లో తీవ్ర వివాదానికి గురైన ధన్‌కడ్ ఉపరాష్ట్రపతి అయ్యారు. ఇప్పుడాయన రాజీనామా కూడా చేశారు. గతంలో తెలంగాణ గవర్నర్ తమిళ సై కూడా రాజకీయాలతో కాలక్షేపం చేస్తున్నారు. కేరళ గవర్నర్‌గా అరీఫ్ మహ్మద్ పరిస్థితి కూడా ఇంచుమించుగా ఇలాగే ఉండేది. కేరళలో నంబూద్రిపాద్ సిఎంగా ఉన్న సమయం నుంచి అనేక రాష్ట్రాల్లో గవర్నర్ల వ్యవస్థను కాంగ్రెస్ భ్రష్టుపట్టించింది. యూపిలో గతంలో జగదాంబికాపాల్‌ను సీట్లో కూర్చుండబెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమే. ఉమ్మడి ఎపిలో గవర్నర్ రామ్‌లాల్ ఆనాటి సిఎం ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించి ఛీత్కారానికి గురయ్యారు. ఉమ్మడి ఎపిలో నాదెండ్ల భాస్కర్ రావును సిఎం చేయడం కోసం గవర్నర్ రామ్‌లాల్ ఎలా వ్యవహరించారో చెప్పాలి.అన్యాయంగా ఎన్టీఆర్‌ను పదవీచ్యు తుడిని చేస్తే వందిమాగధుల్లా కమ్యూనిస్టులు వ్యవహరించారు. బాబును భుజాని కెత్తుకున్నారు. ఆనాటి గవర్నర్ కృష్ణకాంత్ తీరును ఎందుకు తప్పుపట్టలేక పోయారో చెప్పలేదు. కనీసం పశ్చాత్తాపం కూడా ప్రకటించలేదు. ఎందుకు ఎన్టీఆర్‌ను ఆనాడు పదవీచ్యుతిడిని చేశారో చెప్పాలి. అలాగే ఎన్టీఆర్‌ను బర్తరఫ్ చేసి చంద్రబాబును ఎందుకు సిఎం చేశారో, అందుకు కమ్యూనిస్టులు ఎందుకు వత్తాసు పలికారో చెప్పాలి. ఆనాడు విలువలు మరచిపోయిన నేతలు విలువల గురించి మాట్లాడుతున్నారు. ప్రధానంగా బిజెపి కేంద్రంలో అధికారంలో ఉండడం, రాజకీయ నేపథ్యం కలిగిన వారు గవర్నర్లుగా ఉండడం వివాదాలకు కారణం అవుతోంది. అయితే ఇది కాంగ్రెస్ హయాంలోనే పురుడు పోసుకుంది. గవర్నర్ వ్యవస్థను భ్రష్టు పట్టించిందే కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు దానిని బిజెపి కూడా కొనసాగిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా పలువురు నేతలు గవర్నర్ వ్యవస్థపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దానిని తొలగిం చాలన్న డిమాండ్ చేస్తున్నారు. సుప్రీం కోర్టు కూడా బిల్లుల ఆమోదంలో గవర్నర్ల పాత్రను తప్పుపట్టింది. వారు బిల్లులను తొక్కిపెట్టి ఇష్టానుసారంగా వ్యవహరించడం పై ఆగ్రహం వ్యక్తం చేసింది. నిజానికి దివంగత సిఎం ఎన్టీఆర్ ఆనాడే గవర్నర్ వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించారు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నేటికీ అదే పరిస్థితి కొనసాగుతోంది. ఈ క్రమంలో మోడీ రాజకీయ సంస్కరణలపైనా దృష్టి సారించాల్సి ఉంది. ప్రధానంగా గవర్నర్ వ్యవస్థపై దృష్టి సారించాలి. ఎందుకంటే ఇది దేశానికి ఆర్థిక భారంగా మారింది. ప్రజల సొమ్ముతో ఈ వ్యవస్థ వల్ల ఏటా వందల కోట్ల రూపాయలు వృధా అవుతు న్నాయి. జీతభత్యాలు, పర్యటనలు తదితర ఖర్చులు తడిసి మోపెడు అవుతున్నాయి. దీనికితోడు రాజకీయాలకు రాజ్‌భవన్‌లు వేదికగా మారుతున్నాయి. అలాగే రాజకీయ పునరావాస కేంద్రాలకు కారణమవుతున్నాయి. పదవులు దక్కని వారంతగా గవర్నర్లుగా మారుతు న్నారు. అందువల్ల తక్షణం దీనిని రద్దు చేస్తే దేశానికి, ఆర్థిక రంగానికి మేలు చేసిన వారు అవుతారు. ఏ విధంగా గవర్నర్ వ్యస్థను ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిర పరిచారో చూశాం. గవర్నర్ల వ్యవస్థ అనవసరమని అనుకుంటున్న తరుణంలో వారంతా రాజ్యాంగ విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు. గవర్నర్ల వ్యవస్థను రద్దు చేయాల్సిన అవసరం ఉందని ఇటీవలి వరుస ఘటనలు రుజువు చేస్తున్నాయి. ఇన్నాళ్లూ కాంగ్రెస్ పార్టీ గవర్నర్ల వ్యవస్థను అపహాస్యం చేసింది. ఇష్టారాజ్యంగా వాడుకుంది. రాజ్‌భవన్లను ఆయా రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయాలుగా వాడుకుంది. అలాంటి కాంగ్రెస్ పార్టీ ఇవాళ విలువలు, రాజ్యాంగం గురించి మాట్లాడడం విడ్డూరం కాక మరోటి కాదు. వ్యవస్థలను నిర్వీర్యం చేసి, రాజ్యాంగాన్ని అపహస్యం చేసిన పార్టీగా కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోయింది. అది చేసిన పాపాలకు దానిని ఎన్నిసార్లు పాతరేసినా పరిహారం తీరదు. మోడీ నేతృత్వంలోని బిజెపి కూడా కాంగ్రెస్ బాటలోనే నడవదన్న సంకేతాలు ఇచ్చినా, రాష్ట్రాల్లో పట్టుకోసం గవర్నర్లను వాడుకుంటోంది. అలాంటప్పుడు ఓ పక్కా వ్యవస్థను నిర్మించుకోవాల్సి ఉంది. రాజ్యాంగంలో మార్పులు చేసుకుని సక్రమంగా నడుచుకుని కోర్టుల ప్రమేయం లేకుండా సాగాలి. అధికార సాధనే తప్ప, ప్రజల బాగోగులు ఏమాత్రం పట్టని నేతలు, పార్టీలు అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం పరిహాసమయ్యే తీరుకు అనేక ఉదాహరణలు ఉన్నాయి. కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య సంధానకర్తలుగా నిలిచి సమాఖ్య వ్యవస్థ బలపడేలా చూడాల్సిన గవర్నర్ల వ్యవస్థను స్వార్థ ప్రయోజనాల కోసం పాలక పార్టీలు బలి చేసిన తీరును దేశ ప్రజానీకం అసహ్యించుకుంటోంది. గతంలో మణిపూర్, గోవా, మేఘాలయల్లోఅత్యధిక సీట్లను పొందిన పార్టీలను కాదని అడ్డదోవన బిజెపి అధికారాన్ని చేజిక్కించుకుంది. ఇప్పుడదే విధానం అమలు చేయాలని అంటున్న వారు గతంలో ఎలా నడిచారన్నది చూసుకోవడం లేదు. నరేంద్రమోడీ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత కొన్ని సందర్భాల్లో కాంగ్రెస్ గతంలో అనుసరించిన విధానాలనే పాటిస్తున్నారు. ఎప్పటికి ఏది అవసరమో దానిని ఆచరిస్తున్నారు. కాంగ్రెస్ లాగానే తన అస్మదీయులను, తాబేదార్లను అనేక రాష్ట్రాలకు గవర్నర్లుగా నియమించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా పని చేసిన వారు గవర్నర్లుగా నియమితులై ఆ పార్టీకి అనుకూలంగా రాజకీయాలు నెరిపారు. అవన్నీ మరచిపోయి ఇప్పుడు విమర్శలు చేసే వారు గతాన్ని తవ్వితీయాలి. గతమంతా కరెక్టా కాదా అన్న వివేచన లేకుండా ఇప్పుడు జరిగిందే తప్పు అని అనడానికి లేదు. నిజానికి ఇదంతా వ్యవస్థీ కృతంగా ఉన్న లోపం. దీనిపై చర్చించాలి. రాజ్యాంగంలో మార్పులు చేసుకోవాలి. మొత్తంగా ఆరోవేలుగా ఉన్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ఒక్కటే పరిష్కారం కాగలదు. అందుకు ఇదే తగిన సమయం. ప్రజలకు కూడా అక్కర్లేని గవర్నర్ వ్యవస్థ ఉన్నా ఒక్కటే..లేకున్నా ఒక్కటే అని గుర్తించాలి.

# 140 కోట్ల మందికి ప్రయోజనం కలిగేలా జిఎస్టీ

**జిఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతికి ఊరట**
**ముఖ్యంగా వ్యవసాయరంగంపై భారీ ఓదార్పు**
**ఉప్పులు, పప్పులు,సబ్బులవంటి నిత్యావసరాల ధరలు తగ్గుదల**
**కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ వెల్లడి**



**విశాఖపట్నం, నినాదం:**

దేశంలోని 140 కోట్ల మందికి వర్తించే విధంగా జీఎస్టీపై పెద్ద నిర్ణయం తీసుకున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు ఈనెల 22 నుంచి అమల్లోకి వస్తాయని చెప్పారు. విశాఖపట్నంలోని మధురవాడలో జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన సమావేశంలో నిర్మలా సీతారామన్ మాట్లాడారు. ప్రధానంగా వ్యవసాయరంగానికి ఎంతో మేలు చేకూర నుందని అన్నారు. రైతులకు మేలు చేసే విషయంలో నష్టమైనా ఫర్వాలేదని ప్రధాని మోడీ పట్టుబట్టారని అన్నారు. ఇప్పటికే అనేక రంగాల్లో జీఎస్టీ ప్రయోజనాలు చేకూరాయి. నాలుగు శ్లాబ్‌ల నుంచి రెండు శ్లాబ్‌లకు తగ్గించాం. 12 శాతంలో ఉండే వస్తువులు దాదాపు 99 శాతం 5 శాతం శ్లాబ్ పరిధిలోకి తీసుకొచ్చాం. 28 శాతం శ్లాబ్‌లో ఉండే సిమెంట్ సహా 90 శాతం వస్తువులు 18 శాతం శ్లాబ్ పరిధిలోకి తెచ్చాం. 2017కు ముందు 17 రకాల పన్నులు ఉండేవి.. వాటిపై 8 సెస్సులు కూడా ఉండేవి. ఉదాహరణకు 2017కు ముందు సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేది. అన్నింటినీ కలిపి దేశవ్యాప్తంగా ఒకే పన్ను.. నాలుగు శ్లాబ్‌ల రూపంలో తీసుకొచ్చిందే జీఎస్టీ అని అన్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ద్వారా రూ.7.19లక్షల కోట్ల ఆదాయం వచ్చింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.22.08 లక్షల కోట్ల ఆదాయం లభించింది. ప్రజలపై భారం తగ్గించేందుకే జీఎస్టీ తీసుకొచ్చాం. పాలు, పెరుగు సహా పలు నిత్యావసరాలను 5 శాతం శ్లాబ్ నుంచి సున్నా శాతానికి తీసుకొచ్చాం. మధ్యతరగతికి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నాం. కారు, ఫ్రిజ్, ఏసీని 28 శాతం నుంచి 18 శాతానికి తీసుకొచ్చాం. ఆత్మనిర్భర్ భారత్‌కు జీఎస్టీ నూతన సంస్కరణలు పెద్ద ఊతం. మహిళల ఆరోగ్యం కోసం శానిటరీ న్యాప్‌కిన్స్‌పై పన్నును సున్నా చేశాం. యూపీఏ ప్రభుత్వంలో 30 శాతం ఉన్న వస్తువులను ఇప్పుడు 5 శాతానికి తెచ్చాం. సరళతరమైన పన్ను విధానాన్ని తీసుకురాలేని వాళ్లు ఇప్పుడు విమర్శలు చేస్తారా? గతంలో 65 లక్షల మంది పన్ను చెల్లింపుదారులు ఉండేవాళ్లు. ఈ 8 ఏళ్లలో ఆ సంఖ్య 1.51 కోట్లకు చేరిందని నిర్మలా సీతారామన్ వివరించారు. ఇప్పటికే అనేక రంగాల్లో జిఎస్టి ప్రయోజనాలు చేకూరాయని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. జిఎస్టి స్లాబులను నాలుగు నుంచి రెండుకు తగ్గించామని అన్నారు.అన్నింటినీ కలిపి ఒకే పన్ను, నాలుగు స్లాబ్ లుగా తీసుకొచ్చిందే జిఎస్టి అని తెలియజేశారు. 2017 కు ముందు సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేదని, 2017 కు ముందు 65 లక్షల మంది పన్ను చెల్లించే వారని అన్నారు. ఈ 8 ఏళ్లలో పన్ను చెల్లింపు దారులు 1.51 కోట్లకు చేరారని, 2018 లో జిఎస్టి ద్వారా రూ. 7.19 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని కొనియాడారు. 2025 లో జిఎస్టి ద్వారా రూ. 22.08 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని, ప్రజలపై భారం తగ్గించేందుకే జిఎస్టి తీసుకొచ్చామని అన్నారు. వెన్న, నెయ్యి, వంటపాత్రలను 12 నుంచి 5 శాతానికి, పప్పులు, చింతపండు, ఉప్పును తెచ్చామని, హెయిర్ ఆయిల్, షాంపును 18 నుంచి 5 శాతానికి తీసుకొచ్చామని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. మధ్యతరగతి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నామని, కారు, ఫ్రిజ్, ఎసిని 28 శాతానికి తీసుకొచ్చామని చెప్పారు. మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మార్పులు చేశామని, పురుగులమందులు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను దృష్టిలో పెట్టు-కున్నామని అన్నారు. సులభమైన పన్ను విధానం తేలేని వారు ఇప్పుడు మమ్మల్ని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. యూపిఎ హయాంలో 30 శాతం పన్ను ఉన్న వాటిని 5 శాతానికి తెచ్చామని, మహిళల శానిటరీ న్యాప్‌కిన్స్ పై పూర్తిగా పన్ను తొలగించామని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. నవరాత్రులు ప్రారంభం నుంచే కొత్త జీఎస్టీ విధానం పని చేస్తుంది అని తెలియజేసింది. విస్తృతమైన ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు అమలు చేయడం జరుగుతుంది అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడిరచింది. గబ్బర్ సింగ్ ట్యాక్స్ అని అక్షేపించినా వినియోగదారులకు అంతిమంగా మేలు జరుగుతుంది.. వన్ నేషన్- వన్ ట్యాక్స్ విధానానికి జీఎస్టీ కౌన్సిల్ ఫెడరల్ వ్యవస్థగా మారింది.. న్యూజెన్ ట్యాక్స్ వల్ల రెండ లక్షల కోట్ల వరకు ప్రజల చేతుల్లో నగదు ఉంటుంది.. పప్పులు, ఉప్పులు సహా అన్నీ 5 శాతం పరిధిలోకి వచ్చేశాయ్ అని వెల్లడిరచింది. స్థూలంగా మధ్య తరగతికి మేలు చేసే విధంగా రూపొందించాం.. పేద, మధ్య తరగతి, రైతులు, దేశానికి ఉపయోగమైన సెక్టార్స్ ను పిల్లర్స్ గా పెట్టు-కుని జీఎస్టీ రూపకల్పన జరిగింది అని కేంద్ర ఆర్థిక మంత్రి సీతారామన్ పేర్కొనింది. ఇక, 144 వందే భారత్ రైళ్లు, 60 శాతం కంటే ఎక్కువ హైవేలు, విమానాశ్రయాలు రెట్టింపుతో పాటు- సంక్షేమ పథకాలు, రక్షణ వ్యవస్థ బలోపేతం ఇవన్నీ జీఎస్టీ సొమ్ముతోనే చేశామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. మన డబ్బుని సరిగ్గా వినియోగించే ప్రభుత్వం మనకి కావాలి.. డీబీటీల ద్వారా రూ.3 లక్షల కోట్లు- బోగస్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా ఆదా చేశాం.. జీఎస్టీ 2.0 తీసుకొస్తే ఎనిమిదేళ్లు ప్రజల నుంచి భారీగా పన్నులు వసూలు చేసినట్లు- ఒప్పుకుంటున్నారా అని ప్రతిపక్షాలు మాట్లాడుతుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. పదేళ్లు జీఎస్టీని తీసుకురాకుండా కాలయాపన చేసిన యూపీఏ ప్రభుత్వానికి జీఎస్టీపై మాట్లాడే అర్హత లేదు అన్నారు. వాళ్ల గురించి మాట్లాడాలంటే బూతులొస్తున్నాయి.. రాజకీయంగా బదులిచ్చేందుకు సమయం ఉంది.. ఫ్రిడ్జ్, వాషింగ్ మెషీన్లపై యూపీఏ ప్రభుత్వంలో 30 శాతం ఉంటే ఇప్పుడు 18 శాతానికి తగ్గిందని నిర్మలా సీతారామన్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యానికి పునాది సురక్షిత తాగు నీరు !

**(18 సెప్టెంబర్ "ప్రపంచ నీటి పర్యవేక్షణ దినం" సందర్భంగా)**

జీవులకు ప్రాణాధారం నీరు మాత్రమే. నీరు ఒక సార్వత్రిక ద్రావణి. జలం లేకుండా జీవనం సాగదు. ప్రకృతి ప్రసాదించిన సహజ అమూల్య వనరులుగా నీటి నిల్వలు కలిపిస్తాయి. నదులు, సరస్సులు, చెరువులు, వాగులు, సముద్రాలు, భూగర్భజలాలు లాంటి పలు నీటి వనరులు సకల ప్రాణి కోటికి అందుబాటులో ఉన్నాయి. రసాయనశాస్త్ర పరంగా నీటిని త్రిపరమాణుక విజాతీయ అణువుగా నామకరణం చేశారు. రెండు హైడ్రోజన్ పరమాణువులు, ఒక ఆక్సిజన్ పరమాణువు కలిసి H2O అను రసాయన ఫార్ములాతో సూచించడం జరుగుతోంది. సురక్షిత మంచి నీరు అందించినపుడు మాత్రమే పలు వ్యాధులకు అడ్డుకట్టపడుతుంది. కలుషిత నీరు తాగితే కలరా, డయేరియా, టైఫాయిడ్, డిసెంట్రీ, హెపటైటిస్, మలేరియాసిస్ లాంటి తీవ్రమైన వ్యాధులు సోకుతాయి. మానవాళి ఎదుర్కొంటున్న 80 శాతం రోగాలకు కలుషిత తాగు నీరే కారణమని తెలుస్తున్నది. ప్రపంచ మరణాల్లో 5 శాతం వరకు కలుషిత నీటి వల్ల కలుగుతున్నట్లు నిర్ధారించారు. భారత్‌లో 70 మిలియన్ల మరణాలు డయేరియా కారణంగా నమోదు అవుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం, విశ్వవ్యాప్తంగా ప్రతి ముగ్గురు జనాభాలో ఒక్కరు సురక్షిత నీటికి దూరంగా ఉన్నట్లు తెలుస్తున్నది.

ప్రపంచ నీటి పర్యవేక్షణ దినం-2025:

భూమండల ఉపరితలంపై 71 శాతం నీరు ఆక్రమించి ఉంది. ప్రపంచంలోనే నీటిలో 3 శాతం మాత్రమే సురక్షిత మంచి నీరుగా అందుబాటులో ఉన్నది. మిగిలిన 97 శాతం నీరు సముద్రాలు, మంచు కొండల రూపంలోనే ఉన్నది. ప్రపంచవ్యాప్తంగా 40 శాతం ప్రజలకు స్వచ్ఛమైన సురక్షిత నీరు అందడం లేదు. పరిసరాల పరిశుభ్రతకు కూడా నీటి అవసరం ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా తాగు, సాదు నీటి కొరతలను తట్టుకోవడానికి, అందుబాటులో ఉన్న నీటిని కలుషితం కాకుండా చూసుకోవడానికి, తరుచుగా నీటి నాణ్యతలను తెలుసుకోవడానికి సంబంధించిన అవగాహన కల్పించడానికి 2003 నుంచి అమెరికాకు చెందిన మంచి నీటి సంస్థ చొరవతో ప్రతి ఏట 18 సెప్టెంబర్ రోజున "ప్రపంచ నీటి పర్యవేక్షణ దినం (వరల్డ్ వాటర్ మానిటరింగ్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. మనకు స్థానికంగా అందుబాటులో ఉన్న నీటి వనరులను తరుచుగా పరీక్షించుకోవడం, నీటి నాణ్యత పట్ల అవగాహన కలిగి ఉండడం, నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవడం లాంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వడం తప్పనిసరి అవుతున్నది. నీటి నాణ్యతను విచ్ఛిన్నం చేయడానికి పురుగు మందులు, రసాయన ఎరువులు, మురుగు నీరు, రసాయన వ్యర్థాలు, పరిశ్రమల వ్యర్థాలు, మానవ ప్రమేయం వ్యర్థాలతో నీరు కలుషితం కావడం, చమురు లీక్ కావడం లాంటివి దోహదపడుతున్నాయి. వీటికి తోడుగా ఉష్ణోగ్రత, ఆమ్లత్వం, కరిగి ఉన్న ఆక్సిజన్, క్లారిటీ లాంటివి కూడా పనిచేస్తాయి. నీటిని శుద్ధి చేయడానికి వడపోత, స్వేదనం, మరిగించడం, క్లోరినేషన్ లాంటివి దోహదపడతాయి.

సురక్షిత తాగు, సాగు నీటి కోసం యుద్ధాలు వద్దు:

నేడు అభివృద్ధి చెందుతున్న అల్పాదాయ ప్రపంచదేశాల్లో ఇథియోపియా, ఉగాండా, సోమాలియా, నైజీరియా, పాకిస్థాన్, మొజాంబిక్ లాంటి దేశాల్లో అధిక జనాభాకు సురక్షిత తాగు నీరు అందడం లేదు. నీటి వనరులను పరిశుభ్రంగా ఉంచుకోవడం, తరుచుగా నీటి నాణ్యతను పరీక్షించుకోవడం, సురక్షిత తాగు నీటి అవసరాలను అవగాహన పరచడం, సభలు/ సమావేశాలు నిర్వహించి నీటి పర్యవేక్షణ ప్రాధాన్యాన్ని వివరించడంతో లాంటి కార్యక్రమాలను తేపట్టాలి. నీటి రవాణాలో లీకేజీలను అడ్డుకోవడం, నల్లా నీరు వృధా కాకుండా చూసుకోవడం, సూక్ష్మ సేద్యం చేయడం, స్ప్రింక్లర్లను వాడడం, నీటి పొదుపు పట్ల విద్యార్థులకు అవగాహన కలిపించడం లాంటివి వివరించాలి. గ్రామీణ భారతంలో 83 శాతం, పట్టణ జనాభాలో 91 శాతం జనాభాకు సురక్షిత నీరు లభిస్తున్నట్లు ప్రభుత్వ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా 3 బిలియన్ల ప్రజలు అంతర్జాతీయ నీటి వనరులపైన మాత్రమే ఆధారపడుతున్నట్లు, అందులో కేవలం 24 దేశాలు మాత్రమే ఒక అంతర్జాతీయ ఒప్పందాలను చేసుకున్నాయని తెలుస్తున్నది. తాగు, సాగు నీటి లభ్యతపై ప్రపంచ శాంతి ఆధారపడి ఉన్నది. నీటి కోసం వివిధ పౌర సమూహాలు, దేశాలు ఘర్షణ పడుతున్నాయి. సహజ నీటి వనరులను సక్రమంగా వాడుకోని యెడల కలుషిత జలాలు ఏరులైపారి రోగాలను వ్యాపింపజేస్తాయి. నేటి పౌర సమాజం నీటిని పొదుపుగా వాడుకుంటూ, కలుషితం కాకుండా చూసుకుంటూ, నీటి వనరులను పర్యవేక్షించుకుంటూ ఆయురారోగ్యాలతో మనుగడ సాగిద్దాం, నీటి ఆధార అనారోగ్యాలకు అడ్డుకట్ట వేద్దాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# సాహిత్య దార్శనికుడు ఎస్వీ రామారావు

**తెలుగు విమర్శకు పునాదులు వేసిన మార్గదర్శి ఎస్వీ**



తెలుగు సాహిత్యంలో దార్శనిక దృష్టిని, పరిశోధనా వైశిష్ట్యాన్ని సమన్వయ పరిచిన ఆచార్య ఎస్వీ రామారావు పేరు సాహిత్య విమర్శా సంప్రదాయంలో చిరస్మరణీయంగా నిలిచిపోతుంది. 1941 జూన్ 5న వనపర్తి జిల్లాలోని శ్రీరంగాపూర్ గ్రామంలో రామచూడమ్మ, వాసుదేవరావు దంపతులకు జన్మించిన ఆయన చిన్ననాటి నుంచే విద్యాభిలాష, సాహిత్యాసక్తి కలిగిన వ్యక్తిగా ఎదిగాడు. తెలుగు భాషా సాహిత్యంలో ఉన్నత విద్యను పూర్తి చేసి ఎం.ఫిల్., పి.హెచ్.డి. డిగ్రీలను పొందిన ఆయన విద్యా రంగంలో బోధనతో పాటు పరిశోధనలోనూ, విమర్శలోనూ, దార్శనికతలోనూ తనదైన ముద్ర వేశారు. ఆచార్య రామారావు పరిశోధన పర్యవేక్షకుడిగా అరుదైన ఖ్యాతి పొందారు. ఆయన మార్గదర్శకత్వంలో 19 పి.హెచ్.డి., 15 ఎం.ఫిల్. పరిశోధనలు పూర్తికావడం ఆయన పాండిత్యం, విశ్లేషణా సామర్థ్యం, శిష్యులపై చూపిన శ్రద్ధను స్పష్టంగా తెలియజేస్తుంది. శిష్యులకు ఆయన కేవలం అధ్యయన సహకారం మాత్రమే కాకుండా, ఆలోచనలో విస్తృత దృష్టి, విమర్శలో స్వతంత్ర వైఖరి పెంపొందించేలా మార్గనిర్దేశనం చేశారు. అందువల్ల ఆయన శిష్యులు తెలుగు విశ్వవిద్యాలయాల గోడలకే పరిమితం కాకుండా, దేశ విదేశాల్లోనూ తెలుగు సాహిత్య పట్ల గౌరవాన్ని పెంచారు.

సాహిత్య విమర్శను సిద్ధాంతాత్మకంగా ఆవిష్కరించిన "తెలుగులో సాహిత్య విమర్శ" ఆయన ప్రధాన కృషి. ఈ గ్రంథంలో ఆయన పాశ్చాత్య విమర్శా సిద్ధాంతాల ప్రభావాన్ని విశ్లేషించి, తెలుగు విమర్శలోని అంతర్గత బలహీనతలను, బలాలను గుర్తుచేశారు. ఉదాహరణకు — తెలుగు కవిత్వంలో రూపక, భావక వాదనల మధ్య పోరాటాన్ని, ఆధునికవాద-ప్రయోగవాద దృక్పథాల మధ్య తలెత్తిన విభేదాలను ఆయన శాస్త్రీయంగా పరిశీలించారు. అంతర్జాతీయ దృష్టితో తెలుగు విమర్శా పరిణామాన్ని వివరించిన ఇంగ్లీషు గ్రంథం "The Evolution of Telugu Literary Criticism" ద్వారా తెలుగు సాహిత్యాన్ని ప్రపంచ సాహిత్య పటంలో ప్రతిష్ఠించారు. ఇది కేవలం పరిశోధనా గ్రంథం మాత్రమే కాకుండా, తెలుగు సాహిత్య విమర్శకు ఒక చరిత్రాత్మక పునాది వేసింది.

ఆయన విమర్శా వ్యాస సంపుటాలైన "అన్వీక్షణం", "సమవీక్షణం", "అభివీక్షణం", "కావ్యామృతం" ఆయన సాహిత్య పటిమను ప్రతిఫలిస్తాయి. "గ్రంథావలోకనం"లో ఆయన విమర్శ పద్ధతి మరింత గాఢంగా ప్రతిబింబించింది. ఉదాహరణకు — శ్రీశ్రీ కవిత్వాన్ని విశ్లేషించినప్పుడు ఆయన కేవలం రాజకీయ కోణంలోనే కాకుండా, శిల్ప వైశిష్ట్యం, వచన స్వాతంత్ర్యం, ప్రజా భావనల అనుసంధానాన్ని కూడా వివరించారు. అలా ఆయన విమర్శలో ఒక సమగ్ర దృష్టి ప్రతిబింబించింది. ఆకాశవాణి ప్రసంగాలను సమీకరించి వెలువరించిన "మనోవీక్షణం" ద్వారా సాహిత్యాస్వాదనను సర్వసాధారణ పాఠకులకు చేరువ చేశారు. క్లాసికల్ గ్రంథాలకు ఆయన చేసిన వ్యాఖ్యానాలు పరిశోధనా సంపదను విస్తరించాయి. "నన్నయ దర్శనం"లో ఆదిపర్వ అవతారికపై ఆయన చూపిన విశ్లేషణలో నన్నయ కేవలం కవి మాత్రమే కాక, ఒక దార్శనికుడు, సంస్కృత-తెలుగు సమన్వయకర్త అని చూపించారు. "కర్ణపర్వం" ద్వితీయాశ్వాసంపై ఆయన వ్యాఖ్యానం ద్వారా మహాభారతంలోని కర్ణుని వీరత్వం, దౌర్భాగ్యం, సామాజిక సత్యం మధ్యనున్న సంఘర్షణను లోతుగా చూపించారు. ఈ తరహా వ్యాఖ్యానాలు సాహిత్యానికే కాక, సమాజ తత్వానికీ వెలుగునిచ్చాయి.

సాహిత్య ధోరణుల సమాలోచనలో ఆయన కృషి ప్రశంసనీయమైనది. "శతాబ్ది కవిత"లో నూరేళ్ల తెలుగు కవిత్వ పరిణామాన్ని ఆయన సమగ్రంగా విశ్లేషించారు. వాక్కు-ప్రయోగం, భావన-ప్రక్రియలలో చోటు చేసుకున్న మార్పులను, వచన కవిత్వ ప్రవాహంలో కొత్త కొత్త ప్రయోగాలను ఆయన సమీక్షించారు. కవులు తమ కవిత్వంతో సమాజాన్ని ఎలా అద్దం పట్టారో ఆయన విశ్లేషణ స్పష్టంగా చూపుతుంది. ఉదాహరణకు — గురజాడ అప్పారావు నుండి వరకూ, వేమన నుండి ఆధునిక దళిత కవుల వరకు, ప్రతి కవి సమాజాన్ని ఒక కొత్త కోణంలో ఆవిష్కరించాడని ఆయన విశ్లేషణ పేర్కొంటుంది. సాహిత్య చరిత్రకు ఆయన చేసిన కృషి కూడా అపారమైనది. "నూటపది వసంతాల శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషా నిలయం", "పాలమూరు సాహితీవైభవం", "విశ్వనాథ దర్శనం", "పాలమూరు ఆధునిక యుగకవుల చరిత్ర" వంటి గ్రంథాలు ఆయన స్థానికతతో పాటు సమగ్రతకు కూడా ప్రాముఖ్యం ఇచ్చిన విషయాన్ని తెలియజేస్తాయి. ముఖ్యంగా తెలంగాణ సాహిత్య వైశిష్ట్యాన్ని ప్రత్యేకంగా ప్రతిపాదించడం ఆయన ప్రత్యేకత.

ఆచార్య ఎస్వీ రామారావు రచనల్లో తాత్విక విశ్లేషణ, సామాజిక దృష్టి, సాహిత్యాస్వాదన మేళవింపుగా కనిపిస్తాయి. సహచరులు ఆయనను పాండిత్యవంతుడిగానే కాక, సానుభూతితో నిండిన మార్గదర్శకుడిగా గుర్తించారు. ఆయన శిష్యులు ఆయనను "ప్రశ్నలను రేకెత్తించే గురువు"గా స్మరించుకున్నారు. ఆయన సాహిత్యాన్ని కేవలం చదివే వస్తువుగా కాకుండా, ఆలోచింపజేసే ప్రక్రియగా మార్చారు. తెలుగు సాహిత్య విమర్శకు పునాదులు బలపరిచిన వాడిగా, దానికి కొత్త దారులు చూపినవాడిగా, సాహిత్యం ద్వారా మానవతా దృష్టిని పెంపొందించినవాడిగా ఆయన పేరు చిరస్మరణీయంగా నిలిచిపోతుంది.

ఆయన కృషికి గుర్తింపుగా అనేక ప్రతిష్ఠాత్మక పురస్కారాలు వరించాయి. పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ ఉత్తమ విమర్శ పురస్కారం, సహృదయ సాహితీ పురస్కారం వరంగల్, విశ్వసాహితి విమర్శ పురస్కారం, దాశరథి పురస్కారం, ఉమ్మెత్తల అవార్డు మహబూబ్‌నగర్, జీవిఎస్ సాహితీపీఠం పురస్కారం, ఎర్రంరెడ్డి రంగనాయకమ్మ ధర్మనిధి పురస్కారం, ఇరివెంటి పురస్కారం, బూర్గుల రామకృష్ణారావు ప్రతిభా పురస్కారం, ధన్వంతరి ఫౌండేషన్ ఉగాది పురస్కారం, దివాకర్ల శతజయంతి పురస్కారం, వానమామలై జయంతి పురస్కారం, బి.ఎన్. శాస్త్రి స్మారక సాహితీ పురస్కారం, కొండేపూడి సుబ్బారావు పురస్కారం, తిరుమల శ్రీనివాసాచార్య ధర్మనిధి పురస్కారం, గురజాడ అప్పారావు సాహితీ పురస్కారం, సర్వవైదిక సంస్థానం (కరీంనగర్) ధర్మనిధి పురస్కారం, సనాతనధర్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రతిభాపురస్కారం ఆయన గ్రహించిన ప్రధాన అవార్డులలో కొన్ని. ఈ అవార్డులు ఆయన పాండిత్యం, పరిశోధన, విమర్శా వైశిష్ట్యానికి లభించిన సముచిత గౌరవం.

తెలుగు సాహిత్య రంగానికి ఆయన మృతి ఒక తీరని లోటు. బుధవారం ఉదయం ఆచార్య ఎస్వీ రామారావు అంతిమ శ్వాస విడవడం సాహిత్య లోకాన్ని విషాదంలో ముంచెత్తింది. ఆయన రచనలు, పరిశోధనలు, బోధన విధానం భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచి, తెలుగు సాహిత్యాన్ని సమగ్రంగా అర్థం చేసుకోవడానికి శాశ్వత మార్గదర్శకంగా నిలుస్తాయి

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్**
**కాలమిస్ట్.. 9440595494**

# పండగ ఏదైనా తీన్మార్ ఉండాల్సిందే

## గణేశ్ ఉత్సవాల్లో డప్పు కళాకారులకు ఆదరణ

హైదరాబాద్ :

గ్రామాలు మొదలుకుని పట్టణాల వరకు డప్పు కళాకారులకు ఆదరణ పెరుగుతోంది. దీంతో ఈ వృత్తిలోకి రావాలనుకుంటున్న వారు కులమతాలకు అతీతంగా వచ్చి చేరుతున్నారు. తగిన శిక్షణ తీసుకుంటున్నారు. ఇప్పుడునగరంలో పలుచోట్ల దీనికి శిక్షణ కూడా ఇస్తున్నారు. శుభాశుభ కార్యక్రమాలకు వీరు హాజరవుతున్నారు. దీంతో వీరికి తగిన ఉపాధి దక్కుతోంది. ముఖ్యంగా పడగల్లో వీరికి ఆదరన పెరిగింది. ప్రధానంగా వినాయక నవరాత్రులు మొదలునిమజ్జనం వరకు అందరికీ పండగే. వారు దరువేసి డప్పుపై తీన్మార్ వాయిస్తే.. ఒళ్లు పూనకం వచ్చినట్టు ఊగిపోవాల్సిందే... వారి డప్పు మోగిస్తే... ఎదురుగా ఉన్న ప్రతి మనిషి నాట్యం చేయాల్సిందే.... గ్రామీణ డప్పు కళాకారుల ప్రతిభ ఇప్పుడు పట్టణాలకు వ్యాప్తి చెందింది. దీంతోపాటు ఎక్కడికి వెళ్లినా వారు తమకు ఉపాధి దక్కడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ డప్పు కళాకారులకు వివిధ సందర్భాల్లో పట్టణాలకు వచ్చి తమ సత్తా చాటుతున్నారు. దీంతో వారి ఉపాధికి ఢోకా లేకుండా పోయింది. కార్యక్రమం లేదా పండగ లేదా జాతరేదైనా ఇప్పుడు వారు ముందుంటున్నారు. బోనాల జాతర,వినాయక నిమజ్జనం, దసరా ఉత్సవాలు ఇలా వివిధ రకాల పండుగలకు సంబంధించి గ్రామీణ డప్పు కళాకారులు బాగా ప్రాచుర్యం పొందారు. ఇటీవల వీరంతా గణనాథుల నిమజ్జనంలో భాగంగా జంటనగరాలతో పాటు పట్టణాల్లో సత్తా చాటారు. ఇలా డప్పు కళాకారులు గ్రామాల నుంచి బతుకు దెరువును వెతుక్కుంటూ పట్టణాలు, నగరాలకు తరలి వచ్చారు. నగరంలోని బ్యాండ్ వాయించే కళాకారులు ఎక్కువ మొత్తంలో పైకాన్ని వసూలు చేయడంతో ఉత్సవ నిర్వాహకుల దృష్టి గ్రామీణ కళాకారులపై పడిరది. గ్రామీణ కళాకారులైతే తక్కువకు వస్తారని నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన నిర్వాహకులు గ్రామీణ కళాకారుల వద్దకు వస్తున్నారు. ఇలా గత కొంత కాలంగా నిమజ్జన ఉత్సవాలకు హైదరాబాద్ చుట్టు పక్కల జిల్లాలైన మెదక్, వరంగల్, నల్గొండ, నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచి తీన్మార్ వాయించే డప్పుల కళాకారులు వస్తున్నారు. అదే కోవలో ఈ సంవత్సరం కూడా వివిధ జిల్లాల నుంచి బృందాలుగా ఏర్పడి వందలాది మంది వచ్చి సికింద్రాబాద్‌లోని జింఖానా పరేడ్ మైదానం గోడ పక్కన సేద తీరుతూ ఉపాధిని వెతుక్కుంటున్నారు. డప్పులు దరువేసి నాలుగు రూపాయలు సంపాదించవచ్చనే ఆశతో పని కోసం ఎదురు చూస్తున్నారు. అయితే వందల కిలోమీటర్ల దూరం నుంచి వందలాది రూపాయల చార్జీలు పెట్టుకొని కళాకారులు కడుపు చేత బట్టుకొని ఎంతో ఆశతో నగరానికి వచ్చి ఉపాధి పొందుతున్నారు. కళాకారులకు ఒక్కరికి రూ.వేయి నుంచి రూ.1500ల వరకు గిట్టుబాటు అవుతోంది.

# నీటి పరిరక్షణ సామాజిక బాధ్యత

నీరు ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు ప్రాణాధారము. ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపరూపమైన పదార్థము. మనిషి జీవించడానికి గాలి ఎంత అవసరమో నీరూ అంతే అవసరం. నీరే లేకపోతే పచ్చని చెట్లు, పారే నదులు, జీవులు, మహాసముద్రాలు ఏమీ ఉండవు. ఇవేమీ లేకుండా ఎండిపోయిన మట్టి గడ్డలా ఉంటుంది భూమి. భూమిమీద వృక్షాలు, జంతువులు, మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. అంతటి అమూల్యమైన నీటి విలువను తెలుసుకోడానికి, దానిని వృథా చేయకుండా అవగాహన కల్పించడానికి ఉద్దేశించి ప్రపంచ నీటి పర్యవేక్షణ దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబరు 18న నిర్వహించ బడుతుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నీటి వనరులను పరిరక్షించడంలో ప్రజలకు అవగాహన పెంపొందించడం ఉద్ధేశ్యంతో ఈ దినోత్సవం జరుప బడుతుంది. 2003లో అమెరికా యొక్క క్లీన్ వాటర్ ఫౌండేషన్ (ఎసిడబ్ల్యుఎఫ్) ప్రపంచ విద్యా కార్యక్రమంలో భాగంగా ప్రపంచ నీటి పర్యవేక్షణ దినోత్సవాన్ని ఏర్పాటు చేసింది. దేశాలలోని నీటి వనరులను పునరుద్ధరించడానికి, రక్షించడానికి 1972, అక్టోబరు 18న యునైటెడ్ స్టేట్స్ దేశంలో ప్రవేశపెట్టిన పరిశుభ్ర నీటి చట్టం వార్షికోత్సవానికి గుర్తుగా ఒక నెలరోజుల ముందుగా సెప్టెంబరు 18న ఈ దినోత్సవం జరపాలని నిర్ణయించారు. భారత్‌లో సింధు నాగరికత, ఈజిప్టులో నైలు నది నాగరికత ఇలా ప్రపంచ నాగరికతలు నదీ తీరాలు, నీటి వనరులకు సమీప ప్రాంతంలో విలసిల్లాయి. మన చరిత్రంతా జలవనరుల తోనే ముడిపడి ఉంది. నీటిని పరిరక్షించు కోవాలనే నినాదాన్ని ప్రాచీన నాగరికతలు వెల్లడించాయి. భారతీయులకు నీటి విలువ తెలుసు కనుకే నదులను పూజించే ఆచారం ఉంది. నీటిని పూజించి, నదులకు, చెరువులకు, జలాశయాలకు హారతులిస్తారు. నారం అంటే నీరు. నీటిలో ఉంటాడు కాబట్టి శ్రీమహావిష్ణువుకు నారాయణుడు అని పేరు. నీటినే రూపంగా స్వీకరించి విష్ణువు నీటి విలువను చెప్తున్నాడు. శివుడు ఏకంగా గంగను తన తలపై ధరించి గంగాధరుడయ్యాడు. నీటిని వృథా చేయడం సృష్టికి, భగవత్తత్వానికి, సమస్త ప్రాణకోటికి వ్యతిరేకమని పురాణాలు, ప్రాచీన గ్రంధాలు స్పష్టం చేస్తున్నాయి. నీరు మూడు రూపాలలో... ఘన



రూపం అంటే మంచు గడ్డల రూపంలోను, ద్రవ రూపం, సముద్రాలు, నదులు, తటకములు మొదలగునవి, వాయు రూపంలో భూమండలం పై 71 శాతానికి పైగా ఆవరించి ఉంది. క్రొత్త క్రొత్త సమ్మేళన పదార్థముల తోను, విష పూరిత రసాయన పదార్థాల తోను నీరు కలుషిత మౌతున్నది. అలా కలుషితమైన జలము జల చక్రము ద్వారా తిరిగి ఆవిరి రూపం ధరిస్తుంది. ఈ క్రమంలో ఆ జలం తనలోని ఇతర కలుషిత పదార్థములను, అనగా రసాయన పదార్థములను కూడా కలుపుకొని వాయు రూపంలో మేఘాలుగా మారి అక్కడి వాతావరణం అనుకూలించ గానే ద్రవించి తిరిగి వర్ష రూపంలో తిరిగి భూమిని చేరుతున్నది. ఆ కలుషిత మేఘాలు వర్షించినపుడు రంగులలో వర్షము కురవడము, ఆమ్ల వర్షాలు కురవడము సర్వ సాధారణము. దాంతో ప్రకృతికి అపార నష్టము జగురుతున్నది. జీవ వ్యవస్థలో నీరు మంచి ద్రావణి, ఇందులో చాలా వరకు లవణాలు కరుగుతాయి. అందుకే దాన్ని విశ్వవ్యాప్త దావణి అంటారు. ఇంచుమించు అన్ని జీవ రసాయనాలు నీటిలో కరుగుతాయి. ఇందువల్ల నీరు జీవ పదార్థాల రవాణాకు తోడ్పడుతుంది. నీటి ఎద్దడిని ప్రపంచంలో 80 దేశాలు ఎదుర్కొంటున్నాయి. గొంతు తడుపుకునే చుక్క నీటికోసం మైళ్లకు మైళ్లు నడిచి పోవాల్సిన పరిస్థితిలో కూడా ప్రజలు ఉన్నారు. మంచి నీళ్లు దొరకక కుంటల్లో, గుంటల్లో అడుగు బొడుగు మురికి నీటినే తాగాల్సిన దుస్థితిలో ఎంతో మంది ఉన్నారు. వేసవిలో చాలా చోట్ల నీటి కొరత మూలంగా, కనీసం తాగు నీరు దొరకక ఎంతో మంది బిందెలతో బహు దూరం కిలో మీటర్ల వరకు నడిచి వెళ్లి త్రాగు నీటిని తెచ్చుకునే అనివార్య పరిస్థితులను చూస్తూనే ఉన్నాం. మంచినీటి కంటే సముద్రపు నీరు చాలా ఎక్కువ పరిమాణంలో ఉంది. మనం నివసించే భూగోళంలో ఉన్న నీటి వనరులలో 99% ఉన్నది ఉప్పునీరే. ఇది 97% సముద్రాల్లోనే ఉంది. మిగతాది నదులు, చెరువుల్లో ఉంది త్రాగడానికి పనికొచ్చే నీరు 1% మాత్రమే. ఇందులో చెరువుల్లో 0.86%, నదుల్లో 0.02% ఉండగా మిగిలినవి భూగర్భ జలాలు. ప్రపంచ వ్యాప్తంగా త్రాగడానికి ఉపయోగపడే నీరు 0.3% మాత్రమే. నీటితో జీవం అంకురించింది. ప్రకృతి మనుగడ నీటితోనే కొనసాగుతోంది. జీవవైవిధ్య పరిరక్షణ. జీవం జలంతోనే సాధ్యమవుతుంది. ఇవన్నీ తెలిసినా.. నీటిని వృథా చేస్తున్నాం..నీటి వనరుల్ని వ్యర్థాలతో కలుషితం చేస్తున్నాం. ప్రపంచంలో కోట్లాది మంది తాగడానికి నీరు లేక దాహంతో అల్లాడి పోతుంటే..మనకు అందుబాటులో ఉన్న నీటిని వృధా చేస్తున్నాం. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే..2050 నాటికి ఈ భూమ్మీద తాగడానికి పుష్కలమైన నీరు ఉండనే ఉండదని. ప్రజలు స్నానాలు చేయడం మానేసి శరీరానికి రసాయనిక లేపనాలు రాసుకుంటారనీ..(కెమికల్ బాత్) వాటితోనే స్నానాలు చేస్తారనీ..దేశ సరిహద్దుల్లో కాపలా కాయాల్సిన సైనికులు నీటి వనరుల చుట్టు కాపలా కాసా పరిస్థితి ఉంటుందని.. తలంటుకోవడానికి నీరు సరిపోక ప్రజలందరూ బోడి గుండుతో జీవిస్తారనీ, స్త్రీ పురుషులందరూ రోజు తల షేవ్ చేసుకునే పరిస్థితి వస్తుందని దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వ్యాఖ్యానించారంటే పరిస్థితిని ఎలా ఉంటుందో అంచనా వేయొచ్చు. నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా.. ఉన్న నీటిని సద్వినియోగం చేసు కోవడం, వృథాను అరికట్టడం, పొదుపుగా వాడటం, పునర్వినియోగం..తదితరాలన్నింటికీ ప్రాధాన్య మివ్వాలి.

**రామ కిష్టయ్య సంగన భట్ల...9440595494**


# ఆరోగ్యాన్ని ఆహారంలోనే వెతికే జాతీయ ఉద్యమం పోషణ మహోత్సవం

ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 16 వరకు నిర్వహించే పోషణ మహోత్సవాలు దేశ వ్యాప్తంగా ప్రజలకు పోషకాహారం ప్రాముఖ్యతను చాటి చెప్పే ఒక జాతీయ ఉద్యమంగా నిలుస్తున్నాయి. కేవలం ఒక ఆరోగ్య అవగాహన కార్యక్రమమే కాదు, ఆరోగ్యకర భారత నిర్మాణానికి దోహదపడే సామాజిక సంకల్పం కూడా ఇవే. పోషకాహారం అనేది మనిషి శారీరక, మానసిక వికాసానికి పునాది. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, వృద్ధులు ప్రతి వర్గానికి తగినంత సమతుల ఆహారం అందడం అత్యవసరం. దేశంలో ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో పిల్లల్లో వృద్ధి వెనుక బాటుతనం, రక్తహీనత, పోషక లోపాలు సమస్యలుగా ఉన్నాయి. ఈ సమస్యల పరిష్కారానికి ప్రజలలో చైతన్యం పెంపొందించడమే పోషణ మహోత్సవాల ప్రధాన లక్ష్యం. కేంద్ర ప్రభుత్వం ఈ మహోత్సవాలను ప్రధానమంత్రి పోషణ అభియాన్ లో భాగంగా చేపడుతోంది. ఈ యోజన 2018లో ప్రారంభమై పోషకాహార లోపాన్ని తగ్గించేందుకు సమగ్ర వ్యూహాన్ని అమలు చేస్తోంది. అనీమియా నివారణ, చిన్నారుల వృద్ధి పరిశీలన, గర్భిణీలకు మరియు బాలింతలకు ఐరన్, ఫోలిక్ ఆమ్ల మాత్రల పంపిణీ, డిజిటల్ ఆధారిత మానిటరింగ్ వంటి అంశాలు ఇందులో భాగమై ఉన్నాయి. కేంద్ర మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పోషణ ట్రాకర్ యాప్ ద్వారా దేశవ్యాప్తంగా లక్షలాది అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల పోషక స్థితి పర్యవేక్షిస్తున్నారు. పోషణ పఖ్వాడా, పోషణ మహోత్సవం వంటి వార్షిక కార్యక్రమాల ద్వారా విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కేంద్రానికి అనుసంధానమై తమ రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాయి. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాలు చిన్నారుల పోషకాహారంలో దేశానికి ఆదర్శంగా నిలిచాయి. ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాల్లో ప్రత్యేక అనీమియా నివారణ శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఈ మహోత్సవాల సమయంలో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, పాఠశాలలు, వైద్య సంస్థలు, స్థానిక సంఘాలతో కలిసి విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాయి. వంట ప్రదర్శనలు, ఆరోగ్య శిబిరాలు, సేంద్రీయ పంటల ప్రదర్శనలు, శ్రీధాన్యాల ప్రాముఖ్యతపై చర్చలు, పోషకాహారంపై విద్యార్థుల వ్యాస పోటీలు వంటి అనేక వినూత్న కార్యక్రమాలు జరుగుతాయి. శుద్ధమైన తాగు నీరు, పరిశుభ్ర వాతావరణం, వ్యక్తిగత పరిశుభ్రతపై కూడా ప్రజలకు శిక్షణ ఇస్తున్నారు. ఎందుకంటే పోషకాహారం శరీరానికి చేరాలంటే పరిశుభ్రత అత్యవసరం. ప్రతి కుటుంబం స్థానికంగా లభించే పప్పులు, పచ్చి కూరగాయలు, పండ్లు, గుడ్లు, పాలు, మిల్లెట్లు వినియోగించడం అలవాటు చేసుకో వాలి. ఆహారపు అలవాట్లలో ఈ మార్పులు రాబోయే తరాల ఆరో గ్యానికి మూలస్తంభంగా నిలుస్తాయి. పోషకాహార లోపాన్ని నిర్మూ లించేందుకు ప్రభుత్వం, సమాజం, కుటుంబం ఈ మూడింటి భాగ స్వామ్యం తప్పనిసరి. సంపూర్ణ ఆరోగ్య భారతం సాధిం చాలంటే పోషణ మహోత్సవాలను కేవలం అవగాహన కార్యక్ర మాలుగా కాక, జీవన విధాన మార్పుకు దారితీసే ఒక జాతీయ ఉద్యమంగా భావించి అందరూ చురుకుగా పాల్గొనాలి. ఇలాచేస్తేనే "స్వస్థ భారత్ సమృద్ధ భారత్" సంకల్పం నిజమవుతుంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల 9440595494**

### పచ్చి బొప్పాయిని తింటే ఎన్ని....

# అద్భుతమైన లాభాలు



**బొప్పాయి పండ్లను తినడం వల్ల ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయన్న విషయం అందరికీ తెలిసిందే. బొప్పాయి పండ్లను అందరూ ఇష్టంగా తింటుంటారు. ఈ పండ్లు ఎంతో రుచిగా ఉంటాయి. అనేక పోషకాలను అందిస్తాయి. వీటిని తింటే పలు వ్యాధులను సైతం నయం చేసుకోవచ్చు. అయితే బొప్పాయి పండ్లు మాత్రమే కాదు, పచ్చి బొప్పాయి కాయలను కూడా మనం తినవచ్చు. వీటిని ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలకు చెందిన ప్రజలు వివిధ రకాల వంటకాల్లోనూ వేస్తుంటారు. పచ్చి బొప్పాయిని తినడం వల్ల కూడా మనకు అనేక పోషకాలు లభిస్తాయి. ఇవి కూడా వ్యాధులను నయం చేయడంలో సహాయం చేస్తాయి. ఆరోగ్యకరమైన ప్రయోజనాలను అందిస్తాయి. వీటిల్లో ఉండే పోషకాలు మనల్ని అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంచుతాయి.**

**జీర్ణ సమస్యలకు..**

పచ్చి బొప్పాయిలో పపైన్ అనే శక్తివంతమైన ఎంజైమ్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థకు చెందిన ఎంజైమ్. అందువల్ల పచ్చి బొప్పాయిని తింటే పపైన్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది పండిన బొప్పాయి కన్నా పచ్చి బొప్పాయిలోనే అధికంగా ఉంటుంది. కనుక పచ్చి బొప్పాయిని తింటే మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. మనం తిన్న ఆహారాల్లో ఉండే ప్రోటీన్లను జీర్ణం చేయడంలో పపైన్ ఎంతో సహాయం చేస్తుంది. కొందరు చికెన్, మటన్ వంటివి వండినప్పుడు త్వరగా ఉడకాలని, మెత్తగా ఉండాలని చెప్పి పచ్చి బొప్పాయి ముక్కలను కూడా కూరల్లో వేస్తుంటారు. దీని వల్ల మాంసం త్వరగా ఉడికి సుతిమెత్తగా ఉంటుంది. అలాంటి మాంసాన్ని తింటే తేలిగ్గా జీర్ణమవుతుంది. అజీర్తి ఏర్పడదు. కొవ్వు పదార్థాలను జీర్ణం చేయడంలోనూ పచ్చి బొప్పాయి ఎంతో సహాయం చేస్తుంది. పచ్చి బొప్పాయిని తినడం వల్ల అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.


**గుండె ఆరోగ్యానికి..**

పచ్చి బొప్పాయిలో ఉండే పపైన్, కైమో పపైన్ అనే ఎంజైమ్‌లు యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను సైతం కలిగి ఉంటాయి. అందువల్ల వీటిని తింటే శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. గుండె కండరాలు, రక్త నాళాల వాపులు తగ్గుతాయి. దీంతో గుండె జబ్బులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. పచ్చి బొప్పాయిలో క్యాలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటుంది. వీటి వల్ల పచ్చి బొప్పాయిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఆకలి నియంత్రణలో ఉంటుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. పచ్చి బొప్పాయిని తింటే కొవ్వు మెటబాలిజం పెరుగుతుంది. కొవ్వు వేగంగా ఖర్చవుతుంది. దీంతో బరువు తగ్గుతారు. కనుక బరువు తగ్గాలనుకునే వారికి పచ్చి బొప్పాయి ఎంతో మేలు చేస్తుంది.

**రోగ నిరోధక శక్తికి..**

పచ్చి బొప్పాయిలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. దీని వల్ల సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చు. పచ్చి బొప్పాయిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఎంజైమ్‌లు చర్మాన్ని సంరక్షిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే పిగ్మెంటేషన్ సైతం తగ్గిపోతుంది. పచ్చి బొప్పాయిని తింటే మహిళలకు నెలసరి సమయంలో వచ్చే నొప్పులు తగ్గిపోతాయి. ఇలా పచ్చిబొప్పాయి మనకు ఎంతో మేలు చేస్తుంది. ఇక దీన్ని ఎలా తినాలి.. అని చాలా మంది సందేహిస్తుంటారు. దీనికి పోషకాహార నిపుణులు ఏమని సమాధానం చెబుతున్నారంటే.. పచ్చి బొప్పాయిని సాధారణ బొప్పాయిలా నేరుగా తినలేం. కానీ పచ్చి బొప్పాయిని ఉడకబెట్టి లేదా ఇతర కూరల్లో కలిపి వండుకుని తినవచ్చు. ఇలా తింటుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

## మార్కెట్




# అమెరికన్ డాలర్ బలహీనం రూపాయికి బలం

అమెరికన్ డాలర్ తో పోలిస్తే ఇండియన్ రూపీ బుధవారం నాటి ట్రేడింగ్‌లో భారీగా లాభపడింది. భారత్, అమెరికా మధ్య వాణిజ్య చర్చలు పునఃప్రారంభం కానుండటంతో మార్కెట్‌లో సానుకూల వాతావరణం ఏర్పడింది. అంతర్జాతీయంగా డాలర్ బలహీనపడటం కూడా రూపాయికి కలిసొచ్చింది. దాంతో రూపాయి మారకం విలువ గత రెండు వారాల్లో తొలిసారి 88 మార్కు కంటే దిగువకు చేరింది. ఇవాళ ఉదయం ట్రేడింగ్ ప్రారంభంలో రూపాయి 0.23 పైసలు బలపడి 87.82 వద్ద కొనసాగింది. క్రితం రోజు ట్రేడింగ్‌లో రూపాయి 0.7 పైసలు లాభపడి 88.09 వద్ద ముగిసింది. ఈ రోజు అంతకంటే మెరుగైన ప్రదర్శన కనబరిచింది. కాగా రూపాయి బలపడటానికి అంతర్జాతీయ పరిణామాలు కూడా తోడయ్యాయి. అమెరికా ఆర్థికవ్యవస్థ మాంద్యం అంచున ఉందని వస్తున్న వార్తలతో డాలర్ ప్రపంచవ్యాప్తంగా ఒత్తిడికి గురైంది. ప్రముఖ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ ప్రధాన ఆర్థికవేత్త మార్క్ జాండీ ఇదే విషయాన్ని స్పష్టంచేశారు. అమెరికాలో ఉద్యోగాలు, ఉత్పాదకత, వ్యయాలకు సంబంధించిన డేటాను బట్టిచూస్తే ఆ దేశం మాంద్యం ముంగిట ఉందని జాండీ చెప్పారు. దాంతో సానుకూల పరిణామాలు ఉన్నప్పటికీ ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై తీసుకోబోయే నిర్ణయం కోసం మార్కెట్ వర్గాలు ఎదురు చూస్తున్నాయి. ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉందని అంచనాలు వెలువడుతున్నాయి. ఈ నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడుల ప్రవాహంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. కాగా విశ్లేషకుల అంచనా ప్రకారం.. రూపాయికి 88.20 వద్ద నిరోధం ఎదురుకావచ్చు. ఒకవేళ రూపాయి 87.90 స్థాయిని దాటి బలపడితే.. 87.50 లేదా 87.20 స్థాయిలకు కూడా చేరే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు. మరోవైపు డాలర్ ఇండెక్స్ 0.11 శాతం పెరిగి 96.73 వద్ద ఉండగా.. బ్రెంట్ ముడిచమురు ఫ్యూచర్స్ ట్రేడ్‌లో 0.20 శాతం తగ్గి బ్యారెల్‌కు 68.33 డాలర్ల వద్ద కొనసాగుతున్నది.

# ట్రంప్ టారిఫ్స్ ఎఫెక్ట్

### అమెరికాకు భారీగా తగ్గుతున్న భారత ఎగుమతులు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్‌లు భారత ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఫలితంగా మన దేశం నుంచి అమెరికాకు ఎగుమతి అవుతున్న వస్తువుల ధరలు అక్కడ భారీగా పెరిగిపోయాయి. దాంతో అమెరికా మార్కెట్‌లో పోటీని తట్టుకోలేని స్థితి నెలకొంది. ఈ విషయాన్ని 'గ్లోబల్ ట్రేడ్ రిసెర్చ్ ఇనిషియేటివ్' సంస్థ వెల్లడించింది. గత (ఆగస్టు) నెలలో అమెరికాకు ఎగుమతులు 16.3 శాతం తగ్గి 6.7 బిలియన్ డాలర్లకు చేరాయి. టారిఫ్‌లు 50 శాతానికి పెరగడంతో ఒక్కసారిగా ఎగుమతుల్లో తగ్గుదల కనిపించింది. గత మూడు నెలల నుంచి ఎగుమతుల్లో వరుసగా తగ్గుదల కనిపిస్తోంది. జూలైలో ఈ తరుగుదల 3.6 శాతంగా నమోదైంది. జూన్‌లో 5.7 శాతానికి తగ్గింది. అమెరికాకు భారత ఎగుమతులు చివరి సారిగా మే నెలలో పెరిగాయి. అప్పుడు 4.8 శాతం వృద్ధి చెంది 8.8 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. అంతకుముందు నెల అంటే ఏప్రిల్‌లో 8.4 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. టారిఫ్‌లలో భారీగా పెరుగుదల ఎగుమతుల్లో తరుగుదలకు కారణమైందని జీటీఆర్ఐ వ్యవస్థాపకులు అజయ్ శ్రీవాస్తవ వెల్లడించారు. గత మూడు నెలల ట్రెండ్‌ను బట్టి చూస్తుంటే సెప్టెంబర్ నెలలో ఎగుమతుల పతనం మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు. పూర్తిస్థాయిలో టారిఫ్‌ల దెబ్బ తీవ్రత ఈ నెలలోనే తెలుస్తుందని అన్నారు. ఏప్రిల్ 4 వరకు అమెరికా మోస్ట్ ఫేవర్డ్ నేషన్ హోదాలో భారత సరుకులు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎగుమతి అయ్యాయి. ఆ తర్వాత ట్రంప్ అన్ని దేశాలకు 10 శాతం పన్నులు విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇది కూడా వ్యాపార సంబంధాలపై పెద్దగా ప్రభావం చూపలేదు. దీంతో మే నెలలో కూడా ఎగుమతులు పెరిగాయి. కానీ ఆ తర్వాత నుంచి పలు దేశాలను లక్ష్యంగా చేసుకొని టారిఫ్‌లు విధించడం ప్రతికూల ప్రభావం చూపింది. ముఖ్యంగా ఆగస్టు నుంచి అమల్లోకి వచ్చిన సుంకాలు భారత ఎగుమతులను తీవ్రంగా దెబ్బతీశాయి. ఈ నెలలో తొలుత 25 శాతం ఆ తర్వాత మరో 25 శాతం పన్నులు భారత్‌పై పడ్డాయి. అయితే భారత్ నుంచి ఎగుమతి అయ్యే ఫోన్‌లు, ఔషధాలకు



మాత్రం మినహాయింపు లభిస్తోంది. అయినా ఈ స్థాయి తరుగుదల నమోదైందంటే మిగిలిన ఉత్పత్తులు అనుకున్న దానికంటే తీవ్రంగా ప్రభావితం అవుతున్నట్టే లెక్క. లేబర్ ఆధారిత పరిశ్రమలైన దుస్తులు, రత్నాలు, ఆభరణాలు, లెదర్, రొయ్యలు, కార్పెట్‌ల లాంటివి ఒత్తిడికి గురికానున్నాయి. వీటిల్లో 30-60 శాతం మధ్య ఎగుమతులు అమెరికాకే వెళ్తాయి. 2026 ఆర్థిక సంవత్సరం మొత్తం ఈ టారిఫ్‌లు కొనసాగితే 30-35 బిలియన్ డాలర్ల మేరకు అమెరికాతో వ్యాపారాన్ని భారత్ నష్టపోతుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.

## లిస్టింగ్‌లో అదరగొట్టిన అర్బన్ కంపెనీ

### 58 శాతం ప్రీమియంతో అరంగేట్రం

యాప్ వేదికగా హోమ్ సర్వీసెస్ అందించే అర్బన్ కంపెనీ షేర్లు లిస్టింగ్‌లో అదరగొట్టాయి. బుధవారం 57.8 శాతం ప్రీమియంతో అరంగేట్రం చేశాయి. ఇష్యూ ధర రూ.103తో పోలిస్తే ఎన్ఎస్ఈలో రూ.162.25 వద్ద ట్రేడింగ్ మొదలుపెట్టాయి. లిస్టింగ్ తర్వాత కంపెనీ షేర్లు రాణించాయి. ఒకదశలో షేరు ధర రూ.179 వరకూ వెళ్లింది. అది ఇష్యూ ధర కంటే 73.8 శాతం అధికం. రూ.1900 కోట్లు సమీకరించేందుకు ఐపీఓకు వచ్చిన అర్బన్ కంపెనీ.. ఈనెల 12 వరకు సబ్‌స్క్రిప్షన్‌కు అందుబాటులో ఉంచింది. చివరి రోజైన గత శుక్రవారం నాటికి 103.63 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యింది. ఎన్ఎస్ఈ డేటా ప్రకారం.. పబ్లిక్ ఇష్యూలో భాగంగా 10 కోట్ల షేర్లకు గానూ 1106 కోట్ల బిడ్లు దాఖలయ్యాయి. కేటగిరీ వారీగా చూస్తే.. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్ల కోటా 140.20 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యింది. నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 74.04 రెట్లు సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 39.25 రెట్లు సబ్‌స్క్రైబ్ అయ్యింది. ఐపీఓ ద్వారా సమీకరించిన నిధులను టెక్నాలజీ అభివృద్ధికి, క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కార్యాల యాల లీజు చెల్లింపులకు, మార్కెటింగ్ కార్యకలాపాలు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు కంపెనీ వినియోగించనుంది. కోటక్ మహీంద్రా క్యాపిటల్ కంపెనీ, మోర్గన్ స్టాన్లీ ఇండియా కంపెనీ, గోల్డ్‌మన్ శాక్స్ సెక్యూరిటీస్, జేఎం ఫైనాన్షియల్ బుక్ రన్నింగ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

## ఫెడ్ రేట్ల కోత అంచనాలు

### 25,300 ఎగువకు నిఫ్టీ

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా రెండోరోజూ లాభాల్లో ముగిశాయి. భారత్- అమెరికా మధ్య వాణిజ్య చర్చల్లో పురోగతి, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలతో సూచీలు రాణించాయి. ముఖ్యంగా బ్యాంకింగ్, ఐటీ స్టాక్స్ సూచీలను ముందుకు నడిపించాయి. ఈ క్రమంలోనే నిఫ్టీ 25,300 ఎగువన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 82,506.40 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,380.69) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా 82,490.47 - 82,741.95 మధ్య ఓ మోస్తరు శ్రేణిలోనే కదలాడింది. చివరికి 313.02 పాయింట్ల లాభంతో 82,693.71 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 91.15 పాయింట్ల లాభంతో 25,330.25 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.84గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బీఈఎల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, మారుతీ సుజుకీ, ట్రెంట్ షేర్లు ప్రధానంగా రాణించాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్, ఐటీసీ, టాటా స్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు నష్టాలు చవిచూశాయి. ఆసియా మార్కెట్లలో షాంఘై, హాంకాంగ్ మార్కెట్‌లు లాభపడగా.. దక్షిణ కొరియా, జపాన్ మార్కెట్లు నష్టాలు చవిచూశాయి. యూరోపియన్ మార్కెట్‌లు లాభాల్లో కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 68.07 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,665.82 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

### పేటీఎంలో యూపీఐ

## క్రెడిట్ లైన్ సదుపాయం

ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ పేటీఎం యూపీఐ క్రెడిట్ లైన్ సదుపాయాన్ని తీసుకొచ్చింది. 'పేటీఎం పోస్ట్‌పెయిడ్' పేరిట దీన్ని లాంచ్ చేసింది. సూర్యోదయ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంక్‌తో కలిసి ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఈ సదుపాయం ద్వారా యూపీఐ చెల్లింపులు చేసి వచ్చే నెల ఒకేసారి బిల్లు చెల్లించుకునే అవకాశాన్ని కల్పిస్తోంది. యూపీఐ వేదికగా స్వల్పకాలిక అవసరాలకు తీసుకునే డిజిటల్ రుణాలను క్రెడిట్ లైన్‌గా వ్యవహరిస్తారు. ఈ రుణం ద్వారా యూపీఐ యూజర్లు మర్చంటర్లకు స్కాన్ చేసి పేమెంట్లు చేయొచ్చు. వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలో నగదు నిల్వలతో సంబంధం లేకుండా మీకు అందుబాటులో ఉన్న ప్రీ అప్రూవ్ క్రెడిట్‌లైన్ నుంచి డెబిట్ అవుతుంది. బిల్లింగ్ సైకిల్ ఆధారంగా తిరిగి చెల్లింపులు చేయొచ్చు. ఇప్పటికే ఉన్న బ్యాంక్ వినియోగదారులతో పాటు కొత్త వినియోగదారులకూ ఈ సదుపాయం కల్పిస్తున్నట్లు పేటీఎం ఓ ప్రకటనలో తెలిపింది.

**ఎలా వాడాలి? ప్రయోజనమేంటి?**

-పేటీఎం యాప్ ఓపెన్ చేసి మర్చంట్ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి క్రెడిట్‌లైన్ ఎంపిక చేసుకుని చెల్లింపులు చేయొచ్చు.
-యూపీఐ మాదిరిగానే పిన్ ఎంటర్ చేసి లావాదేవీలను పూర్తి చేయొచ్చు.
-క్యూఆర్ కోడ్, ఆన్‌లైన్ కొనుగోళ్లు, యుటిలిటీ బిల్లు చెల్లింపులకు ఈ క్రెడిట్‌లైన్‌ను వినియోగించుకోవచ్చు.
-వ్యక్తుల నుంచి వ్యక్తులకు చెల్లింపులు చేసే వెసులుబాటు లేదు.
- బ్యాంకులో నగదులేని సందర్భాల్లో యూపీఐ క్రెడిట్‌లైన్ ఉపయోగపడుతుంది.
-నెలకు రూ.60 వేలు వరకు కొనుగోళ్లు చేయొచ్చు. 30 రోజుల వరకు వడ్డీలేని కాలాన్ని వినియోగించుకుని తిరిగి చెల్లింపులు చేయొచ్చు.
-ప్రతి నెలా ఒకటో తేదీని బిల్లింగ్ అవుతుందని పేటీఎం పేర్కొంది.
-ఒకసారి పేటీఎం పోస్ట్‌పెయిడ్ యాక్టివేట్ చేసుకున్నాక తక్షణమే చెల్లింపులకు అవకాశం లభిస్తుంది.
-మీరు వినియోగించుకున్న మొత్తానికి స్వల్ప మొత్తంలో ఫీజు చెల్లిస్తే సరిపోతుందని పేటీఎం పేర్కొంది.

## ముగిసిన ఐటీఆర్ గడువు..

### బిలేటెడ్ రిటర్న్స్ ఎలా ఫైల్ చేయాలంటే?

2025-26 మదింపు సంవత్సరానికి గాను ఐటీఆర్ దాఖలు చేసేందుకు గడువు ముగిసిపోయింది ఇన్‌కమ్ టాక్స్ డిపార్ట్‌మెంట్ పోర్టల్‌లో సాంకేతిక సమస్యలు ఏర్పడడంతో యూజర్ల ఫిర్యాదు మేరకు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు ఒకే ఒక్కరోజు గడువు పొడిగించిన సంగతి తెలిసిందే. మంగళవారం సాయంత్రం వరకు 7 కోట్లమంది పన్ను చెల్లింపుదారులు రిటర్నులు దాఖలు చేశారు. అయితే గడువు ముగిసినా ఐటీఆర్ ఫైల్ చేయడానికి అవకాశం ఉంది. గడువు ముగిసిన తర్వాత చేసే ఫైలింగ్‌ను బిలేటెడ్ రిటర్న్స్ అంటారు. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 139(4) ప్రకారం ఆలస్యంగా రిటర్నులను మదింపు సంవత్సరంలో డిసెంబరు 31వ తేదీ వరకు దాఖలు చేయొచ్చు. ఐటీఆర్‌ను సమర్పించడంలో ఆలస్యమైతే, ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 234ఎఫ్ కింద ఆలస్యపు రుసుము విధిస్తారు. ఈ ఫీజు ఆదాయం స్థాయిని బట్టి మారుతుంది.

## సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు ఆర్థిక భరోసా

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, సెప్టెంబర్ 17(నినాదం):** పేదలకు వైద్య ఖర్చులకు సంబంధించి ఆర్థిక భరోసా కల్పించే దిశ లో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ఎంతగానో దోహద పడుతుందని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వెల్లడించారు. మల్కాజ్గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ మల్కాజ్గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ నుండి ఆర్థిక సహాయం మంజూరైన లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం జరిగింది. మౌలాలి డివిజన్‌కు చెందిన సుకన్యకు రూ.60,000, జనార్దన్‌కు రూ.45,000 మరియు నేరేడ్మెట్ డివిజన్‌కు చెందిన దివ్యకు రూ.21,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎమ్మెల్యే లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, జేవీసీ వెంకన్న, అమినుద్దీన్, జీకే హనుమంతరావు, శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వంశీ ముదిరాజ్, ఉస్మాన్, శివ గౌడ్, సాయి గౌడ్, సుమన్ గౌడ్, మహేష్, దినేష్, సుధీర్, సుమన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పిఆర్ గ్లోబల్ స్కూల్లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 17 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ సెప్టెంబర్ 17ను ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకుంటోందని టిపిసిసి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి తెలిపారు. 1948లో ఈ రోజున హైదరాబాద్ రజాకారుల పాలన ముగిసి, హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో విలీనం అయింది.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ప్రజా పాలన ప్రజల కోసమే అనే నినాదంతో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అరకులైన వారికి అందజేస్తుందని ఆయన పేర్కొన్నారు.ప్రజలకు అవసరమైన సేవలను ప్రభుత్వ యంత్రాంగం సకాలంలో అందేలా చర్యలు చేపడుతుందన్నారు.గ్రామ, వార్డు స్థాయిల్లో ప్రజా సమస్యలు వినడం. సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి చేరేలా చూడడం ప్రజా పాలన లక్ష్యంగా వివరించారు.ప్రజల పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న ప్రజా పాలన ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని సొంటి రెడ్డి పెన్నారెడ్డి వివరించారు.

## ఉద్యమకారుడు విలియం సంస్మరణ సభ



**అల్వాల్, సెప్టెంబర్ 17(నినాదం):** ఉద్యమకారుడు మిలియ0 సంస్కరణ సభసంజీవరెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు .మలిదశ తొలిదశ ఉద్యమకారులు ఆయన ఉద్యమంలో పాల్గొన్న సందర్భంగా వారితో కలిసి ఉన్న సంబంధం గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉద్యమకారుడు వి ప్రకాష్ ,డి.ఎస్.పి పుష్పన్ కుమార్, మురుగేష్, సురేందర్ రెడ్డి, సీమ శ్రీనివాస్, పుట్నాల కృష్ణ, దయాకర్, సంతోష్, దోలి సుధీర్, శోభన్ బాబు ,ఢిల్లీ పరమేష్, ఉద్యమకారులు పాల్గొన్నారు.

## ఘనంగా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్



**జవహర్‌నగర్, సెప్టెంబర్ 17 (నినాదం):** పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను చేపట్టి ఆశించిన లక్ష్యాలను ఆయా పథకాల లబ్ధిదారుల కళ్ళల్లో మెరిసే సంతృప్తిని చూసినప్పుడే ప్రజాసంక్షేమం కోసం మోడీ కలలు సఫలం అవుతాయని మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ బస్ స్టాప్ వద్ద జవహర్ నగర్ ఈస్ట్ బిజెపి అధ్యక్షుడు కర్లపూడి జోగారావు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ 2014లో తొలిసారి ప్రధాని పదవి చేపట్టినప్పటి నుండి దేశం దృఢ సంకల్పంతో కఠిన నిర్ణయాలు తీసుకోవలసిన సందర్భాలను అనేక ఎదురయ్యాయని ఆయా సమయాల్లో దేశానికి ప్రయోజన ప్రయోజనకరమైన నిర్ణయాలు తీసుకోవడం మోడీ సాధించిన పెద్ద ఘనత అన్నారు. పెద్ద నోట్ల రద్దు జిఎస్టి విధానం ఆయన చేపట్టిన ఆర్థిక సంస్కరణలో అత్యంత కీలకమైన మన్నారు. 370 అధికరణ రద్దు మోదీ రాజకీయ ధైర్యానికి నిదర్శనమని జాతి సమగ్రత సమైక్యత పట్ల ఆయన నిబద్ధతకు ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమంలో రక్తదాన శిబిరం జవహర్ నగర్ కన్వీనర్ అనిల్ గుప్తా, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు మహేందర్ యాదవ్, పశ్చిమ శాఖ అధ్యక్షులు కమలాకర్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గిరి కత్తుల వెంకన్న, డాక్టర్ యాదగిరి, విష్ణువర్ధన్ రెడ్డి, అశోక్, శ్రీధర్, కనకరాజు, లిఖిత యాదవ్ ,మాధవి లత, యాదగిరి, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హక్కులతో పాటు భాధ్యతలు గుర్తించాలి

### స్పీకర్ ప్రసాద్ కుమార్



**వికారాబాద్, సెప్టెంబర్ 17(నినాదం):** హక్కులతో పాటు భాధ్యతలు నిర్వహించాలి అప్పుడే సమసమాజ నిర్మాణం సాధ్యమని శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో, తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో జిల్లా వ్యాప్తంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కేంద్రంలో ఆయన పాల్గొని పోలీసుల గౌరవందనం స్వీకరించారు జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ తమ హక్కులనుఉపయోగించుకుంటూ బాధ్యతలను విస్మరించకుండా దేశ సేవకు, దేశాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు.సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజని, భారత స్వాతంత్ర్య పోరాటంలో జాతీయ నాయకులు పాల్గొని బ్రిటిష్ వారి నుండి భారత జాతిని విముక్తి చేసినప్పటికీ ఆనాడు దేశవ్యాప్తంగా ఉన్న 562 సంస్థానాలలో మెజారిటీ సంస్థానాలు భారతదేశంలో విలీనమయ్యాయన్నారు. దేశమంతా 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్య సంబరాల్లో కేరింతలతో సంబరాలు చేస్తుంటే హైదరాబాద్ సంస్థాన ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్ర్యానికై పోరాడుతూనే ఉన్నారని అన్నారు. 85 శాతం ప్రజలు మాట్లాడే స్థానిక భాషపై అణచివేత, వెట్టిచాకిరి, బానిసత్వం కొనసాగిందని మరోవైపు నిజాం ప్రైవేట్ సైన్యం మరియు రజాకార్ల దమనకాండ కొనసాగడంతో ఈ నిర్బంధానికి వ్యతిరేకంగా తెలంగాణా ప్రజలు చైతన్యం అయి సాయుధ రైతాంగా పోరాటాలు చేసి ఎంతో మంది తమ ప్రాణాలు కోల్పోయారని సభాపతి ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతులను రుణ విముక్తి చేయడానికి దేశ చరిత్రలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించిందని అన్నారు. వికారాబాద్ జిల్లాలో రైతు రుణ మాఫీ పథకం క్రింద మొత్తం 1 లక్ష 358 మంది రైతన్నలకు 8 వందల 49 కోట్ల రూపాయలు రుణ మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయాన్ని అందజేస్తున్నట్లు, కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయగా ఈ పథకం క్రింద వికారాబాద్ జిల్లాలో ఖరీఫ్ పంట కాలానికి 2 లక్షల 76 వేల 537 మంది రైతులకు గాను 363 కోట్ల 10 లక్షల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. నిరుపేదల ప్రతి ఒక్కరి సొంత ఇంటి కల నిజం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని ఇందులో భాగంగా జిల్లాకు మంజూరైన 13 వేల 640 ఇళ్ళలో ఇప్పటివరకు 11 వేల 681 గృహాలు నిర్మించడానికి ఆమోదించడం జరిగిందని ఆయన అన్నారు. మహాలక్ష్మి పథకం క్రింద తెలంగాణ రాష్ట్రంలోని మహిళలందరికి ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించబడుచున్నదని అదేవిధంగా పేద కుటుంబాలకు 500 రూపాయలకే సబ్సిడీ వంట గ్యాస్ సిలిండర్ ను అంధించినట్లు చెప్పారు. గృహ జ్యోతి పథకం కార్యక్రమం ద్వారా జిల్లాలో 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుతున్న మొత్తం 1 లక్ష 39 వేల 812 కుటుంబాలకు ఉచితంగా సరఫరా జరుగుతున్నదని ఆయన తెలిపారు చేయూత పథకం ద్వారా వికారాబాద్ జిల్లాలో మొత్తం 1 లక్షా 9 వేల 283 మంది లబ్దిదారులకు ప్రతి నెలా 27 కోట్ల 36 లక్షల రూపాయల ఆసరా పెన్షన్లు చెల్లించబడుతోందని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద జిల్లాలో 19 వేల 888 కుటుంబాలకు 11 కోట్ల 93 లక్షల చెల్లింపులు చేయడం జరిగిందన్నారు. పేదలు కడుపునిండా, తృప్తిగా అన్నం తినాలనే మంచి మనసుతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా పదేళ్ళ తరువాత అర్హులైన వారందరికీ రేషన్ కార్డులను ఇచ్చే కార్యక్రమం జరుగుతున్నదని ఆయన అన్నారు. ప్రభుత్వ వసతి గృహాలలో ఉంటున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడానికి పది సంవత్సరాల తరువాత డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచామని ఆయన అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచిందని ఆయన తెలిపారు. జిల్లాలో 235 కోట్ల రూపాయల వ్యయంతో వికారాబాద్ మెడికల్ కళాశాల, కొడంగల్ లో 125 కోట్ల రూపాయలతో ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణంలో ఉన్నాయ ఆయన తెలిపారు. వికారాబాద్ లో నూతన జిల్లా ఆసుపత్రిని ప్రారంభించగా, పరిగి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 30 పడకల ఆస్పత్రి నుంచి 100 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయడానికి శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. 2047 నాటికి భారతదేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వానిదని ఆ సంకల్పానికి దార్శనిక పత్రమే తెలంగాణ రైజింగ్ 2047 అని సభాపతి తెలిపారు. 2035 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చే మహత్తర లక్ష్య పత్రంగా తెలంగాణ రైజింగ్ – 2047 ఉంటుందని, ఇది కేవలం ప్రణాళిక కాదు ప్రపంచ వేదికపై తెలంగాణను సగర్వంగా నిలబెట్టే సంకల్పంతో పనిచేస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా అభివృద్ధిలో ప్రజలు , ప్రజా ప్రతినిధులు , అధికారులను భాగస్వాములు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాల విద్యార్థినీల సాంస్కృతిక కార్యక్రమాలు , తెలంగాణ సారథి కళాకారులు ఆలపించిన గేయాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థినీలకు స్పీకర్ చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, తాండూర్ శాసన సభ్యులు మనోహర్ రెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, బీసీసీబీ డైరెక్టర్ కిషన్ నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ మనుచౌదరి




**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి సెప్టెంబర్17, (నినాదం):** ప్రభుత్వ ఉద్యోగులు తమ విధి నిర్వహణలో ప్రజలకు తమ వంతు సేవ అందిస్తూనే, తమ గౌరవాన్ని కాపాడుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి లు పాల్గొన్నారు. బుధవారం కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మను చౌదరి ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అందరికి తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ విధి నిర్వహణలో భాగంగా ప్రజలకు తాము చేయగలిగినంత సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. నీతి నిజాయితీగా తమ విధులు నిర్వహిస్తూ తమ గౌరవాన్ని కాపాడుకోవాలని తెలిపారు. అనంతరం తెలంగాణ గీతానికి గౌరవ వందనం చేసారు. ముందుగా జిల్లా కలెక్టరు, డిసిపి లు పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహాలు, జిల్లా గ్రంధాలయ సంస్థ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, డీఆర్డిఓ సాంబశివరావు, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్, డిఇఓ విజయకుమారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాంమోహన్, ఇంచార్జ్ డిఆర్డిఓ పిడి కాంతమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతి ఉత్సవాలు సంస్కృతీ, సంప్రదాయాలకు నిలయాలు

### దేశ నిర్మాణంలో విశ్వకర్మల పాత్ర కీలకం

### మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్



**జవహర్‌నగర్, సెప్టెంబర్ 17 (నినాదం):** భారతదేశ నిర్మాణంలో విశ్వకర్మల పాత్ర కీలకమని విశ్వకర్మ జయంతి ఉత్సవాలు సంస్కృతి సంప్రదాయాలకు నిలయాలని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ పేర్కొన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బుధవారం శ్రీ విరాట్ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ విశ్వకర్మ కులస్తులు దేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తున్నారని, భారత దేశ అభివృద్ధిలో కార్మికులు కళాకారులు వృత్తిదారుల పాత్రను ఎప్పటికీ మర్చిపోలేమన్నారు. విశ్వకర్మ జయంతి ఉత్సవాలు మన సంస్కృతి సంప్ర దాయాలకు నిలయాలుగా సంస్కృతి సంప్రదాయాల ఔన్నత్యాన్ని చాటుతూ సమాజంలో సామరస్యం పెంచే కార్యక్రమాలుగా వస్తున్నాయన్నారు. అలాగే విశ్వబ్రాహ్మణ సంఘం చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు ఎంతో స్లాగనీయమన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందని ఈ యజ్ఞానికి విరాట్ విశ్వబ్రాహ్మణ సంఘం కృషి అమోఘ మన్నారు. వీరి కృషి జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనే కాకుండా మేడ్చల్ నియోజకవర్గానికి మొత్తానికి విస్తరించాలని అన్నారు. సమాజం సంఘటితంగా ఉంటే వ్యవస్థ సంఘటితమవుతుందని వ్యవస్థ ద్వారా సమ సమాజ స్థాపనకు జరుగుతుందని తెలిపారు. అనంతరం ప్రత్యేక పూజలు హోమం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరు శ్రీనివాసరెడ్డి, మేడ్చల్ మార్కెట్ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ ,జిల్లా ఆర్టీఏ మెంబర్ భీముడి జయపాల్ రెడ్డి, జవహర్ నగర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, విశ్వకర్మ కుల పెద్దలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్రమోదీ జన్మదినం సందర్బంగా రక్తదాన శిబిరం

### ప్రశంసా పత్రాలు అందజేసిన భరత్ సింహారెడ్డి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 17 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీ లో ఎం.ఎస్. వాసు, విజయందర్ రెడ్డి ఆధ్వర్యంలో చిరంజీవి బ్లడ్ బ్యాంకు వారు నిర్వహించిన రక్తదాన శిబిరంలో పలువురు యువకులు పాల్గొని రక్త దానం చేశారు. ఈ కార్యక్రమానికి బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదా నం చేయడం ప్రాణదానంతో సమానమని, రక్తదానం చేయడం వలన ఆ వ్యక్తి శరీరంలో నూతన రక్తం ఏర్పడి ఆరోగ్యంగా జీవిస్తాడని పేర్కొన్నారు. ఆరోగ్యవంతులు ప్రతి సంవత్సరం కనీసం రెండు నుంచి మూడు పర్యాయాలు రక్తాన్ని దానం చేయాలని ఈ సందర్భంగా భారత్ సింహారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ 132 డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు, సత్తిబాబు, విఘ్నేష్ ముదిరాజ్, గిరిబాబు, మారుతీ నాయుడు, సత్య నారాయణ, బబ్లు,చందు, రాహుల్,కళ్యాణి శ్రీనివాస్, దేవి, పుష్ప, భారతి రెడ్డి, నార్ల కాంతి ప్రతాప్, నల్లనాగుల కృష్ణ,పెద్దింటి సాయిలు,ప్రభాకర్ రెడ్డి,పాపయ్య దొర, కూన మహేష్ గౌడ్, నాగదీప్ గౌడ్, వెంకట్,శ్రీకాంత్, మహేష్, శ్రవణ్, శివ, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం



**అల్వాల్, సెప్టెంబర్ 17(నినాదం):** “మహిళల ఆరోగ్యం – శక్తివంతమైన కుటుంబాలు” అనే లక్ష్యంతో కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న “స్వస్థ నారీ – సశక్త్ పరివార్ అభియాన్” కార్యక్రమం, రాష్ట్రంలో సెక్రటరీ (ఆరోగ్యశాఖ) మరియు కమిషనర్ (ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు (ప్రభుత్వ సెలవులు మినహా) 12 రోజులు ప్రత్యేక వైద్య శిబిరాల రూపంలో నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమం భాగంగా మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మొత్తం 121 ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. ప్రతి రోజు 11 వైద్య శిబిరాలు నిర్వహించబడతాయి. వీటిలో ఏరియా హాస్పిటల్ , కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (12), అర్బన్ హెల్త్ సెంటర్లు (28) లో ప్రత్యేక వైద్య శిబిరాలు జరుగుతాయి. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడి చేతుల మీదుగా కేంద్ర స్థాయిలో ప్రారంభించబడిన అనంతరం, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి శ్రీమతి ఉమా గౌరి ఆధ్వర్యంలో ఆల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిసి హెచ్ ఎస్శ్రీమతి సునీత, సూపర్ డెంట్ శ్రీమతి రాధ, అసిస్టెంట్ కమిషనర్ యాదగిరి అల్వాల్ శాఖ ప్రోగ్రాం అధికారులు: శ్రీదేవి, మహేశ్వరి, సత్యవతి, చంద్రకళ, గీత, శ్రీ కౌశిక్, వసంత కుమారి డిప్యూటీ డిఎంహెచ్వోస్పెషలిస్ట్ వైద్యులు: డా. శ్వేత, డా. సలీం, డా. యశ్వంత్, డా. శిరీష ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈకార్యక్రమాన్ని ఆల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా. శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించగా, డా. సుప్రియ, డా. అనెగ్, డా. శైలజ తదితర సిబ్బంది కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ప్రత్యేక వైద్య శిబిరాల్లో అందించబడే సేవలు:ప్రసూత గైనకాలజీ, చిన్నపిల్లల, నేత్ర, దంత, చర్మ, ఈఎన్?టి, సైకియాట్రీ తదితర నిపుణుల వైద్య సేవలు.బీపీ, షుగర్, క్యాన్సర్, టిబి, హిమోగ్లోబిన్ సమస్యలపై పరీక్షలు సలహాలు గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు ప్రత్యేక పరీక్షలు, అవసరమైన మందుల పంపిణీ కౌన్సిలింగ్అవసరమైతే పెద్ద ఆసుపత్రులకు రిఫరల్ సదుపాయం.పోషణ అభియాన్ లో భాగంగా రక్తహీనత నివారణ, పోషకాహారం పై అవగాహన.బలహీనంగా ఉన్న పిల్లలకు ప్రత్యేక చికిత్ అవగాహన.కిశోర బాలికలకు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు.మానసిక ఆరోగ్య నిపుణులచే ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుంది.

## ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

### డ్రైనేజీ పనులు ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 17 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ 130 డివిజన్ అపురూప కాలనీ మెయిన్ రోడ్ లో డ్రైనేజీ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించి విన్నపించగా రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా డ్రైనేజీ కొరకు రూ.13 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించారు. బుధవారం డివిజన్ అధ్యక్షులు సోమన్న గారి శ్రీధర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ హరి కిరణ్ పటేల్ ఆధ్వర్యంలో కొలను హనుమంత రెడ్డి డ్రైనేజీ పనులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడమే రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో ప్రజల విన్నపానికి స్పందించి కావాల్సిన నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ కొలను హనుమంత రెడ్డిని శాల్వాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు తిప్పారెడ్డి, సెక్రటరీ రమణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరణ్, చందు, వీరేశ్ గుప్తా, డివిజన్ జనరల్ సెక్రెటరీ నాగిరెడ్డి, కోశాధి కారి భాస్కర్ రెడ్డి, కాలనీ సొసైటీ సభ్యులు గణేషన్, సీతారాం రెడ్డి, అంజిరెడ్డి, ఆకుల కృష్ణ, దయాకర్ రెడ్డి, రాజు చారి, సురేందర్ రెడ్డి, ఇన్నయ్య రెడ్డి, ఆదినారాయణ, మోహన్ రావు, రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు యాసిన్ గఫార్, మహిళ అధ్యక్షురాలు తులసి, శైలజ, నాగ శిరోమణి, ప్రసన్న,యూత్ నాయకులు శ్యామ్, జానీ, హరి, వాసు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనరేట్‌లో ప్రజాపాలన వేడుకలు

### జాతీయ జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపిన సీపీ సుదీర్ బాబు




**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,సెప్టెంబర్17,(నినాదం):** సెప్టెంబర్ 17 తెలంగాణ విలీన దినోత్సవ వేడుకలు అంబర్ పేట్ కార్ హెడ్ క్వార్టర్ లో సిపి సుధీర్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ప్రజాపాలన దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేసారు. 1947 స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలోనే కొనసాగిందని అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో ఆపరేషన్ పోలో విజయవంతమైన అనంతరం 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ భారత యూనియన్‌లో విలీనం అయినట్లు ప్రకటించారని గుర్తు చేశారు. అందుకే తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు. ప్రజా పాలన యొక్క ప్రాముఖ్యత, పారదర్శక పరిపాలన ద్వారా ప్రజలకు అందే లాభాలను వివరించారు. అలాగే ప్రజల భద్రత, శాంతి భద్రతా పరిరక్షణలో ప్రతి పోలీసు సిబ్బంది మరింత కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డిసిపి పద్మజా, ఎల్బినగర్ డిసిపి ప్రవీణ్ కుమార్ , డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు, డీసీపీ ఎస్ఓటి రమణ రెడ్డి, డిసిపి ట్రాఫిక్ 1 మనోహర్, డిసిపి ట్రాఫిక్ 2 శ్రీనివాసులు, డిసిపి సైబర్ క్రైమ్స్ నాగలక్ష్మి, డిసిపి ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, డీసీపీ హెడ్ క్వార్టర్ శ్యామ్ సుందర్, అడిషనల్ డీసీపీలు, ఏసిపిలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలన తీరుపై ఆగ్రహంతో ప్రజలు

### జూబ్లీ హిల్స్ నుండే బిఆర్ఎస్ విజయయాత్ర

### ఎన్నికల సన్నాహక సమావేశంలో శ్రీనగర్ కాలనీ ఇంఛార్జి ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్17, (నినాదం):** సోమాజిగూడ మాజీ కార్పొరేటర్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి హాజరైన పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు.. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత 22 నెలలుగా కాంగ్రెస్ పార్టీ అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలపై రాష్ట్ర ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్న ఈ ఉప ఎన్నికలో పార్టీ నేతలంత కలిసికట్టుగా పనిచేసి, జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి విజయయాత్రను తిరిగి ప్రారం భించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ అహమద్, అబ్బు ఖాన్, మోహన్, మధుకర్ యాదవ్, నర్సింగ్ గౌడ్, మారుతి, రాములు, కవిత ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ , గంధం నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చీఫ్ విప్



**వికారాబాద్, సెప్టెంబర్ 17 (నినాదం ):** బషీరాబాద్ మండలం నీళ్లపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన మాజీ సర్పంచ్ నర్సింలు తండ్రి ముత్యప్ప మృతి చెందిన నేపథ్యంలో ఆయన కుటుంబాన్ని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ మహేందర్ రెడ్డి బుధవారం పరామర్శించారు. ముత్యప్ప మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. కుమారుడు నర్సింలు, భార్య శారదమ్మ లను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు సుధాకర్ రెడ్డి, మోహన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బాబు నాయక్, సహకార సంఘం డైరెక్టర్ పెంటప్ప, గ్రామస్తులు వెంకటప్ప ,ఎత్తిరి రాజు, ఉప్పరి నర్సింలు, కురువ మానెప్ప, పీకే రాములు తదితరులు ఆయనతో ఉన్నారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**ప్రధానమంత్రి పుట్టిన రోజు పురస్కరించుకొని రక్తదానం**

**పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు**



**జమ్మికుంట, సెప్టెంబర్ 17 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలోని బిజెపి కార్యాలయం లో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు జాతీయ జెండాను ఎగరవేశారు. అదేవిధంగా భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు. మోడీ పుట్టినరోజు పురస్కరించుకొని రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా జమ్మికుంట తహసిల్దార్ వెంకటరెడ్డి ప్రారంభించారు. పలువురు బిజెపి నాయకులతో పాటు కార్యకర్తలు ప్రజలు రక్తదానం చేశారు. నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని జమ్మికుంట శివాలయం లో ఓబిసి జమ్మికుంట మండల అధ్యక్షులు దొంతరవేన రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన అత్యవసర పరిస్థితుల్లో ఉండే వారికి పునర్జన్మ ఇచ్చిన వారం అవుతామని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో బండారి బాలచందర్ ,సంపత్ రావు, గట్టు వీరన్న, పుల్లూరి ఈశ్వర, సాయి, మల్లికార్జునరావు, ఇటుకల స్వరూప, బచ్చు శివన్న కైలాస కోటి గణేష్, శంకర్, వెంకట్రాజం మహేందర్ మహేష్ అరవింద్ దేవరాజు మహేష్ ,సత్యనారాయణ, రోషన్ పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

**హుజురాబాద్ ఆల్ఫోర్స్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు**



**జమ్మికుంట, సెప్టెంబర్ 17 (నినాదం) :**తెలంగాణ సంప్రదాయాలకు సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వోడితలప్రణవ్ అన్నారు. బుధవారం హుజరాబాద్ పట్టణం లోని ఆల్ ఫోర్స్ పాఠశాలల చైర్మన్ నరేందర్ రెడ్డి తో కలిసి ఆయన బతుకమ్మ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతికి సాంప్రదాయానికి మారుపేరు బతుకమ్మ పండుగ అని తెలంగాణ వ్యాప్తంగా తొమ్మిది రోజులపాటు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి తెలంగాణ ఆడపడుచులు అంగరంగ వైభవంగా పండుగను జరుపుకుంటారని వారందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు వారు తెలిపారు. ప్రశాంతమైన వాతావరణం లో బతుకమ్మ పండుగ జరుపుకోవాలని అన్నారు. అనంతరం చిన్నారులు చేసిన నృత్యాలు పలువురిని ఆకర్షించాయి.

## త్వరలో డబుల్ బెడ్ రూం ఇళ్ల పంపిణీ

**కమలాపూర్‌లో డబుల్ ఇండ్లను పరిశీలించిన ప్రణవ్**



**జమ్మికుంట, సెప్టెంబర్ 17 (నినాదం) :**కమలాపూర్ మండల కేంద్రంలో త్వరలోనే డబుల్ బెడ్రూం ఇళ్లను పంపిణీ చేయబోతున్నామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. బుధవారం నాడు కమలాపూర్ మండల కేంద్రంలో అసంపూర్తిగా నిర్మించిన డబుల్ ఇళ్లను ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అసంపూర్తిగా నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్ల మరమ్మతుల కోసం సంబంధిత మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పూర్తి వివరాలు అందజేశామనీ ఆ పనులు జరుగుతున్నాయని అన్నారు. కమలాపూర్ లో 320,గూడూరు గ్రామంలో 50,మర్రిపల్లి గూడెం గ్రామంలో 50 అర్హులైన నిరుపేదలకు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని,ఆర్థిక ఇబ్బందులు ఉన్న కూడా ఒక్కొక్కటిగా హామీలు అమలుపరుస్తూన్నామనీ,అర్హులైన వారికి అందరికి ఇల్లు ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతిలో ప్రభుత్వ విప్



**వేములవాడ, సెప్టెంబర్ 17 (నినాదం) :** వేములవాడ పట్టణం భగవంతరావునగర్ లో విశ్వకర్మ జయంతిలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సంఘం అభివృద్ధి కి ప్రత్యేక అభివృద్ధి నిధుల నుండి మంజూరు అయిన 6 లక్షల ప్రొసీడింగ్ కాపీ ని సంఘ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ శేషాద్రిని రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధక్షుడు చంద్రగిరి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, నాయకులు చిలుక రమేష్, పుల్కం రాజు, మందలోజు సందీప్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణలో మనందరం ఏకతాటిపై నడవాలి

**ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి**




**కరీంనగర్, సెప్టెంబర్ 17(నినాదం):**నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అనేకమంది మహనీయులు తమ ప్రాణాలను పణంగా పెట్టి వీరోచిత పోరాటం చేసి, త్యాగఫలితంగా మనం స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అనుభవిస్తున్నాం. ఈ సందర్భంలో కరీంనగర్‌లో ఘనంగా నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పరిరక్షణలో మనందరం ఏకతాటిపై నడవాలి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బంధు, రైతు భీమా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, మహాలక్ష్మి, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వంటి పథకాలు ప్రజల అభ్యున్నతికి దోహదపడుతున్నాయి అని పేర్కొన్నారు. తరువాత మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , జిల్లా కలెక్టర్ పమేల సత్పతి, ఐఏఎస్ ని కలిసి పుష్పగుచ్ఛం అందించి ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీచరణ్ గౌడ్, జిల్లా కార్యదర్శి సంఘము లక్ష్మణ్ రావు, ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మేందర్ సింగ్, రాగి శ్రీనివాస్, ఒంటెల రవీందర్ రెడ్డి, ఒంటెల ప్రసాద్ రెడ్డి గంగారపు రమేష్ ఏ వి రాజేశ్వరరావు, కోట రామస్వామి, శంకర్, పెండ్యాల కేశవరెడ్డి, లింగయ్య, కొండయ్య, నగేష్, అస్గర్, అల్లే శ్రీనివాస్, కాంతయ్య, పవన్, కమలాకర్, తిరుమల్, కరుణాకర్ తదితర ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో స్వచ్ఛత హి భారీ ర్యాలీ

**ప్రజలు, యువకులు పరిశుభ్యంలో భాగస్వామ్యులు కావాలి**

**మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్**



**జమ్మికుంట, సెప్టెంబర్17 (నినాదం):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం స్వచ్ఛత హీ సేవ మెగా ర్యాలీని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ఈ నెల 17 నేటి నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలను, స్వచ్ఛంద సంస్థలను, ప్రజా సంఘాలను, భాగస్వామ్యం చేస్తూ పురాతన ఇనోవేటివ్ దేవాలయాలను, స్థలాలను క్లీన్ చేస్తామని ఇందుకు అందరూ భాగస్వాములు కావాలని, స్వచ్ఛత హీ సేవ కార్యక్రమానికి ప్రజలు, యువకులు ప్రతి ఒక్కరు భాగస్వాములు అయి జమ్మికుంట మున్సిపాలిటీని క్లీన్ సిటీగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సతీష్, మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, శానిటరీ ఇన్ స్పెక్టర్ సదానందం, ఈఈ శ్రీకాంత్ లతో పాటు మెప్మా అర్పిలు, పారిశుధ్య కార్మికులు, సంఘ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# పోషకాహార లోపం లేని సమాజ నిర్మాణమే లక్ష్యం

**నెరవేర్చేందుకు పునరంకితమై పని చేద్దాం**

**జగిత్యాల ఐసీడీఎస్ పీడీ డాక్టర్ నరేష్**

**కోరుట్ల, సెప్టెంబర్ 17 (నినాదం) :**పోషకాహార లోపం లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రణాళికాయుతంగా వెళ్తున్న ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చేందుకు పునరంకితమై పని చేద్దామని జగిత్యాల ఐసీడీఎస్ పీడీ డాక్టర్ నరేష్ అన్నారు. కోరుట్ల పట్టణ సినారే కళాభవన్ పోషణ్ భీ పడాయి భీ పై కథలాపూర్, కోరుట్ల పట్టణ,కోరుట్ల మండలానికి చెందిన అంగన్ వాడీ టీచర్లకు మూడు రోజుల శిక్షణ నిర్వహించారు. మూడవ రోజైన బుధవారం ముగింపులో కార్యక్రమంలో ముఖ్యఅతిగా పాల్గొన్న ఐసీడీఎస్ పీడీ డాక్టర్ నరేష్ మాట్లాడుతూ పోషకాహార లోపం లేని భారతదేశం నిర్మాణమే లక్ష్యంగా పోషణ్ అభియాన్ భారత ప్రధాని నరేంద్ర మోడీ 2018 లో ప్రారంభించారని పోషకాహారం, పిల్లల అభివృద్ధి ఫలితాలలో మెరుగుదలను వేగవంతం చేయడం ఈ పథకాన్ని



లక్ష్యం అని తెలిపారు. అంగన్‌వాడీ పోషణ్ 2.0గా మార్చారని, 6 నెలల నుండి 6 సంవత్సరాల పిల్లలు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, కౌమారదశలో ఉన్న బాలికలకు పోషకాహారాన్ని అందిస్తుందన్నారు. పిల్లలు, తల్లుల పట్ల నిబద్ధతను ప్రదర్శిస్తాయి - ప్రీ-స్కూల్, విద్య,



పోషకాహార లోపం లేని ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణానికి పునరంకితమై పని చేయాలని జగిత్యాల ఐసీడీఎస్ పీడీ డాక్టర్ నరేష్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ సీడీపీఓ కాసుపాక మణెమ్మ, సూపర్ వైజర్లు అలవాల భారతి, టీ. శోభారాణి, కథలాపూర్, కోరుట్ల పట్టణ, మండలాల చెందిన అంగన్ వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## మోడీ జన్మదిన సందర్భంగా శివాలయంలో అన్నదానం



**జమ్మికుంట, సెప్టెంబర్ 17 (నినాదం) :**భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు దొంతర వేణ రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో పట్టణంలోని శివాలయంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ, భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు అన్నదానం చేయాలని సంకల్పంతో పట్టణంలోని శివాలయంలో ప్రధాని పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించి సుమారు 15 మందికి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కల్మషం లేని మనిషి నీతి నిజాయితీకి మారుపేరైన ప్రధాని మోడీ నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ భగవంతుడిని ప్రార్థించినట్లు రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుల్లూరి ఈశ్వర్ తోపాటు పలువురు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్యసాయి మానసిక పాఠశాలలో ఘనంగా మోడీ జన్మదిన వేడుకలు

**జమ్మికుంట, సెప్టెంబర్ 17 (నినాదం):** జమ్మికుంట పట్టణంలో గల శ్రీ సత్యసాయి మానసిక వికలాంగుల పాఠశాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం బిజెపి మండల నాయకులు గాదే మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట మాజీ సర్పంచ్ సురేందర్ రాజ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశాన్ని ప్రపంచంలో అన్ని రంగాలలో మొదటి స్థానంలో తీసుకురావడంలో ఆశ్లేష కృషి చేశారని వారు కొనియాడారు. ప్రపంచ గురువుగా దేశ ఔన్నత్యాన్ని దేశ సమగ్రతను కాపాడడంలో తనదైన ముద్రను, నాయకత్వ లక్ష్యాన్ని పునికి పుచ్చుకొని భారతదేశాన్ని శత్రుదేశాల కాపాడడంలో నిరంతరం కష్టపడుతూ భారతదేశాన్ని ఆదర్శంగా నిలిచారని వారు కొనియాడారు. గుజరాత్ రాష్ట్రంలో నిరుపేద కుటుంబంలో జన్మించిన మోడీ భారతదేశ ప్రధాని కావడం ఎంతో గర్వకారణంగా ఉందని వారు సంతోషం వ్యక్తం చేశారు. దేశభక్తి పునికి పుచ్చుకొని ఆర్ఎస్ఎస్ లో కార్యకర్తగా చేరి ఎన్నో ఉన్నత పదవులు అధిరోదించిన మహోన్న నేత అని వారు కొనియాడారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ, పారిశ్రామిక రంగాన్ని అగ్రరాజ్యాల పోటీకి నిలిపిన పరిపాలన దక్షుడిగా వారు దేశానికి ఎన్నో సేవలు




అందించాలని వారు గుర్తు చేశారు.. మోడీ పరిపాలనలో భారతదేశంలో అనేక నూతన సంస్కరణను చేపట్టారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఈటల అభిమానులు,నరేందర్, రాచపల్లి వెంకటేష్,రాములు, నిమ్మల శంకర్ పొట్యాల మల్లేష్, కొమురయ్య రాజు, మధుకర్, ప్రవీణ్, సుధాకర్, కుమార్, సమ్మిరెడ్డి, హబీబ్, శేఖర్, మహేంద్ర చారి, ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ గర్ల్స్ హైస్కూల్‌లో ఘనంగా స్పోర్ట్స్ మీట్

**కరీంనగర్, సెప్టెంబర్ 17(నినాదం):**విద్యార్థులకు ప్రాథమిక దశ ఉండే వివిధ క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాలని మన వాటిలో పాల్గొనేందుకు ప్రోత్సాహం అందించి విజేతలుగా నిలపాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాల పల్లిలోని అల్ఫోర్స్ గర్ల్స్ హై స్కూల్లో వేడుకగా నిర్వహించి నటువంటి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలని ప్రారంభించారు. పోటీల ప్రారంభానికి ముందు క్రీడాకారులను పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని కనబరచాలని వాటిలోని విషయాలను సాధన చేసి పట్టు సాధించి వివిధ స్థాయిలలో పోటీలకు ప్రాతినిధ్యం వహించి ప్రతిభ చాటి గెలవాలని వారు



మాట్లాడారు. పాఠశాల స్థాయి నుండి నిపుణులు అయినా వ్యాయామ ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ విజేతలుగా నిలపడం చాలా సంతోషకరమైన విషయమని చెప్పారు. క్రీడలు యొక్క ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని పాఠశాల లో ప్రత్యేక ప్రణాళికలను రూపొందిస్తూ, వివిధ పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలుపుతూ ప్రణాళికలో భాగంగా నేడు విద్యార్థులకు ఫుట్బాల్, వాలీబాల్, త్రోబాల్, హ్యాండ్ బాల్, కబడ్డీ, టెన్నికాయింట్, ఖో-ఖో తదితర పోటీలను నిర్వహించడం జరిగిందని చెప్పారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు త్వరలో నిర్వహించబోయే ప్రత్యేక వేడుకలలో అతిథుల చేతుల మీదుగా ప్రధానం చేయడం జరుగుతుందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారమిత పాఠశాలలో తెలంగాణ విమోచన ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**కరీంనగర్, సెప్టెంబర్ 17(నినాదం):**స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ సిబిఎస్ఇ పాఠశాలలో తెలంగాణ విమోచన దినోత్సవం ప్రజాపాలన దినోత్సవాన్ని, దేశభక్తి, ఉత్సాహం విద్యాపరమైన ఆత్మపరిశీలనతో జరుపుకున్నారు. రాష్ట్ర విశిష్ట చరిత్రను, ప్రజాస్వామ్య స్ఫూర్తిని స్మరించుకునే విధంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాక ఆవిష్కరణతో ప్రారంభమై,జాతీయ గీతం ఆలాపనతో సాగింది. అనంతరం, డైరెక్టర్ హన్మంతరావు, ప్రిన్సిపాల్ గోపికృష్ణ ప్రేరణాత్మక ప్రసంగాలు చేసి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు తెలంగాణ ప్రయాణంలో సెప్టెంబర్ 17వ తేదీకి ఉన్న ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. పారమిత హెరిటేజ్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ విమోచన పోరాట వారసత్వాన్ని మాత్రమే కాకుండా ప్రజాస్వామ్య మార్గదర్శక వ్యవస్థ యొక్క ఉజ్వలతను కూడా వెలుగులోకి తెచ్చింది. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఈ. ప్రసాద్ రావు విద్యార్థులు,ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు తెలంగాణ



విమోచన, ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రష్మిత, కె.హన్మంతరావు, ప్రిన్సిపాల్ గోపికృష్ణ, కోఆర్డినేటర్లు రబీంద్ర పాత్రో, నాగరాజు, రాము, భవాని నిఖిత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## వేములవాడలో ప్రధాని జన్మదిన వేడుకలు

**ఆలయంలో బిజెపి నాయకుల ప్రత్యేక పూజలు**

**వేములవాడ, సెప్టెంబర్ 17 (నినాదం) :** దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను భారతీయ జనతా పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బిజెపి సీనియర్ నాయకులు ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో తొలుత రాజన్న ఆలయంలో కోడె మొక్కు చెల్లించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం ముందు పట్టణ అధక్షుడు రాపెల్లి శ్రీధర్, నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ప్రధాని మోడీ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండి రానున్న రోజుల్లో దేశాన్ని అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకువెళ్లాలని స్వామివారిని వేసుకున్నట్లు తెలిపారు. బిజెపి నాయకులు గోపు బాలరాజు, రేగుల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



## మోడీ పాలనలో దేశాభివృద్ధి

**బిజెపి నియోజకవర్గ ఇంచార్జి వికాస్ రావు**

**బిజెపి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**

**వేములవాడ, సెప్టెంబర్ 17 (నినాదం) :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని బిజెపి వేములవాడ నియోజక వర్గ ఇంచార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను బుధవారం నాడు పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పలువురు రక్తం దానం చేశారు. అనంతరం వికాస్ రావు మాట్లాడుతూ వివిధ సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథం వైపు తీసుకు వెళుతున్న గొప్ప నాయకుడు ప్రధాని మోడీ అని కొనియాడారు. రానున్న రోజుల్లో మోడీ నాయకత్వాన్ని మరింత బలపరచాల్సిన అవసరం ఉందని అన్నారు. అంతకు ముందు సెప్టెంబర్ 17



తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అమరవీరులకు నివాళులర్పించారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకపోవడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, వేములవాడ పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్, సీనియర్ నాయకులు అల్లాడి రమేష్, ఎర్రం మహేష్, బండ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం



**జమ్మికుంట, సెప్టెంబర్ 17 (నినాదం) :**జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జమ్మికుంట మండల్ లెవల్లో ఉత్తమ ఉపాధ్యా యురాలు గా ఎంపిక కాబడిన ఎంపీయుపిఎస్ విలాసాగర్ పాఠశాల ఉపాధ్యాయురాలు బి.స్వప్న ను బుధవారం విలాసాగర్ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఉపాధ్యాయ బృందం గ్రామ సెక్రెటరీ పిల్లలు పూలమాల శాలువాతో ఘనంగా సన్మా నించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయురాలు స్వప్న అందించిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత స్వప్న మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు వారు అందించిన సేవలు సహాయ సహకారాలు మర్చిపోలేనని వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి రజాక్ పాషా ఉపాధ్యాయ బృందం కుర్ర శ్రీనివాస్, కుమారస్వామి , రజిత, గ్రామ సెక్రటరీ విష్ణు మరియు పిల్లలు పాల్గొన్నారు.

## హన్మాజీపేటలో కంటి వైద్య శిబిరం



**వేములవాడ, సెప్టెంబర్ 17 (నినాదం) :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ లో భాగంగా రాష్ట్ర హెల్త్, మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమీషనర్, రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు కంటి వైద్య శిబిరం నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ రత్నమాల పాల్గొని 50 మందికి కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అక్టోబర్ 2 వరకు మండలంలోని అన్ని సబ్ సెంటర్లలో వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ



**మల్యాల, సెప్టెంబర్ 17( నినాదం):** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని బుధవారం మల్యాల మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు. తాసిల్దారు కార్యాలయం వద్ద తహసిల్దార్ వసంత, మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రత్యేక అధికారి రఘువరన్, మండల విద్యాధికారి కార్యాలయ వద్ద జయసింహారావు, పిఆర్ కార్యాలయం వద్ద చంద్రశేఖర్ ,ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిడిపిఓ వీరమని, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ నరేష్ ,మల్యాల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి శ్రీకాంత్,తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు.

# మహనీయుల త్యాగఫలమే తెలంగాణ

## రాచరిక వ్యవస్థకు స్వస్తి పలికింది సెప్టెంబర్ 17నే
## సాయుధపోరాటంలో ప్రాణత్యాగాలు మరువలేనివి
### రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ డా. బెల్లయ్యనాయక్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఆనాడు ఎంతో మంది మహనీయుల త్యాగఫలమే మన తెలంగాణ అని, పరిపాలనలో ప్రతి నిర్ణయం సందర్భంలో వారి త్యాగాలు గుర్తుంటాయని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ డా. బెల్లయ్య నాయక్ అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముందుగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాలుగు కోట్ల ప్రజల సంక్షేమమే గీటురాయిగా ప్రజా ప్రభుత్వ పాలన సాగుతోందని, తెలంగాణ ప్రజలే ఈ రాష్ట్ర ప్రస్థానానికి నావికులని, వారి ఆలోచనలే ప్రభుత్వ ఆచరణ, వారి ఆకాంక్షలే... ప్రభుత్వ కార్యాచరణ తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఆనాడు 77 సంవత్సరాల క్రితం తెలంగాణ గడ్డపై రాచరికానికి, నియంతృత్వానికి, పెత్తందారీ తనానికి వ్యతిరేకంగా సాయుధ వీరులు నిజాం నిరంకుశ రాజును, ఆనాటి రాచరిక వ్యవస్థను ముట్టడించి తెలంగాణ బానిస సంకెళ్లు తెంచిన చారిత్రాత్మక ఘట్టం సెప్టెంబర్ 17, 1948న మన రాష్ట్ర రాజధాని హైదరాబాద్ గడ్డపై ఆవిష్కృతమైందన్నారు. రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవం కోసం రాచరిక పోకడపై చేసిన తిరుగుబాటు అది పేర్కొన్నారు. తమ ప్రాణాలను ఒడ్డి సాయుధ పోరాటానికి ఊపిరి పోసిన నాటి సాయుధ పోరాటంలో ఎందరో తమ జీవితాలను త్యాగం చేశారని కొనియాడారు. సర్వం కోల్పోయినా లక్ష్య సాధనలో వెనుకంజ వేయక ఆనాటి సాయుధ పోరాటంలో ప్రాణాలు వదిలిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించాలన్నారు. ఈ నెల 21 నుండి ప్రారంభం కానున్న బతుకమ్మ, దసరా సంబురాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని, బతుకమ్మ తెలంగాణ ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకని, పూల పండుగని, మహిళలు పెద్దఎత్తున బతుకమ్మను పేర్చి ఆట, పాటలతో కొలిచే వేడుకని, ఈ పండుగలను మహిళలు ఘనంగా జరుపుకోవాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని 8 వేల 129 మహిళా స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉన్న 85,083 మంది మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణి కార్యక్రమం చేపడుతోందని తెలిపారు. మారుమూల గ్రామాలు, నిరుపేదలు నివసిస్తున్న మన జిల్లా సమగ్రాభివృద్ధికి నిరంతర కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డికి, పార్లమెంటు, శాసనమండలి, శాసనసభ్యులకు, జిల్లా ప్రజలకు, ప్రభుత్వ యంత్రాంగానికి, పాత్రికేయులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ వేడుకల్లో శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఏఎస్పి నరేష్ కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు, పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరం



**ఎల్కతుర్తి. సెప్టెంబర్17(నినాదం):** తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో బిజెపి జెండా ఎగురవేసారు .ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.మండల బీజేపీ అధ్యక్షులు మంతుర్తి శ్రీకంత్ యాదవ్ మాట్లాడుతూ.మోడీ గారు కేవలం ఒక రాజకీయ నాయకుడే కాదు – ఆయన కష్టపడి పనిచేయడం, నిజాయితీ, దేశాభివృద్ధి పట్ల అంకితభావం అంటే ఏమిటో చూపించిన మహానుభావుడు. చిన్న వయసులోనే కష్టాలు అనుభవించి, సాధారణ టీ అమ్మే బాలుడి నుండి దేశ ప్రధానిగా ఎదగడం ఆయన పట్టుదల, కృషి, ఆత్మవిశ్వాసానికి నిదర్శనం.దేశ అభివృద్ధి కోసం ఆయన చేపట్టిన సంస్కరణలు మనందరికీ తెలిసిందే – డిజిటల్ ఇండియా, స్వచ్ఛ భారత్, మేక్ ఇన్ ఇండియా, ఉజ్వల యోజన, జల్ జీవన్ మిషన్ వంటి కార్యక్రమాలు కోట్లాది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయి. అంతర్జాతీయ వేదికలపై భారత్ గౌరవాన్ని మరింత పెంచి, దేశాన్ని ప్రపంచానికి ఒక మార్గదర్శకంగా నిలబెట్టారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు. వివిధ గ్రామాల బీజేపీ గ్రామశాఖ అధ్యక్షులు. కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పటేల్ కృషి పట్టుదలతోనే భారతదేశంలో తెలంగాణ విలీనం

### ప్రజల రక్షణే ధ్యేయంగా అందుబాటులో ఉండి సేవలందించాలే..
### ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి, పట్టుదలతో 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ సువిశాల భారతదేశంలో విలీనం అయ్యి ప్రజాస్వామ్య దశలోకి ప్రవేశించిందని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే వివరించారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఆనాడు రాచరిక పరిపాలన నుండి ప్రజల పాలన వైపు వచ్చిన ఈ పరివర్తన ప్రజాస్వామ్య శక్తికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రజల రక్షణే తమ ధ్యేయమని, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని సూచించారు. అధికారులు, సిబ్బంది మరింత సమన్వయంతో, నిజాయితీతో విధులు నిర్వహించి జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ నరేష్ , డీఎస్పీ సంపత్ రావు, ఆర్ఐ రత్నం, సిఐలు ఎస్ఐలు, డిపిఓ స్టాఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిపిఓలు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలి

### సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్



**మిర్యాలగూడ సెప్టెంబర్ 17 (నినాదం):** ప్రజా సంక్షేమం, రెవెన్యూ శాఖ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని, బాధ్యతాయుతంగా తమ విధులను సమర్థవంతంగా జిపిఓ లు నిర్వహించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి అన్నారు. మిర్యాలగూడ డివిజన్ పరిధిలో కొత్తగా నియమించబడిన గ్రామ పరిపాలన అధికారులు (జీపీఓ)లకు గురువారం నుంచి శుక్రవారం వరకు మూడు రోజులపాటు సబ్-కలెక్టర్ కార్యాలయం, మిర్యాలగూడ లో ఏర్పాటు చేశారు. జిపిఓల శిక్షణ తరగతులను సబ్ కలెక్టర్ పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు సమర్థవంతంగా చేరేలా అంకితభావంతో నిజాయితీతో పని చేయాలని జీపీఓలను ఆదేశించారు. జీపీఓలకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమం డి ఏ ఓ శ్రీనివాస్ శర్మ, తహసీల్దార్లు సురేష్, కృష్ణయ్య, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా అందక అన్నదాత ఆగ్రహం



**నూతనకల్ సెప్టెంబర్ 17 (నినాదం):** మండల కేంద్రంలో యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నామని..పనులన్నీ మానుకొని క్యూలైన్ లో గంటల తరబడి కుటుంబ సభ్యులంతా కార్యాలయాల వద్ద ఉదయం నుంచి పడిగాపులు పడాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.బుధవారం నూతనకల్-దంతాలపల్లి ప్రధాన రహదారిపై వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రైతులు ఆందోళనకు దిగారు.దీంతో వాహనాలు నిలిచిపోవడంతో పోలీసులు చేరుకొని రైతులతో మాట్లాడి అందరికీ యూరియా చేరేలా చర్యలు తీసుకుంటామని చెప్పడంతో ధర్నా విరమించారు.

## తక్కువ ఖర్చుతో.. ఎక్కువ దిగుబడి పొందాలి



**నూతనకల్ సెప్టెంబర్ 17 (నినాదం):** బస్తా యూరియా కోసం ఎదురుచూపులు అవసరం లేదు. సరుకు వచ్చాక దానికి కొనేందుకు దుకాణాల వద్ద బారులుదీరి నిల్చోవలసిన పనిలేదు.పొలం గట్లపై జారుతూ 50 కిలోల బస్తా మోసుకు వెళ్లాల్సిన అగత్యం అంతకంటే లేదు.అరలీటరు నానో యూరియా చాలు...ధర కూడా రూ 220 మాత్రమే అని బుధవారం నాడు విలేకరుల సమావేశంలో తాళ్ళసింగారం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి సాయి ప్రసాద్ తెలిపారు.మాట్లాడుతూ పైరుకు పోషకాలు అందిస్తుందని వరి,పత్తి సహా అధిక శాతం పైర్లపై నానో ఏరియా పిచికారికి ఇది అనువైన సమయం ఇటీవలి కాలంలో నానో వినియోగం రైతులు ఉపయోగిస్తున్నారు.50 కిలోల బస్తాలు ఉండే పోషకాలు అర లీటర్ నానో యూరియాలో ఉంటాయని సాంప్రదాయ యూరియాలో ఘనపరిమాణం 2.8-4 మిల్లీ మైక్రాన్లు.దీంతో 30 శాతానికి మించి మొక్కకు చేరదు. మిగిలింది నీటిలో భూమిలో కలిసి కాలుష్యానికి కారణఅవుతుంది. నానో యూరియా కణపరిమాణం 32 నానో మైక్రాన్లు మాత్రమే.80 శాతం పైగా మొక్కకు చేరుతుంది. వృధా కాలుష్యం తగ్గుతుంది. సాంప్రదాయ యూరియా నీటిలో కలిసి వేర్ల ద్వారా మొక్కకు అందాలంటే చాలా సమయం పడుతుంది.నానో యూరియాను ఆకుపైన పిచికారి చేస్తారు.దీంతో నేరుగా పత్రహరితానికి చేరి వెంటనే పనిచేస్తుంది అన్నారు. నానో యూరియా,నానో డీఏపీ మార్కెట్,సహకార సంఘాలు, రైతు సేవ కేంద్రాల్లో అందుబాటులో ఉంటుందని చెప్పారు.

# నూతన కమిటీ నియామకం



**మిర్యాలగూడ సెప్టెంబర్ 17 (నినాదం):** మిర్యాలగూడ హాస్టల్ వసతి గృహ సంక్షేమ శాఖ అధికారుల మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ కమిటి ఏర్పాటు చేసేందుకు బుధవారం వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా టీఎన్జీవోస్, టీజేఏసీ చైర్మన్ నాగిళ్ళ మురళి కార్యదర్శి జై శేఖర్ రెడ్డి, టీఎన్జీవోస్ పూర్వ అధ్యక్షులు వెంకట్ రామ్ రెడ్డి, హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మణ్, హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ నల్గొండ జిల్లా అధ్యక్షులు రణ దేవ్, కార్యదర్శి సత్యనారాయణ,మిర్యాలగూడ యూనిట్ అధ్యక్షులు టి. సైదులు, కార్యదర్శి మధుసూదన చారి, రూరల్ ప్రెసిడెంట్ నారాయణ స్వామి, కార్యదర్శి నుస్రత్, కొండమల్లేపల్లి యూనిట్ అధ్యక్షులు కే మనోజ్ ప్రదీప్, వెటర్నరీ ఫోరమ్ అధ్యక్షులు అజీముద్దీన్‌లు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ సమస్య వచ్చినా సమిష్టి నిర్ణయాలతో ఆయా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. అందరి ఏకాభిప్రాయంతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ రెవెన్యూ డివిజన్ మిర్యాలగూడ నూతన కమిటీ ఎంపిక చేశారు. అధ్యక్షులుగా డి.విక్రమ్ నాయక్, కార్యదర్శిగా టి.వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్ 1 గా పి.హరి , వైస్ ప్రెసిడెంట్ 2 బి. కవిత, వైస్ ప్రెసిడెంట్ 3 గా సోమరాజు, జాయింట్ సెక్రటరీ 1 గా బి. రామకృష్ణ, జాయింట్ సెక్రటరీ 2 గా సిహెచ్. విజయ్ కుమార్, జాయింట్ సెక్రటరీ 3 గా రవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా బి. విజయ భాస్కర్ రెడ్డి, మహిళా కార్యదర్శి గా ఆర్.శ్వేత, ఈసి మెంబెర్ గా రామకృష్ణ, సాయిరాభను, రాకేష్, స్వాతి తరుణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా జేఏసీ చైర్మన్ నాగిళ్ల మురళి మాట్లాడుతూ హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉద్యోగస్తులందరూ విద్యార్థులను కాపాడుకుంటూ వారిని అన్ని విషయాలలో అందుబాటులో ఉండాలని వారికి రావాల్సిన పెండింగ్ బిల్స్ ను త్వరితగతిన మంజూరు చేయిస్తామన్నారు. నూతనంగా ఎన్నికోబడిన కార్యవర్గానికి శుభాకాంశాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా జాయింట్ సెక్రటరీ సైదులు నాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామకృష్ణ రెడ్డి, బాల కృష్ణ, కృష్ణ నాయక్, సోమ్లు నాయక్, జానీ పాషా, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు నూతన కార్యవర్గానికి, హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మణ్, మిర్యాలగూడ యూనిట్ కార్యదర్శి నుసరత్, తదితరులను ఘనంగా సన్మానించారు.

# ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు



**మహాముత్తారం, సెప్టెంబర్ 17(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖఆధ్వర్యంలో భారతదేశ బీజేపీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక స్థూపం వద్ద కేక్ కటింగ్ చేసి, ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణ చందర్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోదీ 74 ఏళ్లు పూర్తి చేసుకొని 75 వసంతంలోకి అడుగుపెడుతున్నారని, మోదీ 2001 నుండి 2014 వరకు 13 ఏళ్ల గుజరాత్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, 2014 నుండి ఇప్పటి వరకు వరుసగా 11 ఏళ్లుగా భారతదేశ ప్రధానమంత్రిగా పనిచేసారని అన్నారు. అలాగే భారతదేశానికి ఎక్కువ కాలం పనిచేసిన రెండో ప్రధానమంత్రిగా అయన ఎన్నో ఘనతలు సాధించారాని, 2024 లో మూడో సారి దేశానికీ నాయకత్వం వహించడం భారతదేశ ప్రజల అదృష్టమని అన్నారు. ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలెన్నో క్షినిస్తున్న సమయంలో, దేశానికీ ప్రధానిగా పటిష్టమైన నాయకత్వం వహిస్తున్నాడని, దృడమైన స్థూల ఆర్థిక మూలదారాలతో భారత్ ప్రపంచంలోనే అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పిలుమరి సంపత్, మండల ప్రధాన కార్యదర్శులు జాడి రమేష్ , రఫీ, మండల ఉపాధ్యక్షులు సదువులి రావు, యువ మోర్చా అధ్యక్షులు నవీన్,కోశాధికారి నితిన్ , ఎస్టీ మోర్చా అధ్యక్షులు బొచ్చు రమేష్, యువ మోర్చా నాయకులు ఉదయ్, వంశీ, రాజశేఖర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ప్రభుత్వానికి వారధిగా ఉంటా..

### గన్ పార్కు వద్ద నిరుద్యోగులతో
### కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**మునుగోడు, సెప్టెంబర్ 17 (నినాదం):** నిరుద్యోగుల ఆహ్వానం మేరకు హైదరాబాదులోని గన్ పార్క్ లో నిరుద్యోగులతో కలిసి అమరవీరుల స్థూపాలకు నివాళులర్పించిన మునుగోడు శాసనసభ్యులు, కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరుద్యోగులు పోషించిన పాత్ర వెలకట్టలేనిదని అన్నారు.పదేళ్లలో నిరుద్యోగుల కలలు కల్లలుగానే మిగిలిపోయాయని అన్నారు. పదేళ్ల పాలనలో ఒక గ్రూప్ వన్ కూడా వేయలేక పోయారని, టిఆర్ఎస్ పాలన కుటుంబ పాలనగా కొనసాగి అవినీతిమయంగా మారి దోచుకుని అప్పులపాలు చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన ఏ ఒక్కరికి న్యాయం జరగలేదని,తెలంగాణ యువత కేసీఆర్ని ఫామ్ హౌస్ కు పంపించడానికి పోషించిన పాత్ర అమోఘమైనదని, అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు.నిరుద్యోగులకు అండగా ఉంటానని అధైర్యపడవద్దని, మీకోసం ఎంత వరకైనా పోరాడుతానని, ఎవరినైనా ఎదిరిస్తానని, మీకోసం దేనికైనా సిద్ధమేనని అన్నారు. చిన్నాభిన్నమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దే ప్రయత్నం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం ఇది ప్రజల ప్రభుత్వమని సెప్టెంబర్ 17ను కూడా ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకుంటున్నామని, సోనియాగాంధీ కలలు కన్న తెలంగాణ రాష్ట్రం పదేండ్ల కాలంలో సహకారం కాలేదని ఆయన తెలిపారు.రాబోయే రోజుల్లో మీ అందరికీ ఉద్యోగాలు వస్తాయని, ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం అనేది సాధ్యమయ్యే పని కాదని, అయినా ప్రభుత్వ ఉద్యోగాల తో పాటు చదువుకున్న యువత తమ కాళ్ళ మీద నిలబడేలా ఉపాధి మార్గాలు చూపిస్తామని, మీకు న్యాయం జరిగే వరకూ మీ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, అవసరమైతే ప్రభుత్వాన్ని ఎదిరించైన సరే మీ పక్షాన నిలబడతానని, తెలియజేశారు. ప్రభుత్వానికి నిరుద్యోగులకు మధ్య వారధిగా పని చేస్తానని చెప్పారు. నిరుద్యోగులకు ధైర్యం చెప్పడానికి ఇక్కడికి వచ్చా... నిరుద్యోగులు అధైర్య పడకండి,మీ సమస్యలు వినడానికి అవసరమైతే సెంట్రల్ లైబ్రరీకి, అశోక్ నగర్ చౌరస్తాకి, దిల్ సుఖ్ నగర్ కు వస్తానని అన్నారు.నిరసనలు, నిర్బంధాలు, ధర్నాలు అవసరం లేదు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం మీ సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, భరోసా కల్పించారు.

## మరణించిన కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**మునుగోడు సెప్టెంబర్ 17 (నినాదం) :** మునుగోడు నియోజకవర్గం. నారాయణపురం మండల కేంద్రం లోని బిఆర్ఎస్ నాయకులు రసాల వెంకటేష్ కొడుకు రసాల జయంత్ ఆకస్మిక మరణానికి చింతిస్తు పార్థివ దేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఇటీవల మరణించిన బిఆర్ఎస్ నాయకులు మొగుదల యాదయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు నేనున్నానని ధైర్యం చెప్పారు.శేరిగూడము బీఆర్ఎవస్ సీనియర్ లీడర్ రాచకోడ గిరి తల్లి రాచకొండ వెంకటమ్మా ఇటీవల మరణించారు వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మల్లారెడ్డి గూడెం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,పందుల శంకరయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను కలిసి వారిని ఓదార్చారు.వారు పార్టీ కోసం చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు అన్ని రకాలుగా అండగా ఉండమని హామీ ఇచ్చారు. మునుగోడు నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులే మార్గదర్శకులు



**నూతనకల్ సెప్టెంబర్ 17 (నినాదం):** విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర అని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పీఏసీ ఎస్ చైర్మన్ నాగం జయసుధ అన్నారు. మాట్లా డుతూ సమాజానికి నిజమైన దిక్సూచి, మార్గ దర్శకులు ఉపాధ్యాయులేనని వారిని సముచితంగా గౌరవించుకోవడం మనందరి కర్తవ్యం అన్నారు. బుధవారం మండల స్థాయి ఉత్తమ పురస్కారాలు అందుకున్న 25 మంది ఉపాధ్యాయులకు సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రాము నాయక్, శివయ్య, వెంకన్న,వివిధ ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పలువురు పాల్గొన్నారు.

## ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్



**మిర్యాలగూడ సెప్టెంబర్ 17 (నినాదం):** మిర్యాలగూడ మండల పరిధిలోని తడకమళ్ళ గ్రామం నుండి ఎటువంటి వేబిల్ లేకుండా అనుమతిలేని అక్రమంగా ఇసుక ట్రాక్టర్ ద్వారా తరలిస్తుండగా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తనిఖీ చేసి, పట్టుకొని అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను సీజ్ చేశారు. అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నియమావళిని ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. సహజ వనరులను సంరక్షించడంలో ప్రజలు సహకరించి, అక్రమంగా ఎవరైనా ఇసుక తరలిస్తే వారి వివరాలను, కార్యకలాపాలను అధికారులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ తనిఖీలో డీఎస్పీ రాజశేఖర్ రాజు తహసీల్దార్ సురేష్ కుమార్ రూరల్ సీఐ పిఎన్ డి ప్రసాద్, యస్ఐ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూర్తయిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేయాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 17(నినాదం):** పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.బుధవారం ఆమె నల్గొండ మండలం, దోమలపల్లి లో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను తనిఖీ చేశారు. దోమలపల్లికి 70 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు కాగా, 56 ఇండ్లు వివిధ దశలలో ఉన్నాయని గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గిరిధర్ లు జిల్లా కలెక్టర్ కు వివరించారు. అయితే ఈ 56 ఇళ్లలో పూర్తి అయిన ఇళ్లకు తక్షణమే అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆదేశాలు జారీ చేశారు.నల్గొండ ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి, నల్గొండ తహసిల్దార్ పరుశురాం, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఘనంగా ప్రధానమంత్రి జన్మదిన వేడుకలు



**మహాదేవపూర్ సెప్టెంబర్ 17, (నినాదం):** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు రామ్ శెట్టి మనోజ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు బల్ల శ్రావణ కుమార్, వంశీధర్ రావు, పూర్ణచందర్, సంతోష్, కిషన్, మోర్చా అధ్యక్షుడు ఓ డేట్ బాల్ రెడ్డి, కన్నెబోయిన ఐలయ్య, కొక్కు రాకేష్, వెంకటేష్, మనోజ్, పోచం, సంజయ్, సాయితోపాటు పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



**మహాముత్తారం, సెప్టెంబర్ 17(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17తెలంగాణా విమోచన దినోత్సవం సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణ చందర్ బీజేపీ గద్దె వద్ద జాతీయ పతాకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజాకార్ల అకృత్యలకు గోరి కట్టిన , నిరంకుశ నిజాం పరిపాలనకు చరమగీతం పాడిన, దొరల గాడిల్లోని బానిసత్వానికి సమాధి కట్టిన రోజని ఆయన వివరించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సాహసాన్ని, అమరవీరుల త్యాగాన్ని స్మరించుకునే చారిత్రాత్మక రోజని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు పిలుమరి సంపత్, మండల ప్రధాన కార్యదర్శులు జాడి రమేష్ , రఫీ, మండల ఉపాధ్యక్షులు సదువులి రావు, యువ మోర్చా అధ్యక్షులు నవీన్, కోశాధికారి నితిన్ , ఎస్టీ మోర్చా అధ్యక్షులు బొచ్చు రమేష్, యువ మోర్చా నాయకులు ఉదయ్, వంశీ, రాజశేఖర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

మంథని టౌన్, సెప్టెంబర్ 17 (నినాదం): భారతీయ జనతా పార్టీ కేంద్రం ,రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు బిజెపి పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ ఆధ్వర్యంలో నాయకులు మంథని పట్టణంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను అలాగే విశ్వకర్మ జయంతి వేడుకలు, భారత ప్రధాని నరేంద్రమోడీ 75వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు పెద్దపల్లి జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మంథని పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ చేసి ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంచారు. హాస్పటల్లో రోగులకు పాలు బ్రెడ్ అందజేశారు. ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ యావత్ భారతదేశానికి ఆగస్టు 15, 1947 నాడు స్వాతంత్ర్యం వస్తే తెలంగాణ మాత్రం సెప్టెంబర్ 17 -1948 వరకు నిజాం నిరంకుశ , దుర్మార్గపు రజాకార్ పాలనలో మగ్గిందని ఎందరో తెలంగాణ సాయుధ పోరాటయోధులు నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలర్పిస్తే, సర్దార్ వల్లభాయ్ పటేల్ సైనిక చర్య ద్వారా నిజం కబంధహస్తాల నుండి హైదరాబాద్ సంస్థానం విముక్తి పొందిన రోజును తెలంగాణ విమోచన దినంగా పాటిస్తామని ఆయన అన్నారు.నిజాం మెడలు వంచి తెలంగాణకు నిజాం నుండి విమోచనం జరిగి స్వాతంత్రం లభించిందని చెప్పారు. గత కేసిఆర్ ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఐఎం పార్టీకి వత్తాసు పలుకుతూ తెలంగాణ పౌరులు గత చరిత్ర మరిచిపోయేలా విమోచన దినోత్సవాన్ని తెలంగాణ





విలీన దినోత్సవం అంటూ ప్రచారం చేయడం సిగ్గుచేటు అని ఆయన విమర్శించారు.సత్య ప్రకాష్ మాట్లాడుతూ యావత్ ప్రపంచం వివిధ రకాల పనిముట్లతో సరళీకృతమైన వృత్తి పనుల చేతనే అభివృద్ధి చెందు తున్నదని అనాది నుంచి విశ్వకర్మ భగవానుని కృపవల్లే ఇది సాధ్యం అయిందని ఆ భగవంతుని జన్మదినం కూడా ఈ రోజే కావడం జరిగిందని ఆయన తెలిపారు.అలాగే నరేంద్ర మోడీ ఈ దేశాన్ని విశ్వ గురు స్థానంలో నిలబెట్టడానికి రోజులో 18 గంటలు శ్రమిస్తున్న ప్రధాని అని నేడు యావత్ ప్రపంచం భారత్ నమ్మకమైన స్నేహం కోసం ఎదురుచూస్తుందని, రానున్న కొద్ది రోజుల్లో ప్రపంచంలోనే మూడవ ఆర్థిక స్థానం మనదేనని.. దానికోసం భారతీయులందరూ వస్తువులు కొనేముందు స్వదేశీ వస్తువులకు మొదటి ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు. మోదీ నిస్వార్థమైన దేశ భక్తుడని, కొనియాడారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరే లాగా అనేక రకాల సంక్షేమ పథకాలను అందిస్తున్నారని ఆయన తెలిపారు. జీఎస్టీ ని తగ్గించి సాధారణ ప్రజలకు నిత్యవసర వస్తువులు చేరువయ్యాలా చేశారని, హై స్పీడ్ వందే భారత్ రైళ్లను యావత్ దేశవ్యాప్తంగా ప్రవేశ పెడుతున్నారని.,ఇస్రో రంగానికి చేయూతనందిస్తూ ప్రపంచంలోనే ఏ దేశం సాధించినటువంటి అనేక అసాధ్యాలను సుసాధ్యం అయ్యేలా చేస్తున్నారన్నారు. సైనిక రంగంలో స్వదేశీ టెక్నాలజీకి గాని యుద్ధ సామాగ్రికి గాని పెద్ద పీట వేస్తూ ,తేజస్ లాంటి యుద్ధ విమానాలను తయారు చేస్తూ ప్రపంచానికే ఎగుమతి చేస్తుండడానికి ప్రధానకారణం మోదీ చాతుర్యమేనని అని ఆయన కొనియాడారు. ఈకార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు బోగోజు శ్రీనివాస్ , పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ , నాంపల్లి రమేష్ ,రాపర్తి సంతోష్,చిలువేరి సతీష్, బూడిద తిరుపతి, బొల్లంపల్లి లక్ష్మణ్, సామల అశోక్ , బోయిని నారాయణ, ఎడ్ల .సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జడ్జి



మంథని సెప్టెంబర్ 17 (నినాదం): మంథని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సీనియర్ సివిల్ జడ్జి వి.భవాని బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆస్ప ఆసుపత్రిలో రోగులను పరామర్శించి వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రి పరసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించా రు. రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని ప్రభుత్వాసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలిగేలా వ్యవహరించాలని ఆమె తేలిపారు.

## మంథని ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ



మంథని సెప్టెంబర్ 17 (నినాదం) : ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మంథని పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. మంథని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి శశికళ జాతీయ పతాకన్నీ ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, విద్యుత్ నియంత్రణ మండలి సభ్యుడు శశి భూషణ్ కాచే, మాజీ ఎంపీపీ కొండా శంకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు అజీమ్ ఖాన్, ఆకుల కిరణ్, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాద బీమా చెక్కును అందించిన మంత్రి



ధర్మారం సెప్టెంబర్ 17 (నినాదం) : మండల కేంద్రంలోని మార్కెట్ లో హమాలీగా పని చేసినా మెడ వేణి రాజేష్ గత కొన్ని నెలల క్రితం లారీ పై నుండి కింద పడి మరణించగా వారి కుటుంబానికి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, లక్ష రూపాయల చెక్కును మృతుడి కుటుంబానికి అందజే శారు. వారు ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ కు స్థానిక కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

**మార్కెట్ అభివృద్ధికి నిధులు మంజూరు..**

మండల కేంద్రంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ లో వివిధ అభివృద్ధి కోసం ఒక్క కోటి 68 లక్షల రూపాయల మంజూరు చేశాడు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రూపుల నాయక్ వైస్ చైర్మన్ అరిగే లింగయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, డైరెక్టర్లు, స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామగుండంలో బీజేపీ వేడుకలు



గోదావరిఖని సెప్టెంబర్ 17 (నినాదం) : బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు, మాజీ కార్పొరేటర్ సోమవ రపు లావణ్య ఆధ్వర్యంలో గోదావరిఖని బీజేపీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ జరిగింది. అలాగే విశ్వకర్మ జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదినం పురస్కరించు కొని బీజేపీ నాయకులు, కార్యకర్తలు చౌరస్తాలో కేక్ కట్ చేసి, శ్రీ కోదండరామా లయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు సుల్వా లక్ష్మి నరసయ్య, పెద్దపల్లి రవీందర్, మహామాది రామన్న, సోమరపు అరుణ్ కుమార్, గోపగోని నవీన్ గౌడ్, దాసరి శ్రీనివాస్ గౌడ్, సాగి కిషన్‌రావు తదితరులు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణ దానంతో సమానం

### బిజెపి ప్రధాన కార్యదర్శి కందునూరి కుమార్





సుల్తానాబాద్, సెప్టెంబర్ 17(నినాదం): రక్తదానం ప్రాణ దానంతో సమానమని సుల్తానాబాద్ పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి కందునూరి కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం సు ల్తానాబాద్ మండల కేంద్రంలో ప్రధాని మోడీ 75వ జన్మదినాన్ని పురస్కరించు కొని స్థానిక వైశ్య భవ న్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో తను ర క్తదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతో మం ది మృతి చెందుతున్నారని అన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణం కాపాడా లని కోరారు.

## రామగుండంలో స్వచ్ఛతా హీ సేవా ప్రారంభం



గోదావరిఖని సెప్టెంబర్ 17 (నినాదం) : ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మున్సిపల్ కమిషనర్ (ఎఫ్ ఏ సి) జె. అరుణ శ్రీ జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం ప్రజలకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాలు, త్రాగు నీరు పారిశుధ్య శాఖ, జల్‌శక్తి మంత్రిత్వశాఖ సంయుక్త ఆదేశాల మేరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని "స్వచ్ఛోత్సవ్" థీమ్‌తో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని వివరించారు.సిబ్బందితో కలిసి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించి, అనంతరం పచ్చజెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ గోదావరిఖని చౌరస్తాకు చేరుకొని ప్రత్యేక ప్రతిజ్ఞ చేపట్టారు.

## పోలీస్ కమీషనరేట్‌లో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



గోదావరిఖని సెప్టెంబర్ 17 (నినాదం): రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మొదట పోలీస్ గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అధికారులు, సిబ్బందితో జాతీయ గీతం, రాష్ట్ర గీతం జయజయహే తెలంగాణ ఆలపించారు.కమిషనర్ అధికారులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. సెప్టెంబర్ 17ను ప్రజా పాలనలోకి ప్రవేశించిన ముఖ్య రోజు గా గుర్తు చేసుకుంటూ, నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా బహుళ పోరాటయోధుల నేతృత్వం, భారత ప్రభుత్వం ముఖ్య పాత్రలను వివరించారు.కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, వివిధ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది, ఏఆర్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## పెంపుడు పశువులను కట్టివేసుకోవాలి

**రోడ్ల పై విడిచిపెడితే జరిమాన విధిస్తాం**

**మంథని పురపాలక సంఘం కమిషనర్ సిహెచ్ వెంకన్న**





మంథని సెప్టెంబర్ 17( నినాదం) : మంథని పురపాలక సంఘం పరిధిలోని పశువుల యజమానులు మీ పెంపుడు పశు వులను మీఇంటి ఆవరణలోనే కట్టివేసుకోవాలని మంథని పురపాలక సంఘం కమిషనర్ సిహెచ్ వెంకన్న కోరారు. మంథని పట్టణంలోని ప్రధాన రహదా రులపై పెంపు డు పశువులైన ఆవులు, ఎద్దులు, కుక్కలను రోడ్ల పై వదిలి పెట్టడం వలన అనేక రకాల ప్రమాదములు జరుగు చున్న వని ఆయన పేర్కొన్నారు. మంథని పుర పాలక సంఘం పరిధిలోని పశువుల యజమానులు గురువారం నుండి పశువులను రోడ్ల పై విడిచిపెడితే అట్టి పశు వులను గోశా లకు తరలించి జరిమాన విధిస్తామని ఆయన హెచ్చరించారు.

# ప్రధాని మోడీతోనే దేశం అభివృద్ధి

**సేవ పక్వాడ కో కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్**

**ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**







సుల్తానాబాద్,సెప్టెంబర్ 17 (నినాదం): ప్రధాని మోడీతోనే దేశం అభివృద్ధి చెందిందని పె ద్దపల్లి నియోజకవర్గ సేవా పక్వాడ కో కన్వీనర్ మి ట్టపల్లి ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు.ప్రపంచం లో నే మోస్ట్ పాపులర్ లీడర్ స్థాయిలో ఉన్నారని, ప్ర పంచ దేశాలు మొత్తం ప్రధాని మోడీ నాయకత్వా న్ని ప్రశంసిస్తున్నారనిఅన్నారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావదినోత్సవ సందర్భంగా బిజెపి పార్టీ కార్యాలయం ఎదుట బుధ వారం జాతీయ పతాకం ఆవిష్కరించారు. అనం తరం భారతదేశ ప్రధానమంత్రి మోడీ 75వ జన్మ దిన పురస్కరించుకొని కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం స్థానిక వైశ్య భవన్ ని ర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో 75 మంది బిజెపి అభిమానులు రక్తదానం చేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి, మాజీ అ ధ్యక్షుడు అర్జున్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి క డారి అశోక్ రావు,జిల్లా ఉపాధ్యక్షుడు మహేందర్ యాదవ్,బిజెపి శ్రేణులు శ్రీనివాస్ గౌడ్,సత్తయ్య గౌ డ్,రఘుపతిరావు,చతరాజు రమేష్, కొల్లూరి సం పత్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి కందు నూ రి కుమార్, గుడ్ల వెంకటేష్, సతీష్, వడ్ల కొండ మ హేష్ గౌడ్, ఎల్లంకి రాజు తదితరులు పాల్గొన్నా రు.

# విశ్వకర్మ భగవానుడు సృష్టికి మూలం

**బ్రహ్మశ్రీ చిలుమోజు వీరాచార్యులు**

**ఘనంగా విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు**



సుల్తానాబాద్, సెప్టెంబర్ 17(నినాదం): విశ్వకర్మ భగవానుడు సృష్టికి మూలం అని నియో జకవర్గ విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘంమాజీ అ ధ్యక్షుడుబ్రహ్మశ్రీ చిలుమోజువీరాచార్యులు స్పష్టం చేశారు. బుధవారం సుల్తానాబాద్ మండల కేంద్రం లోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో విశ్వ బ్రా హ్మణ కార్పెంటర్స్ ఆధ్వర్యంలో శ్రీశ్రీ శ్రీ విరాట్విశ్వ కర్మ యజ్ఞ మహోత్సవాల మధ్య జయంతివేడుక లు వైభవంగా నిర్వహించారు. విశ్వకర్మపతాకా వి ష్కరణ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ, శ్రీశ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుడు సృష్టికి మూల మని, ఆయన వారసులు గా విశ్వబ్రాహ్మణులు కుల వృత్తులు చేస్తూ సమాజానికి తోడ్పాటు అం దిస్తున్నారని అన్నారు. ప్రతి శిల్పం, యంత్రం సాం కేతిక పరిజ్ఞానం విశ్వకర్మతోనే మొదలైందని, అనే క అద్భుత కళ ఖండాలు విశ్వకర్మ తయారు చేశా రని అన్నారు. ఈ కార్యక్రమంలో పూసాల ఆంజనే యులు, దాసోహం,వెంకటేశ్వర్లు, దాసోహం ఆంజ నే యులు,జూపాక కుమారస్వామి, శ్రీమంతుల స దానందం,శ్రీమంతుల సంపత్, వెల్ది గోపాల్, లక్ష్మీ నారాయణ, కృష్ణమాచారి,చంద్ర సేన చారి, సత్య నారాయణ,వెంకటాచారి,రమేష్, సంతోష్, గోపి, వెంకటచారి,అనిల్,అబ్బోజి రాజనందం,రాము లు, సుదర్శనం,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు

# పుట్ట మధు ప్రాణ రక్షణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే

**పుట్ట మధు ఇంటి ముట్టడి హేయమైన చర్య**

**శ్రీధర్ బాబుకు వ్యతిరేఖంగా నినాదాలు**

**పుట్ట మధు వెంటే చీమల దండులాంటి బీఆర్ఎస్ సైన్య**

**పుట్ట మధు కోసం ప్రాణ త్యాగాలకు సైతం బీఆర్ఎస్ నాయకులు సిద్ధమే..**



మంథని సెప్టెంబర్ 17 (నినాదం) : మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి పుట్ట మధుకు ప్రాణహాని ముప్పు పొంచి ఉందని బీఆర్ఎస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు మంథనిలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఇంటిపై కాంగ్రెస్ నాయకుల ముట్టడిని నిరశిస్తూ మంథని మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ కు ప్రాణహాని పొంచివుందని ఆయనకు ఏమైనా జరిగితే అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం, మంథని ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబులు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు వెంట చీమల దండులాంటి బీఆర్ఎస్ సైన్యం ఉందని, పుట్ట మధు పై అభిమానంతో ఓట్లేసిన 72 వేలకు మందికి పైగా ఓటర్లు వెన్నంటి ఉన్నారనే విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గుర్తెరుగాలని సూచించారు. పుట్ట మధు కోసం ప్రాణ త్యాగాలకు సైతం తామంతా సంసిద్ధంగా ఉన్నామని బీఆర్ఎస్ నాయకులు వెల్లడించారు.అంతకు ముందు రాత్రి అంబేద్కర్ విగ్రహా ఏర్పాటుతో ఎలాంటి సంబంధం లేని కొందరు వ్యక్తులు అంబేద్కర్ విగ్రహానికి ఉన్న ముసుగును తొలగించి దండలు వేసి అనైతిక చర్యకు పాల్పడ్డారని ఆరోపించారు. మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు ఆంక్షలు.. 144 సెక్షన్లు పెట్టే ఆలోచన చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రతిపక్ష నాయకుడైనా పుట్ట మధు ఇంటిని ముట్టడించడంలాంటి చర్యకు పూనుకోవడం అధికార పార్టీ ఆహంభావానికి నిలువెత్తు నిదర్శమని, అధికార కాంగ్రెస్ పార్టీ చర్యలను ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సంసిద్ధమవుతున్నారన్నారు. ముత్తారం రామగిరి కమాన్పూర్ మండలాలలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమలలో బి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

మంథని టౌన్ సెప్టెంబర్ 17 (నినాదం) : మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశా లలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ పరిషయ్య జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ పోలో అనే సైనిక చర్య ద్వారా నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొంది ప్రస్తుత తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో విలీన మైందని, విద్యార్థిని విద్యార్థులు రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలియజేశారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు అమర్నాథ్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొందడా నికి అప్పటి హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో అనే సైనిక చర్య ద్వారా హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేశారని, భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చినప్పటికీ అప్పటికి హైదరాబాద్ రాష్ట్రం ప్రస్తుత తెలంగాణ రాజధానిని 1948 సెప్టెంబర్ 17న భారతదేశంలో విలీనం చేశారని, ఆ విలీనం చేసిన రోజును ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం గాజరుపుకోవడం అభినందించదగ్గ విషయ మని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి కోఆర్డినేటర్ కృష్ణ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్. లక్ష్మీనారాయణ, అధ్యాపకులు ముకుందం, దుర్గం కృష్ణ,



శేఖర్, శ్రీధర్, ఫర్జానా, మానస, రజిత,బోధ నేతర సిబ్బంది శ్రీనివాస్, దుర్గరాజు , విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

# మారుమూల ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 17(నినాదం) : జిల్లాలోని మారుమూలకు ప్రాంతాలలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో జిల్లాలోని సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ఒప్పంద ప్రాతిపదికన ఇటీవల నియమించబడిన 13 మంది వైద్యులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు జిల్లాలో 13 మంది వైద్యులను నియమించామని తెలిపారు. జిల్లాలోని మారుమూల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, వైద్యులు విధులలో సమయపాలన పాటిస్తూ నిబద్ధతతో పనిచేయాలన్నారు. చికిత్స కొరకు వచ్చే ప్రజల పట్ల సహనంతో వ్యవహరించాలన్నారు. సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మారుమూల గ్రామాలలో ప్రత్యేక



వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, రోజులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సేవల జిల్లా సమన్వయకర్త డా. అవినాష్ కుమార్, వైద్యులు పాల్గొన్నారు.

# పేదప్రజల సంక్షేమం.. అభివృద్ధి ధ్యేయంగా ప్రజాపాలన

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**2030 నాటికి లక్షా 98 వేల కోట్ల పెట్టుబడితో 20 వేల మెగా వాట్ల గ్రీన్ ఎనర్జీ**

**అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యాలయాల నిర్మాణం**

**జిల్లాలో నూతనంగా 24 వేల 818 కుటుంబాలకు రేషన్ కార్డ్ లను జారీ చేశాం**

**ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం**





**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 17 (నినాదం):** పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకావిష్కరణ చేసి ప్రజలను ఉద్దేశించి తన సందేశాన్ని తెలియజేశారు. రైతాంగం, కూలీలు భూమి కోసం, భుక్తి కోసం, భూ పోరాటాలు చేసిన నిజాంప్రభుత్వ సాయుధ రజాకార్లను ఎదురించారని, నిజాం సంస్థానాన్ని సమాఖ్య భారతదేశం ప్రజా పాలనలో భాగంగా చేయుటకు ఎన్నో పోరాటాలు జరిగాయని, ఖమ్మం జిల్లాకు కూడా ఇట్టి పోరాటాలలో ప్రముఖమైన పాత్ర ఉందని తెలిపారు. ఆనాడు స్వామి రామానంద తీర్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సర్దార్ జమలాపురం కేశవ రావు మహనీయులు, కొమరం భీమ్, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ లాంటి అనేక మంది పోరాటంలో భాగస్వామ్యం అయ్యారని, రజాకార్లకు వ్యతిరేకంగా వీరోచితంగా పెద్దఎత్తున పోరాటం చేసి ఈ ప్రాంతాన్ని ప్రజా స్వామ్య పాలనలో భాగస్వామ్యం చేశారని, వారిని స్మరించుకోవడం మనందరి బాధ్యతని తెలిపారు. మహాకవి దాశరథి ఖమ్మం జిల్లా నుంచి ప్రయాణం సాగించారని ఆనాడు సంఘాల ఏర్పాటులో గ్రంథాలయ ఉద్యమంలో రజాకార్లకు వ్యతిరేకంగా, వీరోచితంగా జరిగిన పోరాటంలో ఖమ్మంకు ప్రముఖ పాత్ర ఉందని బొమ్మ కంటి సత్యనారాయణ రావు, రామ్ చందర్‌రావు, శీలం సిద్దారెడ్డి, నల్లమల్ల గిరిప్రసాద్, మహ్మద్‌రజబ్ అలీ, వెంగళరావు లాంటి అనేక ప్రముఖులు మన జిల్లా నుంచి ప్రముఖ పాత్ర పోషించారని, ఖమ్మం ప్రాంతం నుండి ఇమ్రోజ్ ఉర్దూ పత్రిక ఎడిటర్ అయిన షోయబ్ ఉల్లా ఖాన్ నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా కలమెత్తి రజాకార్ల చేతిలో మరణించారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని అధికారంలోకి వచ్చిన 48గంటల్లోనే అమలు చేయడం ప్రారంభించడం జరిగిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. తెలంగాణ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025ను ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని అన్నారు. 2030 నాటికి లక్షా 98వేల కోట్ల పెట్టుబడితో 20 వేల మెగా వాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేసి లక్షా 14 వేల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఖమ్మం జిల్లాలో ఆర్అండ్‌బీ శాఖ ద్వారా 180 కోట్లతో మున్నేరు నదిపై తీగల వంతెన నిర్మాణ పనులు,130 కోట్లతో వైద్యకళాశాల భవన నిర్మాణ పనులు పూర్తయిందని, 139 కోట్లతో 10 రెండు వరుసల రహదారుల 4 వరుసల రహదారులుగా విస్తరించడం జరిగిందని, సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా జిల్లాలో లక్షా 38 వేల 790 ఎకరాలలో కొత్త ఆయకట్టుకు సాగునీటి వసతి కల్పన చేస్తున్నామని, దీని ద్వారా నాగార్జున సాగర్ ఎడమ కాలువ, వైరా,లంక సాగర్ ప్రాజెక్టులు, చిన్ననీటి వనరుల సాగునీటి సప్లిమెంట్ చేసేందుకు పాలేరు లింక్ కాలువ నిర్మాణ పనులు చేపట్టామన్నారు. పర్యావరణ సమతుల్యత పాటించడానికి, భూతాపాన్ని తగ్గించడానికి ప్రభుత్వం వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి 2025-26లో జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమం క్రింద 35లక్షల 32వేల మొక్కలు నాటడం లక్ష్యంగా చర్యలు చేపట్టి, ఇప్పటి వరకు 29 లక్షల 68 వేల ఒక వంద మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. అంతకుముందు దేశ భక్తి గేయాలపై న్యూ విజన్ కాన్సెప్ట్ స్కూల్, టేకులపల్లికి చెందిన టీజీఎస్, డబ్ల్యూఆర్ఎస్ గురుకుల బాలికల విద్యార్థినులు చేసిన ప్రదర్శన వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం గిరిజన సంక్షేమం, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమం, గురుకుల శాఖలు, మహాత్మా జ్యోతి బా పూలే తెలంగాణ బ్యాక్వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ చేనేత జౌళిశాఖ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, జిల్లా పౌర సరఫరాలు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య వ్యవసాయ, విద్యుత్, తదితర శాఖలు అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమం ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన స్టాల్ లను డిప్యూటీ సీఎం సందర్శించి పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్ఓ ఎ. పద్మశ్రీ,జెడ్పీ సిఈఓ దీక్షా రైనా,ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి పెద్దపీట

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**పాలేరు,సెప్టెంబర్17(నినాదం):** తిరుమలాయపాలెం: తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన తిరుమలాయపాలెంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో స్వస్త్‌నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ప్రారంభించి, అనంతరం అదే ఆవరణలో 21మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. తదనంతరం రూ.1.50కోట్ల అంచనా వ్యయంతో తిరుమలాయపాలెం నుండి ముజకపల్లి బ్రిడ్జి వరకు అప్రోచ్‌రోడ్డునిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆడబిడ్డలకు అన్ని విధాలా అండదండలుగా నిలుస్తూ తెలంగాణ ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోంది. మహిళల ఆరోగ్య రక్షణకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడు తోంది అని పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాల్లో కూడా విద్య, వైద్య రంగా లకు ఇందిరమ్మ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, పూర్వ ప్రభుత్వాలు ఈ రంగాలను విస్మరించడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. పేదలకు వైద్యం ఎక్కడా ఇబ్బంది లేకుండా డాక్టర్లు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. కేంద్ర మహిళా ఆరోగ్య భద్రత కోసం 15 రోజులపాటు మాత్రమే కార్యక్రమాలు చేపడుతుంటే, ఈప్రభుత్వం మాత్రం ఎప్పటికప్పుడు మహిళల ఆరోగ్య ప్రయోజనాల కోసం కృషి చేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. అనంతరం కొక్కిరేణి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సిరిగిద్ద ఉపేందర్ తల్లిదండ్రులు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. చిత్ర పటాలకు పూలు వేసి నివాళులు అర్పించారు.

# ఫలితాలను పెంచడంపై దృష్టి సారించాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ ప్రతినిధి సెప్టెంబర్ 17 (నినాదం) :** కెజిబివి,ఇంటర్మీడియట్ కళాశాలలో ఫలితాలను పెంచడంపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆయా పాఠశాలలు,ఇంటర్ కళాశాలల ప్రిన్సిపాల్స్‌నుఆదేశించారు.బుధవారం ఆమె కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో కేజీబివిలు, ఇంటర్ కళాశాలల్లో ప్రవేశాలు, అప్లిఏషన్, ఫలితాలు, ఫేస్ రికగ్నిషన్ సిస్టం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.గడిచిన3 సంవత్సరాలలో ప్రవేశాలు తక్కువగా ఉన్నాయని, ప్రభుత్వం ఇంటర్ కళాశాలల్లో లెక్చరర్ల కొరతను తీర్చడమే కాకుండా, అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నదని,అందువలనఅడ్మిషన్స్ పెరిగే విధంగా ప్రిన్సిపల్స్ ప్రత్యేక శ్రద్ధవహించాలన్నారు. అలాగే కొన్ని కళాశాలల్లో ఫలితాలు తక్కువగా ఉన్నాయని, అలాంటి కళాశాలల్లో ఫలితాలు పెంపొందించడంపై దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని అన్ని ఇంటర్ కళాశాలల్లో నూటికి నూరుశాతం పేస్ రికగ్నిషన్ సిస్టం కవర య్యేలాచర్యలు తీసుకోవాలన్నారు.యుడైస్ పూర్తిస్థాయిలో చేయాలని, అన్ని వివరాలు ఎప్పటిక ప్పుడు నింపాలన్నారు. కాగా ప్రభుత్వ సెక్టార్‌లో పనిచేసే 97 మోడల్ స్కూల్స్, కేజీబీవీ, ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్, మోడల్ స్కూల్‌లకు సంబంధించిన ప్రిన్సిపాల్స్‌తో ఆమె సమీక్ష నిర్వహించారు. విద్యార్థులను సొంత పిల్లల్లా భావించి విద్యను అందించాల్సిన అవసరంఉందనికలెక్టర్ అన్నారు. అడ్మిషన్స్ తక్కువగా ఉన్నచోట అందుకు కారణాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల హాజరు శాతం పెంపొందించే చర్యలు చేపట్టాలన్నారు. తాను కేజీబీవీలు,ఇతర పాఠశాలల సందర్శన సందర్భంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించడం జరుగుతున్నదని, కొన్నిపాఠశాలల్లో అభ్యసనసామర్థ్యాలు లోపించినట్లు గుర్తించామని,అందువల్ల ఈఅంశంపై ప్రత్యేకదృష్టి కేంద్రీకరించాలని చెప్పారు.జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి దశ్రునాయక్,డీఈవో భిక్షపతి, ఆర్సిఓ స్వప్న, బలరాం, ప్రిన్సిపల్స్ హాజరయ్యారు.

# ప్రతిగ్రామంలో స్పెషల్ డ్రైవ్‌లా సానిటేషన్ చేపట్టాలే..

**పారిశుద్ధ్యం మెరుగుపడితేనే ఆరోగ్యం**
**మంత్రి ధనసరి అనసూయ సీతక్క**





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** స్వచ్ఛతాహి సేవ ప్రోగ్రాంలో భాగంగా జిల్లాలో ప్రతిఒక్క గ్రామ పంచాయతీలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి ధనసరి అనసూయ సీతక్క సూచించారు. బుదవారం కలెక్టరేట్ ఆవరణంలో స్వచ్ఛతాహి సేవ ప్రోగ్రాంలో ఆమెకార్యక్రమాన్ని ప్రారంభించారు.మంత్రి మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవ ప్రోగ్రాంలో భాగంగా జిల్లాలో ప్రతిఒక్క గ్రామ పంచా యతీలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ప్రత్యేక పరిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా గ్రామాలలో పారిశుద్ధ్యం మెరుగుపడి దోమలు ఈగలు రాకుండా శుభ్రంగా వాతావరణం ఉంటుందని, స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రతి గ్రామాలలో మల్టీపర్పస్ స్టాఫ్‌కి ప్రత్యేక హెల్త్ క్యాంపులు నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమానికి ప్రజలు భాగస్వామ్యం కావాలని మంత్రి పిలుపునిచ్చారు.కార్యక్రమంలో అన్ని పాఠశా లలు అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ కార్యాల యాలు, మార్కెట్ పరిసరాలు అన్నీ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు.కార్యక్రమంలోఎస్పీ శబరీష్, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జీ, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ సంపత్ రావు, గ్రంథాలయ కమిటీ చైర్మన్ భానోత్ రవిచంద్ర,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, డిఆర్‌డిఓ శ్రీనివాస్, డిపిఓ దేవరాజు, స్వచ్ఛ భారత్ కోఆర్డినేటర్లు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**జీవనశైలి మార్పుకు పోషకాహారం ముఖ్యం.... సీతక్క**

మారుతున్న జీవనశైలి మార్పుల కారణంగా ఎదురయ్యే ఆరోగ్య సవాళ్లను ఎదుర్కొనేందుకు పోషకాహారం తీసుకోవాలని, ఈనెల 17 నుండి వచ్చేనెల 16వరకు జిల్లాలో నిర్వహించనున్న పోషణ మాసోత్సవాలను విజయవంతం చేయాలని మంత్రి సీతక్క సూచించారు. కేంద్రసమాచారశాఖ సెంట్రల్‌బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో బుదవారం స్థానిక గిరిజన భవన్‌లో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌కు, పోషణ మాసోత్సవాలను ఆమె ప్రారంభించారు. పోషణమాసం పురస్కరించుకొని ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్ సూరునేని ఏర్పాటు చేసిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సెల్ఫీ బూత్, 360 డిగ్రీ సెల్ఫీ కెమెరాతో సెల్ఫీ తీసుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన అంగన్వాడీ టీచర్లను కేంద్ర సమాచార శాఖ తరఫున సన్మానించారు. మంత్రి మాట్లాడుతూ నెలరోజుల పాటు జిల్లాలో విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తూ పోషకాహారం ప్రాధాన్యతను వివరించాలని అన్నారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తీసుకోవలసిన ఆహారం, పోషణ పర్యవేక్షణపై గ్రామస్థాయిలో సభలు సమావేశాలు ఏర్పాటు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.విద్య, వైద్య, పంచాయతీరాజ్, డిఆర్డీఓ తదితర శాఖల అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వైఎల్ శ్రీనివాస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బాణోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, పీడీ డీఆర్‌డీఏ శ్రీనివాస్ రావు, జిల్లా సంక్షేమాధికారి తుల రవి, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, డీపీఆర్ఓ రఫీక్, సీడీపీఓ శిరీష, వివిధ విభాగాల జిల్లా అధికారులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

**మహిళల ఆరోగ్య రక్షణకే స్వసక్తి పరివార్ అభియాన్ అమలు... మంత్రి సీతక్క**

మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించేందుకు స్వస్తినారి స్వసక్తి పరివార్ అభియాన్‌కార్యక్రమంఅమలు చేస్తున్నామని మంత్రి సీతక్క అన్నారు. బుదవారం ప్రధాన ఆసుపత్రి ఆవరణంలో స్వస్తి నారి స్వసక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ బాణోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణిలతో కలసి ప్రారంభించారు. నిపుణుల వైద్య బృందాలతో గ్రామాలలోకి వస్తున్న ఉచిత వైద్య శిబిరాలలో మహిళలు వైద్య పరీక్షలు చేయించుకోవాలని, వైద్య పరీక్షలతోపాటుఅవగాహన కార్యక్రమాలుకూడా చేపట్టాలని అధికారులను సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిడాక్టర్ గోపాలరావు, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ స్వర్ణ కుమారి, డి సి హెచ్ ఎస్ డాక్టర్ జగదీశ్వర్, ప్రధాన ఆసుపత్రి వైద్య నిపుణులు, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ రణధీర్ డెమో సంపత్, డాక్టర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయినిగూడెం వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, నర్సింగ్ కాలేజ్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

# లిటిల్ హార్ట్స్‌కు మహేశ్ బాబు ఫిదా

## సింజిత్...ఫోన్ ఆఫ్ చేయొద్దంటూ..పోస్ట్



చిన్న సినిమాగా విడుదలై సూపర్ హిట్ విజయాన్ని అందుకుంది లిటిల్ హార్ట్స్ ఇప్పటికే ఈ సినిమాపై ప్రశంసలు కురిపిస్తూ సినీ ప్రముఖులు పోస్ట్‌లు పెట్టారు. తాజాగా టాలీవుడ్ అగ్ర కథానాయకుడు మహేశ్ బాబు ఈ నవ్వుల రైడ్‌కు ఫిదా అయ్యారు. చిత్రబృందాన్ని అభినం దిస్తూ.. ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. సంగీత దర్శకుడు సింజిత్‌ను ఉద్దేశిస్తూ ఫన్నీ కామెంట్ చేశారు. లిటిల్ హార్ట్స్.. ఆద్యంతం సరదాగా సాగే వినోదభరితమైన సినిమా. నటీనటు-లందరూ కొత్త వారే అయినా చాలా బాగా నటించారు. అద్భుతమైన నవ్వుల రైడ్ ఈ చిత్రం. సింజిత్ నువ్వు ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఎక్కడికీ వెళ్లొద్దు బ్రదర్.. ఎందుకంటే నువ్వు కొన్నిరోజుల్లో చాలా బిజీగా మారిపోతావ్ అని అన్నారు. దీంతో పాటు చిత్ర బృందానికి ఆయన అభినందనలు తెలిపారు. ప్రస్తుతం మహేశ్ పోస్ట్‌వైరల్ అవుతోంది. మహేశ్ ప్రత్యేకించి సంగీత దర్శకుడిని అలా అనడానికి కారణముంది. ఇటీవల సింజిత్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తాను మహేశ్‌కు వీరాభిమానినని చెప్పారు. మహేశ్ 'లిటిల్ హార్ట్స్' గురించి పోస్ట్ పెడితే తన ఆనందానికి హద్దులు ఉండవన్నారు. ఆ ఆనందంలో ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకుని వారంరోజులు ఎటైనా వెళ్లిపోతానన్నారు. అందుకే మహేశ్ తన పోస్ట్‌లో ప్రత్యేకంగా సింజిత్‌ను ఉద్దేశించి మాట్లాడినట్లు-తెలుస్తోంది.

# బర్ఫీ మూవీ సెట్‌లో దర్శకుడి తీరు బాధించింది

## ఆనాటి అనుభవం పంచుకున్న నటి ఇలియానా



టాలీవుడ్‌లో ఒక్కప్పుడు టాప్ హీరోయిన్లలో ఒకరిగా నిలిచిన గోవా బ్యూటీ ఇలియానా, తెలుగు సినిమాలకు దూరంగా ఉండి చాలా కాలం అవుతుంది. అనంతరం కోలీవుడ్, బాలీవుడ్‌లలో కొన్ని చిత్రాలు చేసిన ఆమె, తన విదేశీ ప్రియుడిని వివాహం చేసుకుని ఇద్దరు పిల్లల తల్లిగా కొత్త జీవితం ప్రారంభించింది. ఇటీవల జరిగిన ఇంటర్వ్యూలో ఆమె వ్యక్తిగతం, వృత్తిగతం ఇలా అనేక విషయాలను పంచుకుంది. అందులో ముఖ్యమైన అంశం ఆమె తొలి హిందీ చిత్రం బర్ఫీ సమయంలో ఎదుర్కొన్న చేదు అనుభవం.



ఇలియానా మాట్లాడుతూ.. ' 'బర్ఫీ' మూవీ సెట్ లో దర్శకుడు అనురాగ్ బసుతో నాకు ఒకసారి ఘర్షణ ఎదురైంది. ఆ రోజు చాలా హ్యాపీగా సెట్‌కి వెళ్లాను. కానీ అప్పటికే బసు సర్ మానసికంగా బాగోలేరు, ఏదో టెన్షన్‌లో ఉన్నారు. నేను వెళ్ళగానే నాపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. దాంతో నేను షాక్ అయ్యాను. నిజంగా చాలా బాధపడ్డాను. ఆ సమయంలో 'దాదా.. వినండి.. నేను ఈ పాత్రకు సరైన దానిని కాదని మీరు అనుకుంటే.. నా వర్క్ విషయంలో మీరు సంతోషంగా లేకుంటే నేను వెళ్ళిపోతాను. నేను మీ పై దావా వేయబోవడం లేదు. నేను వెళ్తున్నానని చెప్పాను. ఒక దశలో ఏడుస్తూ నిర్మాతకు కాల్ చేయాలనిపించిన సందర్భం కూడా ఉన్నాయి. కానీ తర్వాత పరిస్థితులను అర్థం చేసుకుని, అనురాగ్ బసుతో ఎలాగోలా అడ్జస్ట్ అయి సినిమా పూర్తి చేశా. చివరికి బర్ఫీ చిత్రానికి జాతీయ అవార్డు రావడం నాకు ఎంతో గర్వంగా అనిపించింది' అని ఇలియానా పేర్కొంది. క్రియేటివ్ రంగంలో ఎవరికైనా ఏమి నచ్చుతుందో, ఏమి నచ్చదో చెప్పలేం. కానీ ఆ అనుభవం నాకు బలాన్ని ఇచ్చింది అని కాన్ఫిడెంట్‌గా వెల్లడించింది.



# శ్రియా వల్లనే కలసి వచ్చిందన్న తేజసజ్జా

## వందకోట్ల క్లబ్‌లో చేరిన మిరాయ్ మూవీ

యంగ్ హీరో తేజ సజ్జా నటి శ్రియా శరణ్‌పై ప్రశంసలు కురిపించారు. తనది ఈ సినిమాలో అమ్మ పాత్ర కాదు.. ఈ కథకు అమ్మ పాత్ర అని అన్నారు. ఆమె వల్లే ఈ సినిమాకు లక్ కలిసొచ్చిందన్నారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో ఆయన హీరోగా నటించిన చిత్రం 'మిరాయ్'. రితికా నాయక్ కథానాయిక. మంచు మనోజ్ కీలక పాత్ర పోషించారు. ఇటీవల విడులైన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. ఈ సందర్భంగా విజయవాడ పున్నమి ఘాట్‌లో నిర్వహించిన విజయోత్సవాల్లోతేజ సజ్జా మాట్లాడారు.తేజ సజ్జా, మనోజ్ ప్రధాన పాత్రల్లో నటించిన 'మిరాయ్' విజయాన్ని అందుకుంది. ఈ సినిమా సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రాగా.. తొలిరోజు రూ.20 కోట్ల వసూళ్లు రాబట్టింది. ఐదు రోజుల్లోనే రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. తమ సినిమా రూ.100 కోట్లు-సాధించడంపై తేజ సజ్జా, మంచు మనోజ్ ఆనందం వ్యక్తం చేస్తూ పోస్ట్‌లు పెట్టారు. ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. తాజాగా ఈ సినిమా సక్సెస్ మీట్‌ను విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ప్రేక్షకు లంతా కుటుంబంతో కలిసి సినిమా చూడాలన్న ఉద్దేశంతోనే దీని టికెట్ ధరలు కూడా పెంచలేదని నిర్మాత తెలిపారు. ఈ విజయం తర్వాత తనలో మరింత బాధ్యత పెరిగినట్లు తేజ చెప్పారు. ఈ సినిమా దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. దీని సీక్వెల్‌లో నిధి అగర్వాల్ స్పెషల్ సాంగ్ ఉంటుందని తెలిపారు. నిధితో ఓ ప్రత్యేక పాట చిత్రీకరించామని.. మొదటి పార్ట్‌లో వాడలేకపోయామన్నారు.. సెకండ్ పార్ట్ కోసం కొన్ని ఐడియాలు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.

# గుడ్ బ్యాడ్ అగ్లీపై ఇళయారాజ కేసు

## కోర్టు ఆదేశాలతో నెట్‌ఫ్లిక్స్ నుంచి తొలగింపు



అగ్రకథానాయకుడు అజిత్ కుమార్ నటించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ'ని నెట్‌ఫ్లిక్స్ నుంచి తొలగించారు. ఈ సినిమా విషయంలో వివాదం నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కోర్టు ఆదేశాల మేరకు దీన్ని తొలగించినట్లు నెట్‌ఫ్లిక్స్ పేర్కొంది. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో అజిత్ కుమార్ నటించిన చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ'. ఏప్రిల్‌లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. థియేటర్‌లో ఆదరణ సొంతం చేసుకున్న అనంతరం మే8న నెట్‌ఫ్లిక్స్ వేదికగా విడుదలైంది. అయితే ఈ చిత్రంలో అనుమతి లేకుండా తన పాటలను ఉపయోగించారని ఆరోపిస్తూ ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా కోర్టులో పిటిషన్ వేశారు. ఇది కాపీరైట్ చట్టానికి విరుద్ధమని, వాటిని తొలగించాలని, పాటలు ఉపయోగించినం దుకుతగిన పరిహారం ఇవ్వాలని ఇళయరాజా కోరారు. దీనిపై విచారణ జరిపిన మద్రాసు హైకోర్టు ఆయన పాటలను సినిమాలో ప్రదర్శించొద్దంటూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల ఈ వివాదంపై చిత్ర నిర్మాత రవి మీడియాతో మాట్లాడుతూ.. తాము విడుదలకు ముందే అన్ని పర్మిషన్లు తీసుకున్నట్లు చెప్పారు. నిబంధనలకు అనుగుణంగా పాటలను ఉపయోగించామన్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 83330 68787